పెరియవాచ్చాం బిళ్లగారి సన్నిధిని నొక శ్రీవైష్ణవుడు దండము సమర్పించి, స్వామీ! మేము లీలకు విషయమో? కృపకు విషయమో? యని ప్రశ్నసేయగ, దేహమును బట్టి యుంటిమేని లీలకు విషయ మగుదుము, ఆత్మను బట్టి యుంటిమేని కృపకు విషయ మగుదుమని ప్రత్యుత్తరము నిచ్చిరి. ఇందుచే "త్వఙ్మాంసరుధిరస్నాయుమేదోమజ్జాస్థిసంహతౌ, దేహేచేత్ప్రీతిమాన్మూఢోభవితానరకేపిసః" అను వచన ప్రకారము దేహాభిమానియై తైల ఘృతాదుల చేత దేహమును వృద్ధిజేసి విషయ ప్రవణులై దేహానుబంధికులైన భార్యాపుత్రాదులయందు అనురక్తచిత్తులై శాస్త్ర వశ్యులుగాక స్వైర సంచారులైరేని లీలావిషయులై పోవుదురు; ఆత్మ స్వరూపమునకు మాత్ర మనురూపముగా ఆకార త్రయసంపన్నులై అర్థ పంచక తత్వజ్ఞులై హేయోపాదేయములు తెలిసి స్వరూపవిరోధములైన ప్రాతికూల్యములంతయు త్యజించి తిలమైతె లవద్దుర్వివేచమై త్యజించకూడని తన దేహమును చూచిన శత్రువును చూచినట్లు భయపడి అట్టి దేహమును వృద్ధిజేయక నియతాహారములను సత్తాధారక మాత్రము స్వీకరించి శాస్త్రవశ్యులై నిరహంకారులై ప్రవర్తించిరేని కృపావిషయ మగుదురని సాయించినందున సదాచార్య వరణముజేసి తిదువదిష్ట

మంత్రార్థ జ్ఞానా నుష్ఠాన సంపన్ను లయి రేని ముక్తి యోగ్యు లగుదురు.

ఈయాచార్య వరణము జేసెడి యధికారులు ప్రథమ ప్రపన్నులనియు చరమ ప్రపన్నులనియు ద్వివిధము. మొదటియధికారి స్వాచార్యులానతిచ్చిన ప్రకారము భగవదత్యంత పరతంత్రుడై తదేక ప్రవణుడై "శేలేయ్ కణ్ణియరుం పెరుంచెల్వముం నక్ మక్కళుం మేలాత్తాయ్ తన్దైయుమవరే" అనియు "వాసుదేవస్సర్వమ్" అనియు చెప్పెడు ప్రకారము ఆళ్వార్లవలె ఉందువారు. రెండవ యధికారి ఆచార్యు డుపకరించిన భగవ ద్విషయ వైలక్షణ్యమును చక్కగా మనస్సున ధరింపజేసి ఇట్లు పరమ విలక్షణ మైనవస్తువు నుపకరించిన మహోపకారమును చింతించి ఇందుకు ప్రతి మనమేమి చేయగల మనిఖిన్నులై "మాతా పితా యువతయ స్తనయా విభూతిస్సర్వం" అని అవిదితవిషయాంతరులై తదితరాన్యదేవతాగంధదూరులైమధురకవులవలెఉందువారు; ఇరువురికిపర్వభేదముతప్పప్రాతికూల్యనివృత్తి మొదలైనయధికారవిశేషములంతయు నపేక్షితములు గానుందును, అయితే భగవదాశ్రయణము దుర్లభము. ఇదిసులభమని చెప్పుటకు కారణ మేమనగా నొకయర్థము శ్రుతమయ్యేనేని తెలుసు కొనదగిన జ్ఞానమును, అనుష్ఠించ తగిన శక్తియు లేని బధిరాద్యయోగ్యులకును కార్యకరమగుననియు శాస్త్రగమ్యుడు కాక చక్షుర్గమ్యుడనియు వీడు అపథప్రవృత్తుడయ్యేనేని రుచిచూచి అనుమతి ప్రదానముజేసెడు వానివలెగాక మరణాంతముగా నిర్బంధించి దిద్దుపాటుజేసి వానికిష్ట వినియోగార్హునిగా జేయునని తలచి సదాచార్యాను వర్తనము అమోఘమని చెప్పంబడినది.

ఇందుకైతిహ్యము—ఎంబెరుమానారుల సంబంధముగలవారైన అరంగమాళిగై యనునొకరు విషయ ప్రవణులై వర్తించునది చూచి బహుశః శిక్షించి గీతాధ్యాయములుపదునెనిమిదిని పాఠముచేయించి అందులయర్థము మనస్సున ధరింపజేసి నిద్రాహారములు తెలియకుండునటులవినీతునిగాజేసి కృపాపర తంత్రుడగు నట్లుకృపచేయలేదా! వీడు అవనీతుడైనను దిద్దిరక్షింప శక్తుడనువదిసత్యము. ప్రథమ చరమాధికారులయనుష్ఠానములీప్రకారమని మనపూర్వాచార్యుల ఉక్త్యనుష్ఠానములచేత పరిహృతముళైయుండగా ఈ యధికారులగు కొందరు భగవదాజ్ఞా రూపములైన వైదిక మర్యాదల నతిక్రమించి తద్విరుద్ధములైన దు

ష్ప్రివృత్తులను అకృత్యకరణ కృత్యాకరణ అభక్ష్య భక్షణ అపేయపాన అస హ్యాప చారాదులు చేయుచు నివి ఆచార్యముఖోల్లాసమని భగవ దనభిమతు లై అపథప్రవృత్తులై తమరినిఆచార్యులుగ నభిమానించి ఖ్యాతిలాభ పూజానువ ర్తనముల నపేక్షించి విపరీత ప్రవృత్తులైన శిష్యుల జేర్చుకొని వారిదురభిమా నదూషితద్రవ్యమును పరిగ్రహించి యందుచే దేహయాత్ర నడిపించుకొనుచుం డునదిగాక నాథయామున యతివర కూరనాథ గోవింద భట్టారక లోకగురు వర వరముని ప్రభృతుల వచనానుష్ఠానములకు విపరీతార్థములు కల్పించి తా ము జ్ఞానాధికులమనియు చరమోపాయ నిష్ఠులమనియు జెప్పుకొనుచు భగవ దాజ్ఞా కైంకర్య శూన్యులై తిరుగుచుండెదరు. ఉడయవరులు సాయించినగీతా భాష్యమందు జ్ఞానాధికులును లోకసంగ్రహార్థము కర్మమనుష్ఠించవలయు నని యు "నమేపార్థాస్తికర్తవ్యం త్రిషులోకేషు కించన, నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవచకర్మణి" అనియు "ఉత్సీదేయురిమేలోకా నకుర్యాం కర్మచేదహమ్ సంకరస్య చకర్తాస్యా ముపహన్యామిమాః ప్రజాః" అనియు అకర్మవశ్యుడై వేదవేదాంత వేద్యుడైన గీతాచార్యుడును కర్మవశ్యునివలె ఆనృశంస్యముచేత శిష్యుల ఉజ్జీవనార్థము తానాచరించి నట్లు భగవద్వాక్యమే ప్రమాణమైనం దున తాము కటి యాచరించి ఇది యెంబెరు మానారులు సాయించిన అను ష్ఠానమని చెప్పెడు వార్తలను విని యేమరక శ్రీభాష్య భగవ ద్విషయ శ్రీవచ నభూషణాది గ్రంథస్థములైన అర్థ విశేషములకు బూర్వోత్తర విరోధ పర స్పర విరోధములు లేనట్లు చక్కగ నిదానించి అర్థనిశ్చయము జేసెడు పరమ వైదికులైన యధికారుల ఉక్త్యనుష్ఠానములే ఉద్దేశ్యమని యెంచి "కాలాఖ్యుం నెంజలీయుం కణ్ శుఖ్యలుం" అని ఆళ్వార్లు వలె ముక్త ప్రాయులు తప్పప్రకృ తి విశిష్టులై అన్న పానాదులచేత దేహమును ధరించి యుండెడు దృప్తాధికా రులందరు "మయర్ వరమదినల మరుళప్పెత్త" ఆళ్వార్ల దివ్యప్రబంధములం దును తదర్థవిశదీకరణములైన శ్రీవచన భూషణాద్యఖిల రహస్యముల యందు ను సంసారిచేత నోజ్జీవనార్థముగా విధించబడిన మర్యాదల నతిక్రమించక వేద శాస్త్రవిరుద్ధములయిన దురనుష్ఠానములను చక్కగ బరిత్యజించి ఆనృశంస్య ముచేత పరిగృహీతమైన విహిత కర్మములయందు ఉపాయత్వ బుద్ధిని మహా

పాతకాదులవలె సవాసనముగ విడిచి యథోచితముగ భగవదాజ్ఞారూప కైంకర్యమని యనుష్ఠించవలయు.

మంత్రార్థజ్ఞానముచేత త్యాజ్యోపాదేయములు తెలిసి దేహాభిమానాదులుపరిత్యజించి శేషత్వ పారతంత్ర్య కైంకర్యము లంగీకరించి ప్రవర్తించిన యెడల స్వరూపసిద్ధి కలిగి భగవదనుగ్రహ పాత్రులై ముక్తియోగ్యులగుదురు తదనురూపానుష్ఠానములు లేక మంత్రార్థ కాలక్షేపము నిత్యము శతాభిషేకముజేసినను నిత్యసంసారులై పోవుదురని భట్టరు సాయించుచుందురు. ప్రబంధములు సేవించి నందుకు ఫలితము అందు సాయించిన ప్రకారము తెలిసికొనుటకును అనుష్ఠించుటకును శక్తులైనగాని, వైష్ణవత్వసిద్ధి కలిగి "తళువప్పాడియాడవల్లార్ వైకుందమేరువరే" అనుప్రకారము ముక్తులగుదురు. కేవలపాఠమమాత్రమైన యెడల "దర్వీపాకరసంయథా" అనియు "చతుర్వేదధరోవిప్రోవాసు దేవంనవిన్దతి । వేదభారభరాక్రాన్తస్సవై బ్రాహ్మణగార్దభః" అనియు "భాగవతసన్నిక్కేఱ- వేదార్థజ్ఞానాదికళై యుడయవక్ కుఱుఱ-మమ్ శుమన్ద కళుత్తైయోపాతి" అను శ్రీవచన భూషణ వాక్య ప్రకారము మాకు నాలాయిరము వచ్చును మూవాయిరము వచ్చునని యహంకరించడమునకు హేతువై అప్రయోజకమై పోవును "పాఠాదేవ ప్రశమితతమః" అని చెప్పబడియున్నదే యనగా శబ్దార్థజ్ఞానము లేక పోవుటచే హేయోపాదేయము లివియని తెలిసి వ్యవహరింప యోగ్యత లేనందున తమోనివృత్తి కానేరదు. అయితే ఇట్లు చెప్పుట తత్ప్రాభావపరము "కూరుతల్ వల్లారుళరేల్ కూడువర్ వైకుందమే" అని ఈ పదిపాశురముల నను సంధించు వారు ముక్తులగుదురని సాయించిరని ఆపదిపాటల నను సంధించి తద్విరుద్ధమైన భాగవతాప చారాది ప్రవృత్తియందన్వయించి రేని ముక్తులు కానేరరు. ప్రతికూల్య నివృత్తి కలిగినచో పాఠమే చాలునని చెప్పినను చెప్పవచ్చును గాన ఈ పదిని సేవించి నారనునది తదర్థ జ్ఞాన తదను రూపానుష్ఠాన పర్యంతము వివక్షితము.

"మ్లేచ్ఛనుం భక్తనానాల్ పావన తీర్థ ప్రసాదనామెన్ను" పరమవిలక్షణ సంబంధ స్వీకారమును జగద్విదితముగా భగవదాజ్ఞా సిద్ధమని నిర్భయులై

గ్రంథస్థములుగవిధించెడుపూర్వాచార్యులొకరైనను ఒకరహస్య గ్రంథములో నైనను భగవత్ప్రపన్నుడు అహంకార నివృత్తి కొఱకును సర్వధర్మ పరిత్యాగమునకును కలంజ భక్షణాదులు జేయుమని చెప్పియుండలేదే చెప్పక పోయినను దూషణము లేక పోయెనేని గ్రంథములయందుక్తమైన అహంకార నివృత్తికిని విలక్షణ వర్తనమునకు నుపయుక్తములని చేయవచ్చునే యనగా ప్రబంధరాజ వచన భూషణాది దివ్యశాస్త్రములందు శతశః దూషించిన అకృత్యాకరణాదులు జేయుట భగవన్మాయా ప్రభావమని యెన్న తగినదే గాని శిష్టాచారమని చెప్పకూడదు గ్రంథస్థముగ జెప్పినయెడల అనధికారులు గర్హించి నశింతురని ఐతిహ్య సిద్ధముగనైనను సంప్రదాయ యుక్తముగనైనను ప్రవర్తించుచున్నారని తలచితిమేని పూర్వాచార్య వచనానుష్ఠాన విరోధముగాక యుండెనేని ఒప్పుకొనవచ్చును. అట్లుగాక వైదిక పరమవైదిక విరోధము లనేకములుండుటచేత అట్లు చెప్పకూడదు, శాస్త్రములలోనొక పరమార్థము చెప్పిరేని అందు కపేక్షితమైన అంగోపాంగములు ఐతిహ్యములచేతను సంప్రదాయాదులచేతను సంగ్రహించ వలయును ఇంతియకాని సకల శాస్త్రదూషితములై శిష్ట గర్హితములైన తదర్థము లుపదేశ పరంపరా ప్రాప్తములని గ్రహించ కూడదు. ఇట్లు శాస్త్రములచే తెలిసికొన వలయునో, రజస్తమో ద్రేకములై "అత ఏవాహారదోషం జ్ఞాన విరోధి" యను న్యాయ ప్రకారము అర్థపంచక జ్ఞానవిరోధములై జాతిదుష్టములై ప్రాకృత స్పృష్టదుష్టములై అత్యంత హేయములై లోక సాధారణముగ నందరు పరిత్యజించెడు నింద్యములైన నిషిద్ధ ద్రవ్యములు ఆకారాంతరముల చేత కూడునని ఆసుర ప్రకృతులకు తోచునది తప్ప విశేషశాస్త్ర వశ్యులైన శిష్టజనములకు తోచనేరదు. అనధికారులు గర్హింతురనే భయములేక విలక్షణ జన్మవైష్ణవాను వర్తన తీర్థ ప్రసాదస్వీకారములు విధించెడు అధికారులు ఈ నిషిద్ధములను సహిత ముపదేశించిరేని, అధికారిభేదముచేత కూడునని తోచును కదా! ఇది అవైదికులకు సయితము విరుద్ధమగునాచారముకదా! మఱియునిది బాహ్య మతస్థులకుఆగమోక్తాచారములు గానుండవచ్చునుగాని భగవత్ప్రవృత్తి విరోధిస్వ ప్రవృత్తి నివృత్తి విధించిన దే హేతువుజేసి అవి విలక్షణుల కంగీకార మంటిమేని శాస్త్ర పరిగ్రహమై

నను భగవదుక్తియైనను ప్రాక్తన శిష్టాచారమైనను ఒకటియులేని బౌద్ధమతస్థులవలె ఆభాసోక్తులచే విపరీతార్థములు జెప్పుకొనుచు భగవన్మాయా కల్పితములగు కొన్ని ప్రత్యక్షములను జూపి భ్రమింపించి తిరిగెడి కొందరి అప్రామాణికుల ఉక్త్యనుష్ఠానములు ఉజ్జీవనేచ్ఛ గలవారికి ప్రమాణముగ గ్రహించకూడదు. అదియేమి వారుస్వతంత్రముగ నొక యనుష్ఠానమును కల్పించలేదే "ధర్మజ్ఞ సమయః ప్రమాణం" అనియు "యద్య దాచరతి శ్రేష్ఠ స్త త్త దేవే తరోజనః" అను న్యాయముచే శిష్టాచారమునే ప్రమాణముగ నంగీకరించి "ఆచార్యస్య ప్రసాదేన మమ సర్వమభీప్సితమ్ । ప్రాప్నుయామీతి విశ్వాసోయస్యాస్తి స సుఖీ భవేత్" అని స్వాచార్యవిశ్వాసముచేత తదాజ్ఞాను వర్తనము జేసినయెడల యది యనర్థకర మగునా యని యంటిమేని స్వాచార్యాత్ జ్ఞేయమని యంగీకరించునది. వారు తల్లక్షణ లక్షితులై శాస్త్రపాణులై ప్రబల ప్రమాణ పరతంత్రులై శ్రీవచన భూషణాది దివ్యశాస్త్రోక్తరీత్యా శిక్షించిరేని గ్రాహ్యమగును అట్లు జేయక "తన్నెంజిల్ తోన్రినదే శొల్లి ఇదు శుత్త ఉపదేశవరవార్తై" యని కొన్ని విపరీతార్థములను కల్పించి "అణంగుకళారు మరుం తెన్నంగోరాడుం కళ్లుం పరాయ్" అను పాశుర ప్రకారము నిషిద్ధమగు నీయనుష్ఠానములే సిద్ధోపాయమని శిష్టజనములకు తెలియకుండునటుల నొకరి కొకరు సాంకేత్య భావనాదులతో జెప్పుకొనుచు శతాంధన్యాయముగా పడు కూపములో బడెడు అప్రామాణికులను శరణుజొచ్చి తదాజ్ఞాపరిపాలనము జేసితి మేని "వోట్టైయోడత్తోడొాఴు గలోడమాయ్" అను న్యాయప్రకారము ఇరువురును మునిగిపోవుదురు గాన అట్టివారి సహవాసమును దూరముగ పరివర్జించవలయు.

ఆచార్యుడు అహంకారార్థ కామోపహతుడు గాక లోక పరిగ్రహము గలవారై "సాక్షాన్నారాయణో దేవః కృత్వామర్త్యమయీంతనుం మగ్నానుద్ధరతేలోకాన్ కారుణ్యాచ్ఛాస్త్రపాణినా" అనువచన ప్రకారము శాస్త్రపాణియై రక్షించువాడు ఆశాస్త్రము గుణానుగుణముగ బహువిధములై యుండుటచే "అసార మల్పసారంచ సారం సారతరం త్యజేత్ । భజేత్సారతమం శాస్త్రం రత్నాకర ఇవామృతమ్" అను వచనప్రకారము అసారమైన

బాహ్య శాస్త్రము, అల్పసారమైన పూర్వభాగము, సారమైన ఉత్తరభాగము మొదలగు విస్తరించి చెప్పునవి యంతయు విడిచి సారతరమైన విష్ణుగాయత్రియందు సారతరముగ మొదలు జెప్పబడు సంసార నివర్తకమగు పెరియతిరుమంత్రమును తదను రూపానుష్ఠానములను విధించి ఆళ్వారాచార్యులు గ్రంథస్థములుగ నానతిచ్చి తామాచరించెడు ప్రకారములలో నొకటియైనను తప్పక తామాచరించి వీనినాచరింపం జెసెడు వాడైతేనే ఇరువరుల కుజ్జీవనము సిద్ధించునది. నీచస్పర్శము గల గురు మంత్ర దేవతలు పరి త్యాజ్యములని ఆచ్చాంబిళ్ల యానతిచ్చుచుందురు. అర్థస్థితి యిట్లుండ సంసార నివర్తకమూలమంత్రోపదేష్ట ఆచార్యుడని వాచామాత్రము చెప్పుకొనుచు "తృష్ణాతోయే మదన పవనోద్ధూత మోహోర్మిమాలే ధారావర్తే తనయ సహజ గ్రాహ సంఘాకులేచ" అనువచన ప్రకారము సంసార సాగరమునందు మునిగి తాను గట్టెకరాజాలక తన్నను సరించిన వానిని బద్ధసంసారినిగాజేసి "పాపే కృతే యది భవంతి భయానుతాప లజ్జాపునః" అనువచన ప్రకారము దుర్వాసన చేత పాపము జేసిన భయమును అనుతాపము లజ్జ మొదలైనవి కలిగి కృపా పాత్రుడు గాక మన కాచార్య సంబంధము కద్దని భయము జెరచి "కాదు శెయ్‌వాన్ కోదైశెయ్‌దు కడై ముడై వాళ్ళికైయుం పోమేన్" అను ప్రకారము నదియు లేకుండునటుల జేసి వ్యభిచారి చెప్పెడు పతివ్రతా ధర్మములవలె హాస్యాస్పదములై అప్రయోజనములై యుండును. వారి యందు పసలేక పోయినను "విశ్వాసః ఫలదాయకః" అనువీని దృఢాధ్యవసాయముచేత మాత్రము ఫలప్రదము కాదోయని యంటిమేని ఈ విశ్వాసము వేద బాహ్యునికి సయితము కలదు. "గురూపదిష్ట మార్గేణ జ్ఞానకర్మసముచ్చయాత్ । మోక్షోబంధ విరక్తస్య జాయతే భువి కస్యచిత్", అను నట్లు వేదబాహ్యునికిని గురు విశ్వాసము తదుపదిష్ట మార్గ ప్రవర్తకత్వమునుఅందుచే మోక్షము తప్పదను దృఢాధ్యవసాయమును మిక్కిలి కలదు ప్రమాణపరతంత్రుడైన వానికి ఆచార్యుడు శాస్త్రజ్ఞుడు కావలయు. జ్ఞానానుష్ఠాన సంపన్నుడు కావలయు సత్సంప్రదాయసిద్ధుడు కావలయునను నవియంతయు నపేక్షితములుగా నుండును. బాహ్యమతస్థులకు ప్రమాణాపేక్షయొకటియు

లేనందున ఆచార్యనిష్ఠ మిక్కిలి పరిపూర్ణముగనుండుటను ఇవి కలిగిన మాత్రముచే పరమపురుషార్థ విలక్షణ మోక్షప్రాప్తి చెప్పకూడదు. గురుమంత్రదేవతా భేషజ విషయములందు దివ్యశక్తి కలిగి యుండినను విశ్వాసము లేనిచో కార్యకరముకాదని విశ్వాసావశ్యా పేక్షితత్వము చెప్పినదింతియకాని శక్తి యందురజత బుద్ధిజేసి విశ్వసించిన నది శిశ్చయము కానేరదు.

ఈశ్వరుని దయాది గుణములకు ప్రకాశకముగాన స్వాశ్రితుల నిషిద్ధానుష్ఠానము లతనికి మిగుల ప్రీతిగా నుండుననియు "దోషోయద్యపి తస్యస్యాత్" అని చెప్పియున్నదేయనియు, కొందరు తమ విద్యాబలముచే కుతర్కములు చెప్పుకొనుచు వేదశాస్త్ర పురాణే తిహాసాదులు కట్టలేని కావేరివలెనున్నందున బాహ్య కుదృష్టులవలె శాస్త్రవిరుద్ధార్థములుపన్యసించుచు నందు చెప్పబడినది యొకటిగానుండ వేఱేకొన్నియర్థములను చెప్పుకొనుచు తమకిష్టమైనటులసంచరించుదురు. మఱియు నిషిద్ధప్రవర్తకులు చెప్పుట యేమనిన; తిరుమంత్రమునందుస్వరక్షణేస్వాన్వయనివృత్తిచెప్పబడి యున్నందున నిషిద్ధములు కూడదని త్యజించిన యెడల స్వరక్షణేస్వాన్వయము వచ్చునుగాన తనరక్షణమునందు తన కన్వయము లేదని చెప్పెడు మంత్రమునకు ఈనిషిద్ధానుష్ఠాన ప్రవృత్తియే యర్థమనియు తద్వివరణమునైన ద్వయమునకును చరమశ్లోకమునకును ఇదేతాత్పర్యమనియు "సూక్ష్మః పరమ దుర్జ్ఞేయ స్సతాం ధర్మః ప్లవంగమ" అనురీతిని సాధువులాచరించునది పరమ దుర్జ్ఞేయమైన ధర్మసూక్ష్మముగాన అహంకారరాహిత్యమునకు హేతువైన ఈనిషిద్ధానుష్ఠానము ధర్మసూక్ష్మమనియు వేదశాస్త్రములందు "బ్రాహ్మణోవై సర్వాదేవతాః" అని చెప్పుచుండగమహర్షులు ధర్మసూక్ష్మ దర్శనముచే అహంకారరాహిత్య జన్మములని "స్త్రియస్సాధుః" శూద్రస్సాధుః" అనియు "శ్వపచోపిమహీపాల విష్ణుభక్తోద్విజాధికః" అనియు చెప్పిరిగాన ఈనిషిద్ధానుష్ఠాన మహంకార నివృత్తికి హేతువైనందున అవశ్యమాచరణీయమనియు, మరియు ననేకములుగా వినువారి చెవులకు తీక్ష్ణమయ్యెడు విపరీతార్థములు చెప్పుకొనుచు దార పుత్రాదులను విషయ ప్రావణ్యమును అహంకారమమకారములను వినువజాలక విడచితిమేని స్వరక్షణే స్వా

ష్వాయము వచ్చునని సకలేతర పరిత్యాగ పూర్వక స్వీకారము విధ్యనుష్ఠానము లచేత చూపించెడు ఆళ్వారాచార్యుల పాత్రికన శిష్టాచారముల నంతయు భస్మముజేసి తిరుగుచున్నారు. ఇది భగవన్మాయా కార్యమని యెంచ వలయు.

ప్రపన్నునికి అకృత్య కరణాది చతుర్విధ నిషిద్ధానుష్ఠానములును ఉపాయాంతర ప్రతిపత్తియును ప్రయోజనాంతరములైన దార పుత్త్రాద్యైహిక భోగములును స్వర్గాది పరలోక సుఖములును స్వాత్మానుభవసుఖము మొదలగునవి యంతయు బరిత్యజించి "శైలేయ్‌కణ్ణియరుం పెరుం శెల్వముం నన్మక్కళుం మేలాత్తాయ్ తంప్పైయుమవరే యినియావార్" అనునట్లుండవలయు. ప్రపన్నునికి ఉపాయాపాయ ప్రవృత్తులు రెండును త్యాజ్యమను నర్థము తిర్తాయ్ మొళినాల్గవపది ఆఱవతిరువాయిమొళియందు "తీర్పారైయామిని" అని స్వాపదేశాన్యాపదేశముల చేత సుస్పష్టమై యున్నది. అందుస్వాపదేశము నసిద్ధోపాయము శీఘ్రముగ చేకూరనందున ఉపాయాంతర ప్రవృత్తులచేత దేవతాంతరముల నారాధించి "సోమపాః పూతపాపాః" అనుప్రమాణ ప్రకారమా సోమపానాదులచేత నిష్పాపులు కావలయునని తదనుష్ఠాన ప్రవర్తకులైన సాధనాంతరనిష్ఠులను చేర్చుకొని ఉపాయానుష్ఠానమున కుపక్రమించుసమయమునందు సంబంధజ్ఞానము పైకొని యధ్యవసాయ చాంచల్యము దీరునట్లు నీవు స్వరక్షణె స్వప్రవృత్తి యందన్వయించ వచ్చునా అనన్యార్హ శేషత్వాద్యాకార షట్కములచేత పిరాట్టితో సమమైన పరిశుద్ధాత్మ స్వరూపమునకు దేవతాంతర సాధనాంతరములును తన్నిష్ఠులసహవాసమును స్వరూపనాశకమగు గాని ప్రాప్తి సాధనమగునే యని స్వరక్షణవృత్తులను నివారించుట చేత ప్రపన్నునికి ఉపాయాంతర ప్రవృత్తి కూడదని చెప్పబడినది.

ప్రపన్న జనకూటస్థులైన ఆళ్వార్లు "తీర్పారైయామని" అని తిరువాయ్ మొళికి అన్యాపదేశమందు నాయకుని పొందించలేక ఆళ్వార్ నాయకి మోహంగతమైయుండగ తల్లిచలించి ఈసతి మోహము నికృష్ట దేవతారాధనచేతను క్షుద్రదేవతలకు ప్రియమైన మద్యమాంసాదులచేతను తీర్చవలెయుననిమెరుకల సాని యొకతె చెప్పిన ప్రకారము నిషిద్ధానుష్ఠానమునకుపక్రమించగా నొకసఖి శీఘ్రముగ వచ్చి అయ్యయో! దీని ప్రకృతి తెలసిన మీను స్వరూపనాశకము

లైన నిషిద్ధ ప్రవృత్తులయందు అన్వయింప దగునా! ఈయాడ కూతురికి క్షుద్ర దేవతా ప్రసంగము కలదా "ద్రవ్యాం నింద్యసురాధి దైవతమతిక్షుద్రంచబాహ్యాగమః" అను వచనరీత్యా తనస్పర్శమాత్రముచేత తనతో సమానముగా జేసెడు అత్యంత నిషిద్ధ ద్రవ్యములైన మద్యమాంసాదుల స్పర్శమును ఈయెరుకలసాని మొదలుగా గల యతిక్షుద్రులగు విపరీతార్థ బోధకుల స్పర్శము సహించునా! భగవన్నామ సంకీర్తనమును పరమ వైదికులై ప్రమాణ పరతంత్రులైన శ్రీమహా భాగవత పాదరేణు స్పర్శము తప్ప వేఱొకటి కూడునా! మనవైష్ణవ కుల మర్యాదకు నిషిద్ధప్రవృత్తులు చేరునాయని "తీర్పారెయామిని" యని ప్రారంభించి ఈమెవ్యాధిని యోచించి చూడగా పార్థసారధియైనవాని ఆశ్రిత పారతంత్ర్యముచేత మోహంగతమైనది" ఇదిక్షుద్రదేవతా ప్రసంగముకాదు వాని చిహ్నముల జెప్పగా ఈమె మోహము దీరును మీరట్లు చేయక విప్రతి పన్నభాషిణియైన మెరుకలసానిమాటవిని చేయకూడని వైష్ణవత్వ హానికరములైన నిషిద్ధ కృత్యములందు అన్వయించి మద్యమాంసములచేత ఈమెజీవించుటకు ఇదేదివ్యౌషధమని రాజసతామసదేవతా ప్రియములైన నిషిద్ధాన్నములచేతను కళాహీనమై దేవతా విష్టమై యిదిఆడెడు ఆటచేతను ఈమె మనకు లభించునా, ఈమె రూప శ్రీ నశించుచు వచ్చుచున్నది, ఈ నీచ స్పర్శమునకు ప్రాయశ్చిత్తముగ భాగవత శ్రీపాదరేణువును ఈమె మీదనుంచి అప్రామాణికమైన దీని విరుద్ధ వాదములను వదలి వేదవిదగ్రేసరులై ప్రమాణ పరతంత్రులైన జ్ఞానాధికులను పురుషకారముగా గొని నిత్య సూరి నిర్వాహకుని నాశ్రయించి ఈమె మోహంగతమైన వ్యాధిని తీర్చుకొనక మద్యపానము జేసి దేహము మరచి, గీతములు పాడెడు దీనితో మీరుకూడి యిడుక వాద్యములచేత నర్తనమాడు ఈ యన్యాయమును నేను చూడజాలను. కణ్ణపిరానుదివ్య సంకీర్తనములచే నీమెయొక్క మోహంగతమైనవ్యాధితీరును అనినిషిద్ధానుష్ఠానమును తన్నిష్ఠుల సహవాసమును నివృత్తింపించుటచేత ప్రపన్నునికి అకృత్యకరణాదినిషిద్ధానుష్ఠానమును, తన్నిష్ఠుల సహవాసమును త్యాజ్యమని చెప్పడమైనది.

నాథయామున యతివర ప్రభృతుల ఉక్త్యనుష్ఠానముల గొని తదనుగుణ

సమ్యగనుష్ఠానము గలవారై ప్రాప్యప్రతిబంధక నిషిద్ధానుష్ఠాన పరిత్యాగపూర్వక మైన అనుష్ఠానమే యితరుల కుపదేశించి ధరిజేర్చ గలవారైన నమ్మాళ్వార్ భూత భవిష్య ద్వర్తమాన కాలత్రయ వ్యవసాయ జ్ఞానము గలవారై నందున "శ్రుతిర్నష్టా స్మృతిర్లుప్తా ప్రాయేణ పతితా ద్విజాః। అంగానిచ వికీర్ణాని హావృద్ధోవర్థ తేకలిః" అను ప్రకారము కలి ప్రవృద్ధమగుచుండగా విపరీతార్థ బోధకులును విపరీతా నుష్ఠానములును ప్రబలమైయ్యె వర్తించునని కటాక్షించి విష్ణు సిద్ధాంతమునందు అవిచారబడ కుండు నటుల జేయ దలచి ఎంబెరుమానార్ల భవిష్యదా చార్యావతారమును చూచి "పొలిగ పొలిగ పొలిగ" యని తాము మంగళా శాసనము చేసి "చెన్నుతో ముదుయ్మిక్ తోండీరెన్ను" వారినే ముముక్షువుల కందరికి సమాశ్రయణీయులుగా చెప్పి మధురకవి నాధమునులకు త్రిదండ కాషాయాదులతో కూడా ఆ యవతారమును తెలియ వచ్చునటుల విశేషకటాక్షము జేసి మనకు చరణీయులుగా, మన కార్యమునకు నిర్వాహకులుగా నుందురని, ఈ యవతారమే సర్వోత్తారకము వీరే మనదర్శనమున కంతయు గురుపరంపరామూర్ధాభి షిక్తులని సాయించినందున, నాధమునులు మొదలు అస్మదాచార్యుల పర్యంతము ఎంబెరుమానారే ఉత్తారకాచార్యులుగాను గ్రంథస్థములుగ సాయించినవారి ఉక్త్యనుష్ఠానములనే ప్రమాణములుగ నంగీకరించి వారినే ఉత్తారకులుగా జూపెడు అద్వితీయ సదనుష్ఠాన సంపన్నులగు సదాచార్యులే మహోపకారకా చార్యులుగా బుద్ధి చేసి, ఇతరుల కుపదేశించి "రామానుజార్యో గురు రితి చ పదం భాతి నాన్యత్ర" యని మఱియొక విషయమందలి ఇట్టి అచార్యత్వమున్నదని చెప్పి రేని రుచిభేదములచే, ననేక విపరీతార్థములు జొరబడునని ఆగామ్యనర్థమును నిరీక్షించి ఇతర నిషేధము చేయుటచేత గ్రంథస్థములైన వారి ఉక్త్యనుష్ఠానములే ఉపాదేయములుగా నుండును గాన, ఎంబెరుమానార్ తిరువడిగళే శరణమని చూపెడు ఆచార్యులే "మాతా పితా యువతయః" "ఇహాకా ముష్మికంగురుః" "ఇరుప్పిడం వైకుందం వేంగడం" అను మొదలైన వియంతయు వారుగా తలచి సర్వోత్తారకులైన ఎంబెరుమానారులే ఉత్తారకాచార్యులుగా నధ్యవసించి "శ్రీమన్య పవహా యతీంద్రభవ చ్ఛ్రితానాం" అను ప్రకారము వారుచేసిన

చరమకాల ప్రవృత్తియే రక్షకమని బుద్ధిజేసి "జగదాచార్య రచితే శ్రీమద్భాష్యతద్భూషణే, తత్వ జ్ఞానంచతన్నిష్ఠాం దేహినాథయతీంద్రమే" అనిప్రార్థించుచు క్రమముగ నందు జెప్పియుండెడు సదనుష్ఠానముల ననుసంధించు కొనుచు అవి హస్తంగత మగునటుల తదనుష్ఠాన సంపన్నులగు పరమార్థులతో సహవాసముచేయుచు, అహంకార మగ్నిస్పర్శము వలె దగ్ధము చేయుననియు, విషయస్పర్శము విషభక్షణము వలె సమాప్తి జేయుననియు, భాగవతాపచారము త్రిశంకువు వలె కర్మచండాలునిగా జేసి అనంతరము దగ్ధపటమువలె విరూపిగాబోవునటుల జేయునని భయపడి, పరదోష నిరీక్షణము చేయక సర్వభూతదయాపరుడై ఆనృశంస్యముచేత విహిత కర్మమునులోకసంగ్రహార్థముయథోచితముగ ననుష్ఠించుచు ఆహారానువర్తన సహవాస నియతులు గలవాడై దేహామందును దార పుత్రాదులయందును అనురాగమును వదలి ప్రకృతి వికారము కలిగనేని ధర్మభోగ బుద్ధుల రెంటిని విడచి శాస్త్ర విహితమైన స్వదార విషయమునందు కాదాచిత్కముగ, మూత్రోత్సర్జనము వలె నివర్తించు కొనుచు "కులాల కీటవత్" అను ప్రకారము కుమ్మర పురుగువలె వర్తించువాడుభగవత్ప్రియతముడై తదను గ్రహముచే చరమ కాలమునందు అత్యంతార్తిగలవాడై "నలమందమిల్లతోర్ నాడు" యనునట్లు పరమపద ప్రాప్తియందానందనిర్భరుడై యుండును "కౌంతేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి" అను వచనరీతి నీయర్థము సత్యము; మీరిప్పుడు దృష్టాధికారమునందు నిలచినిర్భయులై సుఖముగ నుండు డని మన పూర్వాచార్యుల ఆజ్ఞావచనము. పైన సూచించిన విహిత విషయమగు స్వదారగమనము ధర్మభోగ బుద్ధుల రెంటిని విడచి కాదాచిత్కముగమూత్రోత్సర్జనమువలెనివర్తించుకొనుచునుండవలయునని జెప్పినది ఈవిభూతి యందు స్వరూపజ్ఞానానుష్ఠానములు లేని సంసారులకు నీమాత్రమైనను జెప్పక కేవలము త్యాజ్యమని యంటిమేని అది వారలకు నప్రవృత్తిని కలుగజేసి ఈదర్శనమునకు విముఖులగునటుల చేయునని తలచి జెప్పడమైనదేకాని భగవదనన్య భోగత్వైకరూప స్వరూపజ్ఞానముగల యధికారికి యివి మిక్కిలి త్యాజ్యమగుట స్పష్టమైయున్నది.

విశిష్ట వేషవిషయమగు శాస్త్రముచేవిధింపబడెడుస్వదారయందు భోగము

తాదృశ శాస్త్రనిషిద్ధమై స్వపర వినాశహేతువైనపరదారభోగము వలె లోకవిరుద్ధము కానిదై, తప్త లోహప్రతిమల నాలింగనము సేయించెడు మొదలగు ఘోర దుఃఖాను భవస్థానమగు నరక హేతువు కానిదై,యిట్లు ప్రత్యక్ష పరోక్ష సిద్ధములగు లోకవిరుద్ధత్వ నరక హేతుత్వములు గానిదైనను యనన్య భోగత్వరూప మగు స్వరూప మునకు విరుద్ధమై "శాన్తోదాన్త ఉపరత స్తితిక్షు స్సమాహితో భూత్వాత్మ న్యేవాత్మానం పశ్యేత్" ఇత్యాదుల చేతను తిరుమంత్రాదులచేతను ఉపాసకునికి గాని ప్రపన్నునికి గాని తార తమ్యము లేక ఇరువరులకు విషయ భోగము కూడదని ప్రతిపాదించెడు వేదాన్తమునకు విరుద్ధమై దోషదర్శనముచేతను అప్రాప్తవిషయ దర్శనము చేతను విషయ భోగమును పరిత్యజించి యుండెడు ఆచార ప్రధానులైన శిష్టులచేత హేయమని నిందించబడినదై అప్రాప్త విషయవిరక్త ప్రియుడగు నాచార్యుని కనభిమతమై ఆచార్యముఖకమల వికాసాను భవరూప ప్రాప్యమునకు ప్రతిబన్ధకమై ఇట్లనేక ప్రకారములుగ ననర్థావహమై యుండుటచే నీయధికారికి పరిత్యాజ్యమని సాయించబడినవి.విహితవిషయ ప్రవృత్తియందు కామముచే గలిగెడు భోగ్యతా బుద్ధిని విడచి ఉపాసకులగు మహర్షులు మొదలగు శిష్టులు పైతృక ఋణమోచక ప్రజోత్పాదనార్థముగ ఋతుస్నాన దినమున నంగీకరించకపోవుటచే, భ్రూణహత్యాది దోషముకలదని చెప్పుటవలన ధర్మబుద్ధిచే ప్రవర్తించువాని వలె, ఈ యధికారి ధర్మబుద్ధిచే బ్రవర్తించినను సిద్ధధర్మనిష్ఠుడైన వీనికన్య ధర్మాన్వయము విరోధి యగుటచే,ననన్యోపాయత్వ రూపమగు స్వరూపము నశించును; ఇట్లు ధర్మభోగ బుద్ధులచే బ్రవర్తించుట వలన అనన్య భోగత్వరూప మగు స్వరూపము నశించును గాన నేవిధముచేత నైన నీయధికారికి విహిత విషయప్రవృత్తి కూడదనియు నట్లన్వయించి రేని స్వరూపహాని తప్పదనియు నందుచే పరిత్యజించ వలయుననియు; ఇవి శ్రీవచనభూషణ దివ్యశాస్త్రమునందు పిళ్లె లోకాచార్యు లానతిచ్చిన వాక్యములకు శ్రీశైలనాథార్య పరిపూర్ణ కృపాపాత్రులై యతివర పునరవతారమగు శ్రీమణవాళ మహామునులు ఆనతిచ్చిన వ్యాఖ్యాన పఙ్క్తులయందు పరిహృతమై యున్నది.

ముముక్షువులకు పూర్వాచార్యులు ఆనతిచ్చిన యింకొక పరమార్థముకలదు.అవి యెవ్వియనగా ఈయాత్మ గుణములన్నియు కలిగినను మనకు యివికలవనియహంకరించిరేని నహుష నృగ యయాతులయజ్ఞదాన తపస్సుల వలె ఆత్మగుణములన్నియు వ్యర్థములై వారును భగవన్నిగ్రహపాత్రులగుదురు.కనుక తన్ను నిత్యసంసారుల కయినను నికృష్టునిగనను సంధించుకొనుచు నిరహంకారినై వర్తించవలయు. ఇప్పరమార్థము తిరువుళ్లమయ్యే "నీశనేని రైవోన్నుమిలే" యనియు "అమర్యాదః క్షుద్రః" యనియు "తతోనికృష్టే" యనియు "పాపానాంప్రథమోస్మ్యహం" అనియు "వృత్త్యాపశుః" అనియు మన పూర్వాచార్యులందరను సంధించుకొనుచు నుండుట ప్రాప్తమై యుండగా భాగవతుల యందు అహంకరిచి తాను వారితో సముడనియు వారికంటె దానధికుడనియు తలచెనేని ఆత్మనాశమగును.

ఇక భాగవతాను వర్తనక్రమము,పిళ్లలోకాచార్యు లానతిచ్చిన ప్రకారము భాగవతులు సత్కారయోగ్యులనియు,సహవాస యోగ్యులనియు, సదానుభవయోగ్యులనియు త్రివిధముగ నుందురు;అందు సత్కార యోగ్యులను వారు నామరూప ప్రధానులు "యే కంఠలగ్న తులసీ నళినాక్షమాలా, యే బాహుమూల పరిచిహ్నిత శంఖ చక్రాః। యే వా లలాట ఫలకే లసదూర్ధ్వపుండ్రాస్తే వైష్ణవా భువన మాశు పవిత్రయంతి" అను ప్రకారము భగవన్నామములను చిహ్నములను ధరించియుండువారు "చోరోప్యవధ్యః శ్వపచోప్యదూష్యః ఋణ్యాప్యపీడ్యో పశురప్యబాధ్యః । యోహ్యంకితో వైష్ణవ లాంఛనేన, పూజ్యశ్చ విష్ణోః ప్రతిమాసమానః" అనువీరి జన్మవృత్తములు యెట్లుండినను అవమతి చేయక శక్త్యను గుణముగ కించిత్కరించి భగవ ద్విగ్రహమునందపచారమునకు భయపడునటుల ఆవిషయమందును భయపడి అర్ఘ్యపాద్యాదులచేత తిరువుళ్లము సుప్రసన్నమగునటుల నారాధించుచు బ్రవర్తించవలయు; అవమతి చేసిరేని "మద్భక్తం శ్వపచం వా పి నిందాం కుర్వంతి యే నరాః,పద్మకోటి శతేనాపి న క్షమామి వసుంధరే" అనువచనప్రకారము భగవన్నిగ్రహపాత్రులై "అనాచారాన్ దురాచారానజ్ఞానాన్ హీనజన్మనః । మద్భక్తాన్ శ్రోత్రియోనిందన్ సద్య శ్చండాలతాం వ్రజేత్" అనువచనప్రకార

ము కర్మచండాలురై పోవును గాన, జన్మవృత్తములచేత నెట్టి హీనులైనను బ్రహ్మహత్య వచ్చుటకు, శిఖాయజ్ఞోపవీతధారణము చాలినట్లు, అపచారము ఘటించునుగాన, వారి నవమతిచేయక కించిత్కారముచేతను,స్వనైచ్యోక్తులచేతను సంతోషింపజేసి యొదిగి వర్తించవలయు. సహవాస యోగ్యులను వారు జ్ఞానప్రధానులు "అపగతమదమానై రంత్యమోపాయనిష్ఠై, రధిగతపరమార్థై రర్థకామానపేక్షైః, నిఖిలజన సుహృద్భిర్నిర్జితక్రోధలోభై ర్వరవరముని భృత్యైరస్తుమేనిత్యయోగః" అనుప్రకారము త్యాజ్యోపాదేయ వివేకజ్ఞాన పరిపూర్ణులై, త్యాజ్యములను పరిత్యజించి యుపాదేయములనుపరిగ్రహించి, చరమోపాయనిష్ఠులైన దృష్టాధికారులు, సహవాసము చేయుటకును "బోధయంతఃపరస్పరం" అను వచనప్రకారము ఒకరికొకరు ప్రకృతిసంబంధనిబంధనముగ, కొంచమైనను కాలుష్యము రాకుండునట్లు బోధకులగుటకు యోగ్యులు. సదానుభవయోగ్యులనువారు, అనుష్ఠాన ప్రధానులు, వారలెవరనగా, త్యాజ్య భూమిష్ఠమైన ఈవిభూతియందు జిజ్ఞాసగలిగి భగవదనుభవ లాభముచేత పరమార్తులై బాలోన్మత్తపిశాచావిష్టులవలె, తమదేహము మఱచి యొకచోటనుండక,సంసారులను చూడజాలక "ఇవియెన్నవులకియరే, కొడువులకంకాట్టేలే" అని వీరలతో నిచ్చటనుండుస్థితి, "వరంహుతవహాజ్వాలాపంజరాంతర్వ్యవస్థితిః" అనుప్రకారము అత్యంతమసహనులై దివారాత్రులు నిద్రమాని, బాష్పాకులలోచనులై, లజ్జవిడచి తిరునామములుజల్పించుచు, రోదనముసేయుచు, నవ్వుచు, పాడుచు, మోహించుచు, దీర్ఘనిశ్వాసముచేయుచు, భ్రాంతులని లౌకికులునవ్వునట్లు సంచరించుచు,సుఖదుఃఖమానావమాననిందాస్తుతి, శత్రుమిత్రలోష్ఠకాంచనసములై జగత్తునంతయు భగవదాత్మకముగా భావించుచు, సమస్తవస్తువులయందు, ప్రాతికూల్యనివృత్తికలిగిసకలముభగవదాత్మకముగా దర్శించుచు, తత్ప్రాప్తియందపేక్షచే, అనుత్తమభుక్తిముక్తులను తృణీకరించి యందుచేవానికి క్షణమైనను తమ్మువిడనాడి నిలువజాలని అత్యంతప్రియతములగు మహాత్ములు.

ఇట్టి యధికారులే ఆచార్యులుగా వరింపబడుటకు, తీర్థప్రసాదస్వీకారముచేయుటకు యోగ్యులై ఈచేతనులను దరిజేర్చశక్తులని విశ్వసించితగి.

ఈమువ్వురిలో ప్రథమాధికారులు జన్మాంతరములోతప్ప, యీజన్మమునందు దరిజేరలేరు, తమయందు అపచారపడినవారిని నశింపజేయశక్తిమాత్రమేవారికి అధికారము. రెండవ యధికారి, సహవాస యోగ్యుడై, జ్ఞానప్రధానముచేత నొకరికి సహకరించి, తనఆచార్య ప్రసాదముచేత, తాను దరిజేరగలవాడై, ఉజ్జీవించునదే వానికివైభవము. మూడవ యధికారి సర్వేశ్వరునికి పిరాట్టి వలె అత్యంతప్రియుడై, సర్వేశ్వరుని భ్రుకుటీభటునిగా వశీకరించి "శ్రీఘ్రమేలెమరే తాళుపిరప్పుమ్మాశతిరిదుపెత్తునమ్ముడై వాళ్ళవు వాయ్కిన్దవా" అనియు, "యేమర్ కీళ్ఘ్రమేలెళుపిరప్పుంవెడియావెన్నరకత్తెన్నుం శేర్ తల్ మారినరే" అని చెప్పెడు ప్రకారము, తమసంబంధ సంబంధులనుద్ధరింపించసమర్థులు. ఆచార్యవరణము చేయునదియు, తీర్థప్రసాదములు స్వీకరించునదియు, తత్సంబంధముచేత, తనఅవిద్యాకర్మవాసనారుచులు నశించి తాను జీవించవలెనుగాన అనధికార సంబంధము "వోళ్టైయోడత్తోడాళుగలోడమాయ్" అనుప్రకారమువినాశహేతువుగాచెప్పబడును. అభిమానదూషితుల తీర్థప్రసాదాద్యంగీకారము జ్ఞానమాంద్యహేతువు; ఉపాయాంతరనిష్ఠుల తీర్థప్రసాదాద్యంగీకారము జ్ఞానమాంద్యహేతువు. ప్రయోజనాంతర పరులతీర్థ ప్రసాదాద్యంగీకారము జ్ఞానమాంద్యహేతువు అని చెప్పబడుటచేత ప్రణవోక్త భాగవత శేషత్వ పర్యంతభగవచ్ఛేషత్వ జ్ఞాన శూన్యులైన అహంకార గ్రస్తుల యొక్కయు, మధ్యమ పదోక్తసిద్ధోపాయాధ్యవసాయములేని వారైన ఉపాయాంతర నిష్ఠులయొక్కయు, చరమ పదోక్త అనన్యభోగత్వ స్వరూపజ్ఞాన శూన్యులై శబ్దాది విషయప్రవణులై పుత్రదారాది సక్తులై సంసార బద్ధులైన ప్రయోజనాంతర పరుల తీర్థ ప్రసాద స్వీకారము తత్సహవాసము జ్ఞాన మాంద్యహేతువులైనందున త్యాజ్యములనిప్రమేయరత్నమునందుచెప్పబడినవి కావున, మంత్రార్థ జ్ఞానానుష్ఠాన హీనులై అహంకారార్థ కామ పరవశులైన వారి సహవాస సదానుభవములు దూరతః పరిహరణీయములుగా నుండును, అయితే సత్కార యోగ్యుల వద్ద తీర్థాద్యంగీకారము పరిహరించితే తా నధికారియను అహంకారముచే రివ్యాదయమునకు బాధకమైనందు వలన దోషము సంభవించ దోయనియంటది వారియందు దోషమును తనయందు గుణాధిక్యము కద్దని తలచిరేని

దోషము వచ్చును; అట్లు తలపోయక వారేమి చేయుదురు అవిద్యా ప్రభావమ దియని తనకు సిద్ధించిన మాత్రము సహరించి దోషము వారిమీదనారోపించి నిందించక ప్రణిపాతాదులచేత సవినయముగా వర్తించిరేని నొకదోషము రానేరదు తన్ను సంసారుల కంటె నికృష్టునిగా నను సంధించుకొనుచు తనకు కలిగిన గుణములకు మూలము "అదువుమవన దిన్నరుళే" అనియు వానిని హేూకా తుక కటాక్షము కలిగిన అహంకారము రానేరదు వారు కలవరపడుదు రని వారి తిరువుళ్లమునను సరించితిమేని వారొకనిషిద్ధానుష్ఠానము చేయుమని నియ మించిరేని నదియు జేయవలసి వచ్చును గాన తనవలన వారికి నొక విరోధము రాకుండునట్లు వర్తించుటయే యపేక్షితము. సహవాస యోగ్యులవద్ద తీర్థప్రి సా దాంగీకారమునకు గుణ దోషములు రెండును లేవు చరమాదికారి వద్ద యంగీకారమే, వీనికి సముత్తారక హేతువు. ఇందుకు వర్ణాశ్రమ నియమముత దను గుణవృత్తి నియమము లేదు. అధికారి నియమమే యపేక్షణీయము. ఈయ ర్థము "పయిలుం తిరువుడైయార్ యెవరేలుం" అనియు "వానుళారరియలా గా వానవా వెక్ పరాగిల్ । పోనతం శెయ్దశేషు తరువరేల్ పునిదమన్నే" అనునట్లు యెట్టి నిహీనజన్మవృత్తులుగల వారైనను భగవదనుభవ సంపత్తుకల వారై ఉపాయోపేయాధికారులై రేని మనకు స్వాములనియు తీర్థాద్యంగీ కార మునకు యోగ్యులనియు ఆళ్వార్లు సాయించి యున్నందుచే ప్రపన్నుని కుజ్జీ వనహేతువై యుండును.

ఇట్లు సర్వ ప్రకారములచే నాశహేతువైన అహంకారమునకును వాటి కార్యమైన విషయ ప్రావణ్యమునకున్ను ఉత్పత్తిస్థానము తానగుటచే తన్నుబూ చు నెడల సర్పదర్శనము చేసినట్లును, సంసార నివర్తకులగు శ్రీవైష్ణవుల చూచు నెడల బంధువుల చూచునట్లును, ఈశ్వరుని చూచు నెడల పితృవును చూచు నట్లును, ఆచార్యునిచూచు నెడల ఆకలి గొన్నవాడన్నము చూచు నట్లును, శిష్యుని చూచు నెడల అభిమతవిషయ దర్శనము చేసినట్లును, తలచిఅహ ంకారార్థ కామములు మూడును, అనుకూలురయందనాదరమును, ప్రతికూలు రయందు ప్రావణ్యమును, ఉపేక్షించు వారియందపేక్షయు, గలుగ చేయు లక్షించి, ఆత్మగుణములు మనచేతను అన్యులచేతను కలుగ నేరదనియు,

చార్య ప్రసాదముచే రాగల భగవత్ప్రసాదము వలన గలుగుననియు తెగించి, దేహయాత్రయందుపేక్షయు, ఆత్మయాత్రయం దపేక్షయు, ప్రాకృత వస్తువులయందుభోగ్యతాబుద్ధి నివృత్తియు, దేహధారణము పరమాత్మ సమారాధన సమాప్తి ప్రసాధ ప్రతిపత్తియను బుద్ధి విశేషముగలిగి, తనకొక క్లేశము కలిగెనేని అవికర్మపలమనిగ్గాని కృపాఫలమనిగాని భావించి, తత్ప్రాప్తియందు ప్రీతియును స్వానుష్ఠానమునందు సాధనత్వ బుద్ధినివృత్తియును, విలక్షణులజ్ఞానానుష్ఠానములయందు వాంఛయును, ఉగన్దరుళిన స్థలములందా దరాతిశయమును ఆహారనియతియును అనుకూల సహవాసమును ప్రతికూల సహవాస నివృత్తియును, జ్ఞానానుష్ఠానములు గల సదాచార్య ప్రసాదముచే వృద్ధిచేయుచు ఉండవలయు నని, శ్రీవచన భూషణ దివ్య శాస్త్రము నందు సకలార్థతత్వవిదగ్రేసరులగు పిళ్లలోకాచార్యులు నిగమించి సాయించిన వాక్యముల ప్రకారము భగవత్ప్రాప్తియందపేక్షగల ప్రథమ మధ్యమ చరమ పర్వప్రపన్నాధికారులకు ఇవి అవశ్యానుష్ఠేయములు.

శ్రీమతే రామానుజాయ నమః

జియర్ తిరువడిగళే శరణమ్.



శ్రీమతే రామానుజాయనమః

శ్రీమద్వరవర మునయేనమః

ప్రపన్నానుష్ఠానభాస్కరము.

(సంగ్రహము.)

౧. ప్రాతఃకాలమున ప్రపన్నుడు మేల్కొని యంజలిహస్తుడై వాక్య గురుపరంపరా పూర్వకముగ ద్వయము మొదలగునవి యనుసంధించ వలయు.

౨. అనంతరము జల మల విసర్జనము చేసి విధ్యుక్త ప్రకారముగ మృత్తికతో శౌచముజేసి నోరు పుక్కిలించి దంత ధావనము చేసి ఆచమనము చేయవలయు.

౩. తీర్థమాడునపుడు.— "అయిరంతోళ్" మొదలైనవి యనుసంధించి స్నానముచేసి "శ్రీమతేరామానుజాయనమః" యని తుడుచుకొని మడివస్త్రము ధరించి ఆచమనీయము అంగన్యాస కరన్యాసములు చేయవలయు.

౪. తిరుమణ్ కాప్పు ధరించునపుడు.— "శ్రీమతే నారాయణాయనమః" యని స్థలశుద్ధి చేసి యొక యాసనముపై తిరుమణి పెట్టెను వేంచేపుచేసి "శ్రీ భూదేవ్యైనమః" యని తిరుమణికోపు అభిమంత్రించిశ్రీశైలేశతనయను ప్రారంభించి తిరుప్పల్లాండు మొదలైనవి తిరుమణి శ్రీచూర్ణము ధరించు పర్యంతము అనుసంధించి తదనంతరము తిరుమణిత్తాళ్వడములు మొదలైనవి ధరించుకొని అంజలిహస్తుడై కేశవాదినామములు మొదలైనవి సేవించవలయు.

౫. కాలక్షేపము చేయుట.—శ్రీభగవద్విషయాది వ్యాఖ్యాన గ్రంథ కాలక్షేపము చేసి తీర్థవడిచేర్చి తీర్థము స్వీకరించి తిరుమణి పెట్టెను కట్టి యుంచవలయు.

౬. సన్నిధి తిరుకాప్పులు తెఱచుట.—పెరుమాళ్లసన్నిధికి సాష్టాంగదండము సమర్పించి తిరుప్పళ్లి యెఱుచ్చి మొదలైనవి యనుసంధించి "నాయకనాయక" యను పాశురాను సంధానముతో మూడుమూరులు చెయితట్టి తిరుకాప్పులు తీసి తిరువాలవట్టము సమర్పించి తిరుప్పళ్లి శోధించి "మారిమలై" యను పాశురముతో పెరుమాళ్లకు మంత్రాసనము సమర్పించి "అన్రివులగ" మను పాశురముతో మంగళాశాసనము చేసి వాక్యగురు పరంపరాదులననుసంధించవలయు.

౭. సన్నిధి పాత్రలయందు తీర్థము చేర్చుట.—తిరుకావేరి చెంబులో తీర్థముతిరుత్తుళాయి మొదలైన పరిమళ ద్రవ్యములు చేర్చి చెంబును దక్షిణహస్తముతో మూసికొని అయిదు మారులు, ఉత్తర వాక్యము చేత అభిమంత్రించి ఆతీర్థమును సన్నిధి పంచపాత్రలయందు పూరించి తిరుత్తుళాయ్ చేర్చి అభి మంత్రించి పెరుమాళ్లు మొదలగు వారిపై ప్రోక్షించవలయు.

౮. స్వాచార్యునకు తిరువారాధనము సమర్పించుట.—ఆచార్యునకు పృథక్కాగా నుండెడు రెండుసన్నిధి పాత్రలయందు ఆ తిరుకావేరి చెంబు యందుండు తీర్థముచే పూరించి "అస్మద్గురు భ్యోనమః" యని అర్ఘ్యపాద్యాచమనీయమును, "వెణ్ణెయళంద" యను పాశురము చేత తిరు మంజనమును "వగయాళ్" అనుపాశురముచేత ధూపమును, కేశవాది నామములచేత తిరుమణ్ కాప్పును "పూశుంచాందు" అను పాశురముచేత చాత్తుపొడి మొదలైనవియు "పరివదులీశన్" యను పాశురముచేత ధూపమును "వైయిత్తకళియా" యనుపాశురముచేత దీపమును పల్లాండు యను పాశురము చేత కర్పూరమును అర్ఘ్యపాద్యాచమనీయములను "శెన్రాల్ కుడైయాం" అను పాశురము చేత మంత్రపుష్పమును సమర్పించ వలయు.

౯. ఆళ్వారాచార్యులకు తిరువారాధనము సమర్పించుట.—స్వాచార్యునకువినియోగింపబడిన పృథక్కాగానుండెడు ఆ రెండు సన్నిధి పాత్రలనుశోధించి

అందుల ఆతిరు కావేరి యందుండు తీర్థము చేపూరించి "పరాంకుశపరకాలయతివరాదిభ్యోనమః" అని యను సంధించి ఆచార్యుని శ్రీహస్తముచే తిరువారాధనము సమర్పించునట్లు భావనాప్రకర్షముతో పైనస్వాచార్యునకుగాను వివరించిన ప్రకారము తిరువారాధనము సమర్పించవలయు,

౧౦. పెరుమాళ్లకు పిరాట్టిమార్లకు అనంతగరుడ విష్వక్సేనాదులకు తిరువారాధనము సమర్పించుట.— ఆపంచ పాత్రలయందు పూరించియుంచిన తీర్థముచే "సర్వమంగళ విగ్రహాయ సమస్త పరివారాయ శ్రీమతే నారాయణాయనమః" యని పైన స్వాచార్యునకు వివరించిన ప్రకారము తిరువారాధనముసమర్పించవలయు.

౧౧. దివ్యప్రబంధము సేవించుట.— "గురుముఖ" మను తనయ ప్రారంభించి తిరుప్పల్లాండు మొదలైనవి సేవించవలయు.

౧౨. ప్రసాదము కండరుళ చేయుట.— "సర్వమంగళ విగ్రహాయ" మొదలైన వాక్యములచేత పెరుమాళ్లు మొదలైన వారలను భోజ్యాసనముల యందు వేంచేపుచేసి అర్ఘ్యపాద్యాచమనముల సమర్పించి ఉత్తర వాక్యము చేతస్థల శుద్ధి చేసి తళిగకు తీర్థము ప్రోక్షించి "నారునరుంబొళిల్" "ఇన్నువన్ దిత్తనై" "కూడార" అనుపాశురములును "సర్వమంగళ విగ్రహాయ సమస్తపరివారాయ శ్రీమతే నారాయణాయనమః" యని అనుసంధించి పెరుమాళ్ మొదలైన వారలకును "పరాంకుశ పరకాల యతివరాదిభ్యోనమః" అని ఆళ్వారాచార్యులకును "అస్మద్గురుభ్యోనమః" అనిస్వాచార్యునకును, ప్రసాదము తీర్థము కండరుళచేసి తదనంతరము అర్ఘ్యపాద్యాచమనము సమర్పించవలయు.

౧౩. అడైక్కాయ మదు సమర్పించుట.— పెరుమాళ్లు మొదలగు ఆళ్వారాచార్యులను పర్యంకాసనమున వేంచేపుచేసి అర్ఘ్యాదులు సమర్పించి "పోయిప్పాదుడయ" అను పాశురముచేత పెరుమాళ్లు మొదలుకొని స్వాచార్యపర్యంతము వరుస ప్రకారము అడైక్కాయమదు అర్ఘ్యాదులు కర్పూరహారతిమొ సమర్పించ వలయు.

౧౪. చాత్తుచేయుట.— "చిత్తిం, వజ్జం, ఇరుప్పిడం, ఇన్బుత్త, అంగయల్, పూమన్ను, పల్లాండు, అడియోమోడు" మొదలగు పాశురములను, సర్వదేశ మొదలైన శ్లోకములను, వాళితిరునామములను సేవించవలయు.

౧౫. సన్నిధి తిరుకాప్పులుచేర్చుట.— పెరుమాళ్లు మొదలగుఆళ్వారాచార్యులను శయ్యాసనమున వేంచేపుచేసి "ఉపచారాపదేశేన" అను శ్లోకమునుఅను సంధించి తిరుకాప్పులుచేర్చి దండము సమర్పించవలయు.

౧౬. ప్రసాదము స్వీకరించుట.— పెరుమాళ్లు మొదలగు వారలకు కండరుళి చేసిన ప్రసాదమును ఆచార్యుని తనయననుసంధించిస్వీకరించవలయు.

౧౭. కాలక్షేపము చేయుట.— భగవద్విషయ అష్టాదశ రహస్యాది వ్యాఖ్యానముల కాలక్షేపము చేయవలయు.

౧౮. రాత్రికాలములయందు పెరుమాళ్లు మొదలగు వారలకు తిరువారాధనము సమర్పించి ప్రసాదము కండరుళిచేయుట.— రాత్రికాలముల యందు తాను మడిగానుండి హస్తములచే మూడుమారులు చప్పిడిచేసి సన్నిధి తిరుకాప్పులుతెఱచి క్రొత్త తీర్థముతో సన్నిధి పాత్రలు పూరించి పూర్వోక్త ప్రకారము అర్ఘ్యాదులు సమర్పించి "శ్రీశైలేశ" తనయ ప్రారంభించి తిరుప్పల్లాండు "ఆనిరై, ఇన్ దిరన్, శెన్ని, అమల్ నాథ, కణ్ణినుణ్ చిరుత్తాంపు, మేప్పైయెదలక్, ఆళిమెళ్ళచంగు" వీటిని కాలోచితముగ సేవించి పైనచెప్పిన ప్రకారము ప్రసాదము తీర్థము కండరుళిచేసి తచ్ఛేష ప్రసాదమును స్వీకరించి వాక్యగురు పరంపరయు ద్వయము ననుసంధించి భగవద్భాగవతాచార్యులను భావనాప్రకర్షముచే సేవించుచు శయనించి తిరుగామేల్కొను నప్పుడు పూర్వవద్గురు పరంపరయు ద్వయము అను సంధించవలయు.

శ్రీమతే రామానుజాయ నమః

జీయర్ తిరువడిగళే శరణం.



శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీమద్వరవరమునయేనమః.

ప్రపన్నానుష్ఠానభాస్కరము.

(శ్రీభగవచ్ఛాస్త్రే - శ్రీభగవానువాచ.)

శ్లో ॥ శ్రుతిః స్మృతి ర్మమై వాజ్ఞా య స్తా ము ల్లంఘ్య వర్తతే ।
ఆజ్ఞాచ్ఛేదీ మమ ద్రోహీ మద్భక్తోపి నవైష్ణవః ॥

తా॥ శ్రుతిస్మృతులు నాయాజ్ఞచే కలిగినవనియు, వీనిని మీరి వర్తించువాడు నాయాజ్ఞను ఛేదించినవాడనియు, నాకు ద్రోహియనియు, నాయందు భక్తిగలవాడైనను వాడవైష్ణవుడనియు భగవంతునిచే జెప్పంబడియె.

శ్లో ॥ యథాహివల్లభోరాజ్ఞా, నదీంరాజ్ఞా ప్రవర్తితామ్, లోకోపయోగినీం రమ్యాంబహుసస్యవివర్ధినీమ్ ॥ లఙ్ఘయన్‌శూలమారోహే దనపేక్షోపితాంప్రతి, ఏవంవిలఙ్ఘయన్‌మర్త్యో మర్యాదాం వేదనిర్మితామ్ ॥ ప్రియోపినప్రియో సౌమేమదాజ్ఞా వ్యతివర్తనాత్, ఉపాయత్వ గ్రహాంతత్రవర్జయేన్మనసాసుధీః ॥

తా॥ ఒకరాజునకు మిక్కిలి అంతరంగుడై, తన యధీనమగు దేహాయాత్రాదులుగలవాడగు నొకడు, లోకమునకు ఉపయోగముగను, అనేకులకుదాయముగను ఆరాజుచే తనదేశమునందు ప్రవర్తింప చేయబడిన, నదీప్రవాహమును తనకునిందుచే ప్రయోజనకారి కాదను హేతువుచేత, తెగగొట్టి విడిచె

నేని, ఆరాజు వీనిని యెట్లా అప్పుడే శిరశ్ఛేదముచేయించునో అట్లాగే, యేవ నుష్యుడు వేదనిర్మితమైనమర్యాదలను చెఱచునో వాడు నాకు ప్రియుడైనను నా యాజ్ఞను మీరినడిచెనేని నాకు వాడు అప్రియుడేయనియు; బుద్ధిమంతుడు శుః షయమందలి ఉపాయత్వబుద్ధినిమాత్రిమువిడువవలెననుటశ్రీభగవద్వాక్యము.

(శ్రీభగవచ్ఛాస్త్రే - శ్రీరువాచ.)

శ్లో॥ అవిప్లవాయ ధర్మాణాం పాలనాయకులస్యచ । సంగ్రహాయ లోకానాం మర్యాదాస్థాపనాయచ॥ ప్రియాయమమ విష్ణోశ్చ దేః దేవస్య శార్ఙ్గిణః। మనీషీవైదికాచారంమనసాపినలంఘయేత్

తా॥ ధర్మములు చెడకుండుటకును, కులములను పరిపాలించుకొఱకును లోకసంగ్రహార్థము కొఱకును, మర్యాదాస్థాపనము కొఱకును, నాయొక్క యు, శ్రీభగవంతునియొక్కయు ప్రియముకొఱకును బుద్ధిమంతుడగువాడు వేదో క్తానుష్ఠానమును, మనస్సుచేనైనను మీరినడువకూడదని పిరాట్టివాక్యము.

(పరాశరః.)

శ్లో ॥ చతుర్ణామపివర్ణానా । మాచారోధర్మపాలకః ।
ఆచారభ్రష్టదేహానాం । భవేద్ధర్మఃపరాఙ్ముఖః ॥

తా ॥ చతుర్వర్ణస్థులకు ఆచారమనునది ధర్మమును కాపాడుచున్నది, ఆచారభ్రష్టులగు వారిని చూచి ధర్మము మరలి పోవుచున్నది.

(భారతమున అనుశాసనిక పర్వమునందు.)

శ్లో ॥ ఆచారాల్లభతే చాయురాచారాల్లభతేశ్రియం । ఆచారాత్కీ ర్తిమాప్నోతిపురుషః ప్రేత్యచేహచ ॥ దురాచారోహిపురుషో । నేహాయుర్విందతేమహత్ । త్రాసయంతిచ భూతానితథాపరి భవంతిచ॥తస్మాత్కుర్యాదిహాచారం । యదిచ్ఛేద్భూతిమాత్మనః। అపిపాపశరీరస్య ఆచారోహంత్యలక్షణం ॥ ఆచారలక్షణోధర్మ స్సంతశ్చాచారలక్షణాః । సాధూనాంచ యథావృత్తమేతదా చారలక్షణం ॥

తా॥ పురుషుడు ఆచారముచే ఆయుస్సును సంపాదించుకొనుచున్నాడు, అయిశ్వర్యమును పొందుచున్నాడు, దేహవియోగానంతరము కీర్తినిపొందుచున్నాడు, ఆచారభ్రష్టుడు దీర్ఘాయువును పొందనేరడు వానిని పిశాచములు భయపెట్టును అవమానపరచును, కావున తన కైశ్వర్యముకోరు వాడు భువియందు ఆచారమును అవలంబించవలయు. పాపదేహముగలవానికిని ఆచారము అవలక్షణములను పోగొట్టుచున్నది. ధర్మమునకు ఆయాచారమే లక్షణముగనున్నది. సత్పురుషులగువారలు ఆచారమే లక్షణముగ గలిగియున్నారు. సాధువులు యేలాగున నడుచుచున్నారో ఆచారలక్షణము అలాగేయున్నది.

(వాసిష్ఠసంహితాయాం.)

శ్లో॥ తస్మాత్సర్వప్రయత్నేన సత్కృత్యం సర్వదా చరేత్ ।
ఆజ్ఞాతి క్రమణా ద్విష్ణో ర్విముక్తో పి నిబధ్యతే ॥

తా॥ సర్వప్రయత్నములచేతను సర్వకాలములయందు సత్కృత్యములనే ఆచరించవలయు, భగవదాజ్ఞనుమీరినడిచెనేని ముక్తుడుగాక బద్ధుడగును.

{ శ్రీవచనభూషణదివ్యశాస్త్రమునందు సకలార్థ తత్వవిదగ్రేసరులగు పిళ్లలోకాచార్యులు సాయించిన వాక్యములు. }

౧. వేదార్థంఅఱుదియిడువదు స్మృతీతిహాసపురాణఙ్గళాలే.

౩౨. కర్తవ్యమాచార్యకైఙ్కర్యముమ్, భగవత్కైఙ్కర్యముమ్.

౩౩. కీఴ్చొన్న భగవత్కైఙ్కర్యమఱివదు శాస్త్రముఖత్తాలే. ఆచార్యకైఙ్కర్య మఱివదు, శాస్త్రముఖత్తాలు మాచార్యవచనత్తాలుమ్.

౩౪. కైఙ్కర్య న్దానిరణ్డు.

౩౫. అతావతు ఇష్టమ్శెయ్కైయు మనిష్టమ్ తవిర్కైయుమ్.

౩౬. ఇష్టానిష్టఙ్గళ్ వర్ణాశ్రమఙ్గళైయు మాత్మస్వరూపత్తైయు మవలమ్బిత్తిరుక్కుమ్.

౩౭. పుణ్యత్తుక్కుఞ్జు కిలవఙ్ పాపత్తైపణ్ణానితే ।

౩౮. ఇవఙ్ పుణ్యత్తై పాపమెన్నిరుక్కుమ్ ।
అవఙ్ పాపత్తై పుణ్యమెన్నిరుక్కుమ్ !

అవనుక్కుదుకి డైయాదు,ఇవనదు శేయ్యాక్.

౩౯. కైఙ్కర్యమ్ తాన్ భక్తిమూలమల్లాతపోదు। భీతిమూలమాయ్‌వర వేణుమ్.

౪౦. అదువు మిల్లాతపోదు అధికార త్తిలుమ్। ఉపాయో పేయఙ్గళిలుమ్ అన్వయ మిన్ఱి క్కేయొ ళ్ళియుమ్.

౪౧. కైఙ్కర్యమ్ తన్నై ఫలసాధన మాక్కాతె ఫలమాక్క వేణుమ్.

౪౨. అతావతు, తాఙ్కళ్ యేఱా తే అవనై క్కైఙ్కర్యేఱ ప్పణ్ణుకై.

౪౩. కుదుక్కుకొళ్ళాతే కొణ్డుతుక్కక్కైకూలికొడుక్క వేణుమ్.

(శ్రీరంగరాజ స్తవే.)

శ్లో॥ హర్తుం తమస్సదసతీచ వివేక్తుమీశో । మానం ప్రదీపమి వకారుణికో దదాతి । తేనావలోక్యకృతినః పరిభుంజతే తం । తత్రైవ కేపి చపలాశ్శలభీభవంతి.

తా॥ పరమకారుణికుడైన శ్రియఃపతి, చేతనుల అజ్ఞానాంధకారమును తొలిగించుకొని వీరలకు సదసద్వివేకము కలుగజేయుటకై ప్రదీపమువలె శాస్త్రమును పకరించెను బుద్ధిమంతులు ఆశాస్త్రదీపముచే సర్వేశ్వరుని స్వరూప రూప గుణ విభూతిచేష్టితములంతయు దెలిసికొని ఉజ్జీవించుచున్నారు; దీపమునార్పెడి పురుగులు దీపమునార్పి తామును నశించునట్లు కొందరు చపలులు శాస్త్రములకు అపార్థములచే చెరచి దానిచే భగవన్నిగ్రహపాత్రులై తామును నశించుచున్నారని శ్రీభట్టరుఆనతిచ్చిరి.

భగవదాజ్ఞా కైఙ్కర్యములగు శుభాశుభ కర్మములను
ప్రపన్నుడనుష్ఠించవలయు. అందుత్రైవర్ణికులు
వేదోక్తముగను,అత్రైవర్ణికులు
పురాణోక్తముగను అను
ష్ఠించుటశిష్టాచారసి
ద్ధమైయున్నది.

—*—

— ప్రాతఃకాలమున మేల్కొనునపుడు. —

ప్రపన్నుడు నిత్యము—కూర్మపురాణే—“బ్రాహ్మేముహూర్తఉత్థాయ ధర్మమర్థంచచింతయేత్ । కాయక్లేశంతదుద్భూతం । ధ్యాయీత మనసేశ్వరం.” అనుప్రకారమును “పంచపంచ ఉషఃకాలః” అనుప్రకారమునుప్రాతఃకాలమున నిద్రమాని లేచి “దర్పణంపూర్ణకుంభంచ దక్షిణంకరమేవచ ।పూజ్యాంశ్చమంగళద్రవ్యం ప్రాతఃపశ్యేన్మహీపతిం.” అను ప్రకారము అద్దము, పూర్ణకుంభము, తన ఎడమచెయ్యిని, తలిదండ్రులు ఆచార్యుడు వీరలతిరువడిగళులను భగవద్భాగవతబింబములను, మంగళ ద్రవ్యములు మొదలగు వాట్లనుచూడవలయు,పిదప పడకలోనె కరములు మొగిడ్చి కూర్చుని ధర్మార్థకాయ క్లేశములను చింతించి “ఉత్తిష్ఠక చింతయహరిం” అను రీతిని హరిస్మరణతో వాక్యగురుపరంపరను ద్వయమును అను సంధించి, తన యాచార్యుని మొదలు ఆళ్వార్లవరకును పెరియపిరాట్టి పరమపద నాథులు కోవెల తిరుమలపెరుమాళ్ కోవెల మొదలగు నూటయెనిమిది దివ్యదేశ ములయందలి పెరుమాళ్లనుధ్యానించి, శ్రీశైలేశాది తనయులు తిరుప్పళ్లియెళుచ్చి తిరుప్పావు యావత్తుతనయులు సహా అను సంధించ వలయు. అందు కవకాశము లేనియెడల, మొదటిపాశురము “చిత్తంచిరుగాలె, వంగకడల్” అను మూడుపాశురములైన ననుసంధించ వలయు. తదనంతరము పడకలోనుంచిలేచి శ్రీకుల శేఖరాళ్వారులు ఆనతిచ్చిన ముకున్దమాలతనయు, “ఘుష్యతే యత్రనగరేరంగయాత్రా దినేదినే । తమహంశిరసావందే రాజానంకుల శేఖరం .” అను శ్లోకమునను సంధించిశ్రీరంగయాత్ర చేయునటుల భావించి కోవెలపార్శ్వముచూచుచు ముందుగ భూమిమీద కుడికాలువుంచి లేచి,అడుగు పెట్టినడువవలయు.

— జలమలవిసర్జనక్రమము. —

జలమల విసర్జన కాలములందు — విష్ణుపురాణె —“నైరృత్యామిషువిక్షేపమతీత్యాప్యధికంబుధః । దూరాదావసథాన్మూత్రం పురీషంచ సమాచరేత్” అనుప్రకారము, ఊరికివెలపట నైర్ఋతి,దక్షిణము, పడమర ఈ పార్శ్వములయందు, బాణము పారెడు దూరమునపోయి “తృణైరాస్తీర్యవసుధాంవస్త్రప్రావృతముస్తకః.” అనుప్రకారము వస్త్రముతో మస్తకమును చక్కగాఘు

సుక్తాని— అంగిరాః— "కృత్వా యజ్ఞోపవీతంతు పృష్ఠతః కంఠలంబితం విణ్మూత్రంతు గృహీకుర్యాద్యద్వా కర్ణేసమాహితః" అనుప్రకారము, యజ్ఞోపవీతమును తనపృష్ఠమునజారవిడచి గాని కుడిచెవికిచుట్టికొనిగాని—శ్రీవిష్ణుపురాణే— "ఆత్మచ్ఛాయాంతరుచ్ఛాయాంగోసూర్యాగ్న్యనిలాంస్తథా। గురుద్విజాదీంస్తుబుధోనాధిమేహేతకదాచన ॥ నకృష్టేసస్యమధ్యేచ గోవ్రజేజనసంసది। నవర్త్మనినదద్యాదితీర్థేషు పురుషర్షభః ॥ నాప్సునైవాంభసస్తీరే శ్మశానేసమాచరేత్। ఉత్సర్గం వై పురీషస్య మూత్రస్యచ విసర్జనం." అనియు మనుః— "నమూత్రంపథికుర్వీతనభస్మనినగోవ్రజే।నఫాలకృష్టేనజలేనచిత్యాం నచపర్వతే। నజీర్ణదేవాయతనే నవల్మీకే కదాచన ॥ నససత్త్వేషుగర్తేషు నగచ్ఛన్నాపిచ స్థితః। ననదీతీరమాసాద్యనచ పర్వతమస్తకే ॥ వాయ్వగ్నివిప్రానాదిత్యమపః పశ్యంస్తథైవగాః। నకదాచనకుర్వీత విణ్మూత్రస్య విసర్జనమ్ ॥ ప్రత్యగ్నింప్రతిసూర్యంచ ప్రతిసోమోదకద్విజాన్ ।ప్రతిగాంప్రతివాతంచ ప్రజ్ఞానశ్యతిమేహతః." అనియు — ఆపస్తంబః— "నచసోపానాన్మూత్రపురీషేకుర్యాత్." అను మొదలగు ప్రమాణములచే, తనఛాయ, వృక్షముల నీడ, గోవు, సూర్యుడు, చంద్రుడు, అగ్ని, వాయువు, గురువు, బ్రాహ్మణులు శిష్టులు, మొదలగు వారల కెదుటయును వాట్లను తాను చూచుచును పుట్టయందును, జంతువులు వాసముచేసెడు భూబిలములయందును, నడుచుచుగాని నిలుచుకొనిగాని, దున్నినభూమియందును, పైరునడుమను, పశువుల కొట్టమందును, జనసంగమమందును, బాటయందును, బూడిదెయందును, యాగభూమియందును, పర్వతములందును, పాడుపడిన దేవాలయములందును, తటాకములుమొదలగు వాట్లగట్టులయందును,జలమునందును ,శ్మశానమందును, పర్వతోచ్ఛస్థానములందును ,సోపానములం దుండియును,మల మూత్రంబులు విసర్జింపకతక్కినప్రదేశములందు—వసిష్ఠః— "అయజ్ఞైరనార్ద్రైశ్చతృణైస్సంఛాద్యమేదినీమ్." అనియు "తిరస్కృత్యోచ్చారకాష్ఠలోష్ఠపత్రతృణాదికాః." అనియుఎండుగడ్డిచేగాని యెండుచెత్తచేగాని యాగమునకుపయోగము గాని రాళ్లు మన్ను వీనిచేగానిభూమిని గప్పి—మనుః— "మూత్రోచ్చారసముత్సర్గం.। దివాకుర్యాదుదఙ్ముఖః। దక్షిణాభిముఖో రాత్రౌసంధ్యయోస్తుయథా

దివా.'' అను ప్రకారము ప్రాతర్మధ్యాహ్న కాలములందును ఈ రెంటిసంధు లయందును ఉత్తరముఖముగాను రాత్రి కాలములందు దక్షిణ ముఖముగాను కూర్చుని "వాచస్సంయమ్య యత్నేనష్ఠీవనోచ్ఛ్వాసవర్జితః." అనునట్లును "నియమ్యప్రయతోవాచం" అనునట్లును శ్వాసమును లోపలికి విడువక మౌనముగా నుండి జలమల విసర్జనముచేయవలయు.

— శౌ చ క్ర మ ము. —

పిమ్మట ఈవలవచ్చి— దక్షః— "తద్గేశౌచంనకుర్వీత కుర్వీతోద్ధృతవారిణా." అనుప్రకారము నదులు తటాకములు కూపములువీనియందు శౌచముచేయక జలము ముంచుకొని—మరీచిః—"విప్రేశుక్లాతుమృచ్ఛ్వచెరక్తాక్షత్రేవిధీయతే। హారిద్రవర్ణావైశ్యేతు। శూద్రేకృష్ణాప్రకీర్తితా". అనియు—విష్ణుపురాణే—"వల్మీకమూషికోత్ఖాతాంమృదంనాంతర్జలాంతథా। శౌచాంవిశిష్టాంగేహాచ్చనాదద్యాల్లేపసంభవాం । అణుప్రాణ్యుపపన్నాంచ హలోత్ఖాతాంచ పార్థివ । పరిత్యజేన్మదోహ్యేతాస్సకలాశ్శౌచకర్మణి."అనుప్రకారము పుట్టది యుపందికొక్కుతోడినదియు, జలములోనుండునదియు, శౌచముచేయ శేషించిన దియు, ఇంటిగోడకు బూసినదియు, మిక్కిలి క్రిమకీటాదులతో గూడినదియు, నాగేటిచే పెల్లగింప బడినదియు నగు మంటిని విడిచి పృథక్కుగా నుండెడు,విప్రులకు తెల్లనిదియు, క్షత్రియులకు యెఱ్ఱనిదియు, వైశ్యులకు పసపు వర్ణముగలదియు, శూద్రులకు నల్లనిదియునగు మృత్తికతోగాని, లేక —యమః— "వాపీకూప తటాకేషు నాహరేద్బాహ్యతోమృదం । ఆహరేజ్జల మధ్యాత్తుపరతో మణిబంధనాత్." అను ప్రకారము త్రొవ్వబడిన కాలువ కూపము గుంట మేరు మొదలగు వాట్లయందు నొక మూరలోతున నుండగల మంటిని ఈవల తెచ్చి—వసిష్ఠః— "పంచాపానేదశైకస్మిన్నుభయోస్సప్తహస్తయోః। మృత్తికాః పాదయోస్సప్త లింగేద్వేపరికీర్తితే." అనియు —మనురపి— "ఏకాలింగేగుదేతిస్రస్తథైకత్రకరేదశ । ఉభయోస్సప్త దాతవ్యా మృదశ్శుద్ధి మభీప్సతా." అనియు "ఏతచ్ఛౌచం గృహస్థస్య, ద్విగుణం బ్రహ్మచారిణః । వానప్రస్థస్యత్రిగుణం యతీనాంతుచతుర్గుణమ్". అను ప్రకారము మేఢ్రమునకొకొకమారు, గుదమునకు మూడుమారులు, వామహస్తమునకుపది

మారులు, పిదప రెండుహస్తములకు నేడేసి మారులు ఆమలక ప్రమాణమంతమృత్తికనుంచి, గృహస్థులు శుద్ధిచేయవలయు; బ్రహ్మచారులు గృహస్థులకుచెప్పిన శౌచవిధికంటె రెండింతలును, వానప్రస్థులకుమూడింతలును, సన్న్యాసులకునాల్గింతలుననితెలియగలది. మరియు—ఆదిత్యపురాణే—"స్త్రీశూద్రయోరర్ధమానం।ప్రోక్తంశౌచంమనీషిభిః। దివాశౌచస్యచార్ధం పథిపాదంవిధీయతే। ఆర్తః కుర్యాద్యథాశక్తి। శక్తఃకుర్యాద్యథావిధి." అనుప్రకారము స్త్రీ శూద్రులకు పైనగృహస్థులకుచెప్పిన శౌచమున అర్ధమేచాలును, తక్కిన త్రైవర్ణికులుశౌచమంతయు చేయవలయు. రాత్రి కాలములందు వారి వారికి చెప్పి యుండెడు శౌచవిధులలో అర్ధమే చేయవలయు. దుఃఖముగలవారలు శక్తికొలది చేయవచ్చును, శక్తిగలవారలు విధిప్రకారము శౌచవిధియందుచెప్పినవంతయుపూర్తిగచేయవలయు.

—శుద్ధజలముచే నోరుపుక్కిలించు క్రమము.—

ఆపస్తంబః—"ఏవంశౌచవిధింకృత్వాపశ్చాద్గండూషమాచరేత్। మూత్రే రేతసి విట్సర్గె, దంతధావన కర్మణి। భక్ష్యాణాంభక్షణేచైవ। క్రమాద్గండూషమాచరేత్। చతురష్టద్విషడ్వష్ట। గండూషైష్షోడశైస్తథా। ముఖశుద్ధింప్రకుర్వీత హ్యన్యథా దోషమాప్నుయాత్। పురస్తాద్దేవతాస్సర్వాదక్షిణేపితరస్తథా। పశ్చిమేమునిగంధర్వా। వామేగండూషమాచరేత్" అనుప్రకారము,శౌచవిధి ముగియగానే శుద్ధజలముచే నోరుపుక్కిలించవలయు.జలవిసర్జనముచేయుట, శుక్ల విసర్జనముచేయుట, మలవిసర్జనముచేయుట దంతధావనము చేయుట, భక్షణము చేయుట, ఈయయిదు కార్యముల యందు క్రమప్రకారము నాలుగు యెనిమిది పదిరెండు పదినాలుగు పదియారు మారులు నోటజలము నుంచుకొని పుక్కిలించి, తనకెదుట దేవతలు, కుడిపార్శ్వమున పితృదేవతలును పృష్ఠపార్శ్వమున మునులును గంధర్వులుండుటచే యెడమ పార్శ్వమున నుమియవలయు.

— ఆచమనక్రమము. —

వృద్ధపరాశరః—"కృత్వాథశౌచం ప్రక్షాళ్యపాదౌ హస్తౌ చమృజ్జలైః। ప్రబద్ధశిఖకచ్ఛస్తుద్విజ ఆచామ మాచరేత్। కృత్వోపవీతం సవ్యాంసేవాఙ్మనః

కాయసంయతః" అనియు—శంఖః—"అద్భిస్సముద్ధృతాభిస్తుహీనాభిః ఫేనబుద్బుదైః । వహ్నినానవతప్తాభిరక్షారాభిరుపస్పృశేత్" అనియు—భారద్వాజః—"ఆయతం సర్వతః కృత్వా గోకర్ణాకృతివత్కరం। సంహృతాంగుళినా తోయం। గృహీత్వా పాణినా ద్విజః । ముక్తాంగుష్ఠకనిష్ఠేన శేషేణాచమనంచరేత్ । మాషమజ్జనమాత్రాస్తు సంగృహ్య త్రిపిబేదపః" అనుప్రకారము మంచినీరు వీట్లచే కరచరణాదులు చక్కగా శుద్ధి చేసికొని, శిఖను ముడి వేసుకొని, ధరించుకొనియుండు వస్త్రమును చక్కగా సవరించుకొని, మాలెగానుండెడు యజ్ఞోపవీతము క్రమప్రకారము వామభుజముమీద ధరించుకొని, యేకాంతస్థలమునందు మౌనముగా కూర్చుని, నురుగు మొదలగునవి లేనిదియు ఉప్పు కారము మొదలగు క్షారములతో కూడనిదియు అగ్నిచే వెచ్చన కానిదియునగు క్రొత్త తీర్థమును తనదక్షిణహస్తమును గోకర్ణాకృతిగా నుంచుకొని, అందు మినపగింజమునుగునంత తీర్థముతో అచ్యుతాయనమః అనంతాయనమః గోవిందాయనమః అనిగాని యైనను ఉత్తరవాక్యముచేనైనను అస్మద్గురుభ్యోనమః అస్మత్ పరమగురుభ్యోనమః అస్మత్సర్వగురుభ్యోనమః అనిగాని యైనను నుచ్చరించి—మనుః—"హృద్గాభిః పూయతే విప్రః కంఠగాభిస్తు భూమిపః । వైశ్యోద్భిః ప్రాశితాభిస్తు శూద్రః స్పృష్టాభిరంతతః" అనియు, "త్రిరాచామేదపః పూర్వం ద్విః ప్రమృజ్యాత్తతో ముఖమ్ । ఖానిచైవ స్పృశేదద్భిరాత్మానం శిర ఏవచ" అనియు, బ్రాహ్మణులు రొమ్ము వరకుపోతగ్గ జలముచేతను, క్షత్రియులు కంఠము వరకుపోతగ్గ జలముచేతను, వైశ్యులు చిరునాలుకవరకు పోతగ్గ జలముచేతను, శూద్రులు పెదవులు తడిసెడు మాత్రమగు జలముచేతను, మూడుమారులు ఆచమనముచేసి పిదప జలముచే నోటిని రెండుమారులు తుడిచి, తదనంతరము నేత్రములు, కర్ణములు, నాసికము, గర్భము, వక్షము, శిరస్సు వీట్లను తుడుచుటయే ఆచమనమనంబడును. ఇట్లు చేయుటచే పరిశుద్ధుడగును. మనుః—కృత్వా మూత్రం పురీషం వా, పాణ్యాచాంత ఉపస్పృశేత్, శీత్వాపో ధ్యేష్యమాణశ్చ, వేదమగ్నించ సర్వదా" అనియు—మనుః—"సుత్వాక్షుత్వాచ భుక్త్వాచ నిష్ఠీవ్యోక్త్వానృతం వచః। రథ్యాం శ్మశానంచాక్రమ్య ఆచామేత్ప్రియతోపిసన్ ।అధోవాయుసముత్సర్గే ఆక్రందే క్రోధసంభవే । మార్జాలమూషకస్పర్శే ప్రహాసేనృతభాషణే । నిమిత్తేష్వేషుసర్వేషు కర్మకుర్వన్నుపస్పృశేత్" అనియు—కూర్మపురాణే—"చండాలమ్లేచ్ఛసల్లాపే స్త్రీశూద్రోచ్ఛిష్టభాషణే

ఉచ్ఛిష్టం పురుషంస్పృష్ట్వాభోజ్యంచాపితథావిధం। ఆచమేదశ్రుపాతేవాలో హితస్యతథైవచ। అగ్నేర్గవామథాలంభేస్పృష్ట్వాప్రయతమేవచ। స్త్రీణామాత్మనసంస్పర్శేనీలీంవాపరిధాయచ'' అనియు, మలవిసర్జనముచేసినను, మూత్రవిసర్జనము చేసినను శౌచముచేసిన పిదప, మూడుమారులు ఆచమనముచేసియే ఋక్కు మొదలగువారిని చెప్పవలయు. మరియు నిద్రించిలేచినను తుమ్మినను భోజనముచేసినను జలమల విసర్జనము చేసిననుఅనృతము లాడినను వెలపటపోయినను శ్మశానమునుతొక్కినను అపానవాయువులను విడిచినను రోదనముజేసినను కోపముగలిగినను మార్జాలమునుగాని మూషకమును గాని తాకినను విశేషముగానవ్వినను చండాలునితోగాని మ్లేచ్ఛునితోగాని కూడిమాటలాడినను స్త్రీశూద్రులు ఉచ్ఛిష్టులైయుండగా వార్లతో సంభాషించినను ఉచ్ఛిష్టులస్పర్శించినను ఉచ్ఛిష్టాన్నమును తాకినను కన్నీరు విడిచినను రేతస్సు విసర్జించినను శవమును తాకినను చూచినను స్త్రీలదేహము తనదేహమునకు తాకినను జపహోమనిత్యనైమిత్తిక ఆహ్నికములు తిరువారాధనము చేయ యోగ్యత లేనందున పైనచెప్పినవిధిచోదితమగు ఆచమనముచేసిఇట్టికార్యములనుపక్రమించవలయు.

—దంతధావన క్రమము.—

అంగిరాః— "ఆమ్రపున్నాగ బిల్వానా మపామార్గ శిరీషయోః। భక్షయేత్ప్రాతరుత్థాయ వాగ్యతోదన్తధావనం। ఉదఙ్ముఖః ప్రాఙ్ముఖోవా కాషాయంతిక్తకం తథా। ప్రాతర్భుక్త్వాచయతవాగ్భక్షయేద్దన్తధావనం'' అనుప్రకారముమామిడి పొన్న, బిల్వం, యుత్తరేణి, దిరిసెన మొదలగువానిపుల్లలలోనైనను వొగురుచిరిచేదుగలపుల్లలలోనైననునొకటనిచక్కగాశోధించి, తూరుపుముఖముగనైనను, ఉత్తరముఖముగనైనను నొకతావునకూర్చుని దంతధావనము చేసికొని జలముచే నోరుచక్కగాపుక్కిలించిమెడమప్రక్కనుమియవలయు. అట్లుచేయక— యాజ్ఞవల్క్యః— "ఇష్టకాలోష్టపాషాణైరితరాఙ్గుళిభిస్తథా। ముక్త్వాచానామికాం గుష్ఠౌవర్జయేద్దన్తధావనం'' అనుప్రకారము ఇటికె, మంటిపెళ్ల, పెంకు, బొగ్గు బూడిదె మొదలగువీట్లచేతనుగాని, బొటనవ్రేలు పవిత్రవ్రేలుతప్పతక్కినమూడువ్రేళ్లచేతనుగాని దంతధావనముచేసెనేని "విష్ణోరపిహరేచ్ఛ్రియం'' అనుప్రకారము, విష్ణువుయొక్క అయిశ్వర్యమునైనను తొలగించును.

— స్నాన క్రమము. —

వ్యాసః— "ఉషఃకాలేతుసంప్రాప్తే కృత్వాచావశ్యకంబుధః । స్నాయాన్న దీషుశుద్ధాసుశౌచంకృత్వాయథావిధి । అస్నాత్వానాచరేత్కర్మజపహోమాదికంచయత్ । లాలాస్వేదసమాకీర్ణ శ్శయనాదుత్థితః పుమాన్ । అత్యంతమలినఃకాయోనవఛిద్రసమన్వితః । స్రవత్యేవదివారాత్రం । ప్రాతస్స్నానం విశోధనం । ప్రాతస్స్నానం ప్రశంసంతిదృష్టాదృష్టఫలంహితత్ । సర్వమర్హతి శుద్ధాత్మాప్రాతస్స్నాయీజపాదికం" అను ప్రకారము ఉషఃకాలమున లేచి చేయతగిన విధి చోదితమగు శౌచాదులు అయినపిదప పరిశుద్ధమగునదియందు స్నాన మాచరించవలయు. అదిలేకనే జప హోమ నిత్యనైమిత్తిక ఆహ్నికములు చేయకూడదు గాన— శ్రీవిష్ణుపురాణె—నదీనదతటాకేషు దేవఖాతబిలేషుచ । నిత్యక్రియార్థంస్నాయీతగిరిప్రస్రవణేషుచ ॥ కూపేషూద్ధృతతోయేన స్నానంకుర్వీతవాభువి । గృహేచోద్ధృతతోయేన । హ్యథవాభువ్యసంభవే॥ అను ప్రకారము—మనుః—"సాన్నముద్యాదేకవాసానసగ్నఃస్నానమాచరేత్॥ అను ప్రకారము గృహస్థులేక వస్త్రముతో భుజించకూడదనియు వస్త్రహీనులై స్నానమాచరించకూడదనియు చెప్పియుండుటచే వస్త్రములతో స్నానముచేయవలయు గాన ఉదయానంతరము నదీనదములయందైనను చెరువులయందైనను గుంటల యందైనను తటాకముల యందైనను మడుగులయందైనను దొవలయందైనను అట్లనుకూలింపని యెడల నూతిలో జలము చేదుకొని గాని యైనను అంతకు శక్తి లేనియెడల నుదకము తెప్పించుకొని గానైనను తాను స్నానముచేయుటకు గాను సిద్ధపరచి యుండు తీర్థములో నొక చెంబు తీర్థమెత్తుకొని *"ఆయిరంతోళ్ పరప్పి" అనియు † "ఇలైత్తలైచ్చరంతురంద" అనియు

* పెరియాళ్వార్ తిరుమొళియందలి పాశురము.

ఆయిరంతోళ్ పరప్పిముడియాయిరంమిన్నిలగ, ఆయిరంపైందలైయ, వనంతశేషవనాళున్మత్తై, ఆయిరకూరకళుం ఉనైకళ్ పలవాయిరముం, ఆయిరం పూప్పొళిలుముడై మాలిరుం శోలయదే ॥

† తిరుచ్చంద విరుత్తమందలి పాశురము.

ఇలైత్తలైచ్చరంతురంది లంగైకట్టళిత్తవన్, మలైత్తలైప్పిఱంద దిళ్ళిందువందునుంద చందనం, కులైత్తలైత్తిఱుత్తెఱింద కుంకుమకుళ్ళంబినో డలైత్తొళుగు కావిరియరంగమేయవణ్ణలే॥

*"త్రిస్సఃకోట్యర్ధకోటీచ" అనియనుసంధించుచు శ్రీమత్ భగవద్భాగవత సమస్తాచార్యుల శ్రీపాద తీర్థమనియభిమంత్రించి శిరస్సున ప్రోక్షించుకొని శ్రీమద్భగవద్భాగవతసంశ్లేషమున కనుగుణముగా స్నానమాచరించెదనని యనుసంధించవలయు. —మార్కండేయపురాణే— "అపమృజ్యాన్న చస్నాతోగాత్రాణ్యంబరపాణిభిః। న చ నిర్ధునుయాత్కేశా న్వాసశ్చైవ న పీడయేత్" అను ప్రకారము స్నానమాచరించునపుడు కట్టువస్త్రముచేగాని చేతులచే గాని దేహమును తుడుచుకొన కూడదు, శిరోజములు విదిలించ కూడదు "ఉత్తీర్య పీడయేద్వస్త్రం" అన్నట్లు తాను స్నానముచేసిన కట్టు వస్త్రమును ఈవల వచ్చి పిడవ వలయు. పిదప ఎంబెరుమానార్ తిరువడిగళే శరణ మనియు, లేక † "అనిశంభజతామనన్యభాజాం" అనురామానుజచతుశ్శ్లోకములననుసంధించియు—యాజ్ఞవల్క్యః— "స్నాత్వైవంవాససీశుక్లేఅచ్ఛిన్నేపరిధాయచ"॥ అను ప్రకారము స్నానానంతరముపొడి వస్త్రముతో దుడిచికొని జీర్ణముకానివియు తెల్లనివియు నగు రెండు ధౌతవస్త్రము లను ధరించవలయు; అట్లులేనిచో యోగ యాజ్ఞవల్క్యే— "అలాభే ధౌతవస్త్రస్య శాణ క్షౌమాదికానిచ । కుతపం యోగపట్టంచ ద్వివాసాస్తునవై భవేత్" అనుప్రకారము నారమడినైన

---

* తీర్థప్రభావశ్లోకము.

త్రిస్సఃకోట్యర్ధ కోటీచ తీర్థాని భువనత్రయే, వైష్ణవాంఘ్రి జలైఃపుణ్యాత్, కోటి భాగేన నోసమం.

† రామానుజ చతుశ్శ్లోకి.

౧. అనిశంభజతామనన్యభాజాం, చరణాంభోరుహ మాదరేణపుంసాం,
వితరన్నిభృతంవిభూతిజాస్థాం, జయతిరామానుజ రంగ ధామ్నినిత్యమ్॥

౨. జయినాం విమతాంత స్వదీయ సూక్తిః, కలుషీభూయకు దృష్టిభిస్సమేతాం।
శకలీకురుతే, విపక్షవృత్తిం, జయరామానుజశేషశైలశృంగే॥

౩. శ్రుతిమస్మృతిము ప్రమాణతత్త్వం, కృపయాలోచ్యవిశుద్ధయైవ బుద్ధ్యా।
అకృతాహితద్రైక భాష్యరత్నం జయరామానుజహస్తిధామ్ని నిత్యం॥

౪. జయమాయిమతాంధకారభానో, జయబాహ్యభ్రమఘాటవీకృశానో।
జయసంశ్రితసింధు శీతభానో, జయరామానుజయాదవాద్రిశృంగే॥

౫. రామానుజ చతుశ్శ్లోకిం, యఃపఠేన్నియతంనరః,
ప్రాప్నుయాత్ పరమాంభక్తిం,యతిరాజపదాబ్జయోః॥

రు పట్టు వస్త్రమైనను తెల్లకంబళి యైనను ధరించి కరచరణములు గడుగుకొని కూర్చుని మనుపటివలె మూడాచమనములు చేయువలయు.

దక్షః. శ్లో" ప్రాతర్మధ్యాహ్నయోస్స్నానం వానప్రస్థ గృహస్థయోః।
యతేస్త్రిషవణస్నానం సకృచ్ఛ బ్రహ్మచారిణః" ॥

శ్రు॥ యస్య దేవేపరాభక్తిర్యథా దేవే తథాగురౌ।
తస్యైతేకథి తాహ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః॥"

అని దేవగురుభక్తినేసర్వతత్వప్రకాశకారణమనికఠవల్లియందు జెప్పబడియున్నది. ఆపస్తంబాదులయందు "దేవమివఆచార్యముపాసీత" అనిచెప్పబడియున్నది.

పారమేశ్వర సంహితయందు. సంప్రబుద్ధ ప్రభాతేతు ఉత్థాయ శయనేస్థితః। నామ్నాసకీర్తనం కుర్యాత్ షోడశానాం ప్రయత్నతః।

ప్రపత్త్యామనసావాచా గృహీభిక్షుశ్చ కారయేత్ ॥" అనునట్లు ప్రపన్నుడు ప్రాతఃకాలమున సూర్యోదయాత్పూర్వము మూడు ఘడియలకు హరిహరిః యనియనుసంధించుచు తూర్పుముఖముగా నిదురలేచి కర చరణయుగ ప్రక్షాళనమొనర్చి నోరు పుక్కిలించి యాచమనముచేసి యేకాంతమై శుచియగు

ఓంనమో వాసుదేవాయ నమ స్సంకర్షణాయతే । ప్రద్యుమ్నాయ నమస్తేస్తు అనిరుద్ధాయతేనమః ॥ క్రమశః కేశవాదీనాం యావద్దామోదరం ద్విజః । నమోనమః కేశవాయ నమోనారాయణాయచ ॥ మాధవాయ నమశ్చైవగోవిందాయనమ స్తతః । విష్ణవేధనమస్కుర్యాన్నమస్తే మధుసూదన ॥ నమస్త్రివిక్రమాయాథ వామనాయ నమ స్తతః । నమస్తుశ్రీధరాయాథ హృషీకేశాయ తేనమః ॥ నమస్తేపద్మనాభాయ నమో దామోదరాయచ । దివ్య నామావతారాణాం దశానా మథకీర్తనం ॥ ఏకశృంగాదికానాంతు విహిత క్రమశః ప్రభోః । నమస్తే మీనరూపాయ కమఠాయనమ స్తతః ॥

నమోస్త్వాది వరాహాయ నారసింహాయ తేనమః । నమోవామనరూపాయనమోరామత్రయాయచ ॥ కుఠారజ్యాహలాస్త్రాయ నమఃకృష్ణాయవేధసే । కల్కిర్విష్ణోనమస్తేస్తు సర్వం సప్రణవంద్విజః ॥ యథాస్థిత క్రమేణైవ భేదాంస్త్వేతాన్ హరేర్విభోః । నమస్కుర్యాత్ప్రభాతేతు యోగాంతే తుదినక్షయే ॥ శబ్దేనోచ్చతరేణైవ సంహృష్టజనకేనతు । స్తోత్రాణి నాథమంత్రాణిచదీర్ఘాణ్యానివై తతః ।

—పంగిపురంనంబిగారును సంగ్రహముగా వ్రాయించినది.—

చికీర్షన్నిష్ఠితం కర్మ తన్నామాన్యనుకీర్తయేత్ । చతుర్భి ర్వాసుదేవాద్యై ర్నామభి స్సహ సంయుతః ॥ జపే ద్ద్వాదశ నామాని కేశవాదీని చాదరాత్ । దశావతార నామాని మత్స్యకూర్మాదికాన్యపి ॥ జపన్నుత్థాయ శయనా ద్దర్శయిష్య న్సదా హరిమ్॥

—శ్రీనారాయణమహర్షి వ్రాయించినది.—

"భగవచ్చరణాంభోజపరిచర్యావిధిక్రమం । ఏకాంతిభిరనుష్ఠేయం నిత్యం సముభిదధ్మహే ॥ వృథాం వీక్ష్య గతం కాలం నిర్విద్యాహ మితః పరమ్। ఆరాధనేయం ధ్యాయేయం భజేయం పురుషోత్తమమ్ ॥ కీర్తయేయం నమస్యేయంచింతయేయమనారతమ్। వ్రజేయంశరణంచేతినిశ్చిత్యమనసాస్వయమ్"॥

ప్రదేశ మందాసీనుండై గురుపరంపరా పూర్వకముగ ద్వయమునను*సంధించి "కూర్మాదీన్ దివ్యలోకాన్ తదను మణిమయం మంటపం తత్రశేషం

హారీతస్మృతౌ చతుర్థోధ్యాయః.

అథవక్ష్యామి రాజేంద్ర విష్ణోరారాధనంపరం । ప్రత్యూషేస ముత్థాయ సమ్యగాచమ్య వారిణా ॥ ఆత్మానం దేహమీశంచ చింతయే త్సంయతేంద్రియః । జ్ఞానానంద మయో నిత్యో నిర్వికారో నిరామయః ॥ దేహేంద్రియా త్పరస్సాక్షీ త్పంచవింశాత్మకో హ్యహం । అహం దేహే నివత్స్యామి శేషభూతోహి శార్జ్గిణః ॥ శుక్లశోణిత సంభూతే జరా రోగా ద్యుపద్రవే । మేదో రక్తాస్థి మాంసాది హేయద్రవ్యసమాకులే ॥ మలమూత్ర వసా పంకే నానా దుఃఖ సమాకులే । తాపత్రయ మహా వహ్నౌ దహ్యమానే నిశం భృశం ॥ ఈషణత్రయ తృష్ణాహి బధ్యమానే దురత్యయే । క్లిశ్యామి పాప భూయిష్ఠే కారాగృహ నిభే శుచా ॥ బహు జన్మ బహుక్లేశ గర్భవాసాది దుఃఖితే । వసామి సర్వ దోషాణా మాలయే దుఃఖ భాజనే । అస్మా ద్విమోక్షణాకాంక్షయ ఆశ్రయిష్యామి కేశవమ్ ॥ వైకుంఠ పరమ వ్యోమ్ని దుగ్ధాబ్ధౌ వైష్ణవే పదే । అనంత భోగిపర్యంకే సమాసీనం శ్రియాసహ ॥ ఇంద్రనీల మణిశ్యామం చక్రశంఖ గదాధరం పీతాంబరధరం దేవం పద్మపత్ర నిభేక్షణం । శ్రీవత్స కౌస్తు భోరస్కం సర్వాభరణ భూషితం । చింతయిత్వా నమస్కృత్వా కీర్తయే ద్దివ్యనామభిః ॥ సంకీర్త్యనామసాహస్రం నమస్కృత్వా గురూనపి॥

తా॥ **ఇట్లు** హారీతస్మృతి ప్రమాణోక్తంబుగా ఓ రాజేంద్రా శ్రేష్ఠవిష్ణ్వారాధనమును జెప్పెదనువినుము. ప్రాతఃకాలమునందు నిదురలేచి జలముచే లెస్సగానాచమనముచేసి యింద్రియ జయశీలుండై ఆత్మయగు తన్ను దేహమునీశ్వరునిగూర్చి చింతింపవలయును. జ్ఞానానంద మయుడనై నిత్యుడనై నిర్వికారుడనై నిరామయుడనై దేహేంద్రియములకంటె పరుడనై పంచ వింశత్యాత్మకుడనై శార్జ్గపాణికి శేషభూతుడనగు నేను ఈ దేహమునందు నివసించియున్నాను ఈ దేహము శుక్లశోణిత సంభూతమై జరారోగాద్యుప ద్రవస్థానమై మెదడు రక్తము మాంసము యెముకలు మొదలగు హేయ

తస్మిన్ ధర్మాదిపీఠం తదుపరికమలం చామరగ్రాహిణీశ్చ విష్ణుం దేవీం విభూషా యుధ గణ మురగం పాదుకే వైనతేయం సేనేశం ద్వార

ద్రవ్యములతో కూడినదై మలము మూత్రము క్రొవ్వు మురికి మొదలగు నానాదుఃఖ సమాకులమై తాపత్రయమనెడు మహాగ్నిచే నెల్లప్పుడు మిగుల దహింపబడెడిదై దురత్యయమయిన యీషణత్రయ తృష్ణలచే బధ్యమానమై యశుచియై కారాగృహ సమమై పాపభూయిష్ఠమయినది. ఇట్టి సర్వదోషమూలమై దుఃఖభాజనమైన దేహముతో బహుజన్మములెత్తి గర్భవాసాది బహుదుఃఖముల ననుభవించుచున్ననేను దీనివిమోచనముకొరకు వైష్ణవ పదంబగు పరమవ్యోమ వైకుంఠమందును క్షీరాబ్ధియందును అనంత భోగి పర్యంకంబున శ్రీదేవితోడ నాసీనుండై యున్న యింద్రనీలమణిశ్యామలుండును శంఖచక్ర గదాధరుండును పీతాంబరధారియు పద్మపత్రనిభేక్షణుండును శ్రీవత్సకౌస్తుభోరస్కుండును సర్వాభరణ భూషితుండునునగు దేవదేవుండగు కేశవుని యాశ్రయించి యతనినిమనంబునచింతించి నమస్కరించి యతని దివ్యనామములచేగీర్తించి సహస్రనామ సంకీర్తనంబు సేయుచు గురునమస్కారంబు జేసెదను.

శ్రీవంగిపురంనంబిగారు సాయించినది.

బ్రాహ్మే ముహూర్తే సంప్రాప్తే నిద్రాం త్యక్త్వా ప్రసన్న
ధీః । హరిర్హరిరితిబ్రూయా ద్వ్యాహరే ద్వైష్ణవః పుమాన్ ॥ ౧ ॥
ఉత్థాయ శయనే తస్మి న్నాసీనో నియతేంద్రియః । త్రస్త నిర్విణ్ణ
హృదయో వ్యర్థం వీక్ష్య గతం వయః ॥ ౨ ॥ తాపత్రయేణచా
క్రాంత స్తీవ్రేణా ధ్యాత్మికాదినా । దావజే నాగ్నినాలీఢో భ్రామ్య
న్నివ వనే మృగః ॥ ౩ ॥ సంసార వాగురాంతస్థో లూనపక్ష ఇవాం
డజః । అపశ్య న్నిర్గమోపాయ మాగామిష్వపి జన్మసు ॥ ౪ ॥
అకార్యై రతి బీభత్సైః క్రియమాణైః కృతైరపి । లజ్జితశ్చ విషణ్ణశ్చ
స్మర్యమాణైః స్వకర్మభిః ॥ ౫ ॥ అవినీత మశిక్షార్హ మసద్గుణాగ
ణాకరమ్ । అవధార్య స్వమాత్మాన మచికిత్స్య శుభాశ్రయమ్ ॥ ౬ ॥
దహ్యమానేంధనా న్తస్థో స్ఫురన్నివ కీటకః । అలబ్ధ నిర్గమ స్తత్ర
న్మధ్యే మరణ జన్మనోః ॥ ౭ ॥ విహ్వలశ్చ విషణ్ణశ్చ విమృశన్ స్వా

పాలాన్ కుముదముఖగణాన్ విష్ణుభక్తాన్ ప్రపద్యే" "సవ్యంపాదం ప్రసార్య శ్రిత దురితహరం దక్షిణం కుంచయిత్వా జానున్యాధాయ

మిమాం దశామ్ । చింతయే త్వ్రిధమంశ్చైవ మాదర స్త్విప్రియ మాత్మనః ॥ ౮ ॥ సంసార చక్ర మారోప్య బలిభిః కర్మరజ్జుభిః । కాలే నాకృష్య మాణస్య జంగమ స్థావరాత్మనః ॥ ౯ ॥ అహో మే మహతీయాతా నిష్ఫలా జన్మ సంతతిః । అనారాధిత గోవింద చరణాంభోరుహద్వయా ॥ ౧౦ ॥ అనాస్వాదిత సత్కర్మ జ్ఞాన భక్తి సుధా రసా । అదృష్టానంత సంసార సాగరోత్తారణప్లవా ॥ ౧౧ ॥ శ్రుతిస్మృత్యుదితాశేష సదాచార పరాఙ్ముఖీ । త్యక్తవర్ణ సమాచారా భ్రష్టా వైదిక వర్త్మనః ॥ ౧౨ ॥ అనుపాసిత సద్వృద్ధా స్వీకృతా సత్సమాగమా । అసంపాదిత శుశ్రూషా గుర్వాచార్య పితృష్వపి ॥ ౧౩ ॥ నిజ కర్మజ దేవాది దేహాధ్యస్తాత్మ భావనా । తద్భావనానుగోద్భూత సుఖ దుఃఖ వ్యవస్థితిః ॥ ౧౪ ॥ అసంభూత స్వయాథాత్మ్య జ్ఞానజోత్తమ నిర్వృతిః । పశువ త్ప్రాకృతై రేవ గుణైరధిక నిర్వృతా ॥ ౧౫ ॥ నకర్మనిష్ఠానాత్మజ్ఞా నాపి భక్తియుతా హరౌ । నోద్యుక్తా భక్తిహీనత్వా త్తత్క్రియా స్వర్చనాదిషు ॥ ౧౬ ॥ కర్మభిః పుణ్యపాపాఖ్యై రవిద్యా పరనామభిః । ధూమైరివాచ్ఛరా జ్ఞేయం జ్ఞాన మావృత్య దేహినః ॥ ౧౭ ॥ భూషయిత్వా స్వకం దేహం శబ్దాద్యైస్స్వార్జితైర్గుణైః । దర్శయిత్వా స్వసౌందర్య మాత్మనే తిష్ఠమానయా ॥ ౧౮ ॥ నిరస్తాతిశయాహ్లాదసుఖభావైకలక్షణమ్ । సంఛాద్యైవస్స్వగుణై రేవ స్వరూపం పరమాత్మనః ॥ ౧౯ ॥ గుణమయ్యా ప్రకృత్యాఖ్య భగవన్మాయయానయా । స్వసంలీనా నంతజీవ కృతకర్మానురూపయా ॥ ౨౦ ॥ గుణత్రయా శయానంత విచిత్ర పరిణామయా । అహెదుస్తరయా దేవ ప్రపత్తిరహితాత్మభిః ॥ ౨౧ ॥ ప్రలోభ్యమానా సతతం తస్యైవాత్యంత నిర్వృతా । అజానతీవ స్వహితం మూకస్వప్నానుకారిణా ॥ ౨౨ ॥ నిష్ప్రాణీయే నిరాలంబే నిఘాయే నిరుపద్రవే । ద్రాఘీ యస్య శుభే మార్గే యమస్య సదనం ప్రతి ॥ ౨౩ ॥ గచ్ఛతో మే సహాయస్య వర్ధయంతీ భయం మహత్ । అతీ

సవ్యేతర మితరభుజం నాగభోగేనిధాయ పశ్చాద్బాహుద్వయేన ప్రతి భట శమనే ధారయన్ శంఖ చక్రే దేవీ భూషా దిజుష్టో జనయతు

త్రాపి సదైవైషా తిష్ఠతీవపురోమమ ॥ ౨౪ ॥ గతాయాస్త్వేదృశం రూపం వర్తమానేపిజన్మని । తత్రైవ సుమహాన్కాలో గతఃక్షణ ఇవాల్పకః ॥ ౨౫ ॥ అలబ్ధ సుఖ సంస్పర్శ మకృతాఘా ఘనిష్కృతిః । వినైవ హరి పాదార్చా మహోహోపశ్యత పదమే ॥ ౨౬ ॥ కింకరిష్యామిపదయో ర్నిపతిష్యామి కస్యవా । దుస్తరాం దుర్దశామేతాంకథయిష్యామి కస్యవా ॥ ౨౭ ॥ ఇతఊర్ధ్వమహంతావ ద్యావజ్జీవం శ్రియశ్శ్రియః । పదయోరర్చనంకర్తుం యతమాన స్సమాహితః ॥ ౨౮ ॥ అభిగచ్ఛన్ హరిం ప్రాతః పశ్చాద్ద్రవ్యాణిచార్జయన్। అర్చయంశ్చతతోదేవం కాలేషూక్తేషుపంచసు ॥ ౨౯ ॥ వర్తమానస్సదాచైవ పాంచకాలికవర్త్మనా । స్వార్జితైర్గంధపుష్పాద్యైః శుభైశ్శక్త్యనురూపతం। ఆరాధయన్హరింభక్త్యా గమయిష్యామివాసరాన్॥౩౦॥

తా॥ బ్రాహ్మ్యముహూర్తము సంప్రాప్తమగునప్పుడువైష్ణవుండునిదుర విడిచిప్రసన్నమనస్కుడై హరిర్హరియని యనుసంధించుచు పడకలోనుండి లేచి నియతేంద్రియుండైకూర్చుండి బహుకాలమువ్యర్థముగాగడచెనేయని చింతించి అవినీతుడనై శిక్షింపబడుటకు యోగ్యతలేకనసద్గుణసమూహమున కాశ్రయమై ప్రాయశ్చిత్తయోగ్యతయు కూడాలేక అశుభాశ్రయుడ నయిననేను అరణ్యములో కారాగ్నిచే నాక్రమింపబడి పరిభ్రమించు మృగమువలె తీవ్రమగునాధ్యాత్మికాదితాపత్రయములచే నాక్రమింపబడియున్నాననియు ఉరిలోచిక్కుపడిన కరెక్కలులేనిపక్షివలె సంసారమునతగులువడి ఉత్తరజన్మములయందునునిగ్గమోపాయంబెరుంగక నున్నాననియు తనకు తనకర్మములచే ఘటించిన యతిబీభత్సమగుదుష్కార్యములనుస్మరించి లజ్జించి ఖేదమునొంది యిరుపార్శ్వములయందు దహనమగుచుండు కట్టెలలోపలజిక్కుపడితపించు కీటకమువాట్కి మరణజన్మముల మధ్య తగులువడి నిర్గమోపాయంబెరుంగ కున్నవాడ నని యిట్టితనదశనుగూర్చి భయమునొంది నిశ్చేష్టితుడై దుఃఖించుచు ప్రధమమున తాను చక్కబడు మార్గమును చింతింపవలయును. మరియు జంగమ స్థావరరూపమగు సకలజంతువులుసంసారమనుచక్రమున బలమగు కర్మమనుత్రాటి

జగతాం శర్మవైకుంఠనాథః" అను ధ్యానశ్లోకములయందు జెప్పబడినప్రకారము పరవాసుదేవుని వాసుదేవాది వ్యూహ మూర్తులను మత్స్యాది

చేకట్టబడి కాలముననుసరించి యీడ్వబడుచున్నవనియు అయ్యో శ్రీగోవింద చరణారవిందయుగ్మములను ఆరాధించకనే అనేక జన్మపరంపరలు నిష్ఫలముగాగడచెనేయనియు సత్కర్మజ్ఞానభక్తులను సుధారసముపానముజేయని హేతువుచేతగదా అనంత సంసారసముద్రమును దాటదగునోడదొరకదయ్యెననియు శ్రుతిస్మృతిచోదితమగు నశేషసదాచారములకు విముఖుడనై వర్ణధర్మములను విడిచి వైదికమార్గభ్రష్టుడనైతిననియు సద్వృత్తుల నుపాసించక అసత్సమాగమమునకొడబడి గుర్వాచార్య పితృ శుశ్రూషలుజేయనివాడనైతిననియు స్వకీయకర్మములచే ఘటించిన దేవాదిదేహములయందునాత్మభావనచేసి తద్భావనవలన సంభవించు సుఖదుఃఖవ్యాప్తుడ నయితిననియు ఆత్మస్వరూపయాథాత్మ్యజ్ఞానజమగు నుత్తమ నిర్వృతిబొడమనందునపశువులకువలె ప్రాకృతగుణ నిర్వృతియే యధికమైయున్నదనియు కర్మజ్ఞాన భక్తినిష్ఠలయం దన్వయము లేక శ్రీహరియందు భక్తిలేనందున తదర్చనాది కార్యములయందును ద్యుక్తుడకానైతిననియు పొగచే నగ్నిజ్వాలలాక్రమింప బడునట్లు దేహ ధారిజ్ఞానము విద్యాసంబంధియగు పుణ్య పాపరూప కర్మముచే నావరింప బడియున్నదనియు చింతించి మఱియు నీయవిద్యతన సంబంధియగు దేహమును స్వార్జితమగు శబ్దాదిగుణములచే నలంకరించి తన సౌందర్యము నాత్మకు దర్శింపజేయుచు నిరతిశయానంద సుఖభావమే లక్షణము గాగల పరమాత్మ స్వరూపమును తనగుణములచే మరుగుపరచి గుణమయమై ప్రకృతియను పేరుగల యీభగవన్మాయతనయందు లీనులైయున్నయనంత జీవకృత కర్మమున కనురూపముగా గుణత్రయాశ్రయమై యనంతవిచిత్రరూపములుగా పరిణమించుచు ప్రపత్తిరహితాత్ములకతిదుస్తరమై అత్యంత నిర్వృతమగు నీయవిద్యచే నెల్లప్పుడు వంచింపబడుచు మూగవాడు తనస్వప్నముచెప్పలేనట్టుతనహితము నెరుగజాలనివానిగా జేయుచున్నదనియు మరియు పానీయము లేకనిరాలంబమైనీడలేనిదై ఆశ్రయశూన్యమైఅశుభంబగుదుర్గమమార్గంబగుయమసదనమునుపొందించుచున్నదనియునిట్టి మార్గమునఅసహాయుడనై పోవుటచే

విభవమూర్తులను కేశవాది మూర్తులను ధ్యానించి నూటమెనిమిది దివ్య దేశ ధ్యాన శ్లోకాదులను తిరుప్పావును అనుసంధించి సమాహితచిత్తుండై బహుకాలము వ్యర్థముగా గడపితిని అని నిర్వేదనమునొంది.

"ఆరాధయన్ హరిం భక్త్యా గమయిష్యామి వాసరాన్। ప తత్క్రియా విరోధీని ప్రాచీనాన్య శుభానిమే । త్వయైవ కృప యాదే వోవినాశ్యాస్మన్ మనోరథాన్ । పూరయంత్వితి సంప్రార్థ్య మంత్రమే తదుదీరయేత్ ॥" అని శ్రీహరిని భక్తితో నారాధించుచు దినములుగ డపెద. నీయారాధనాది క్రియలకు విరోధియగు ప్రాచీనకర్మముల దేవరవారేవినాశము నొందించి. యస్మన్మనో రథముల పూర్తిజేయుమని శ్రియః పతిని ప్రార్థించి "త్వయ్యారాధన కామోయం వ్రతం చరితుమిచ్ఛతి ః సంకల్పస్య సిద్ధ్యైభగవన్ పూరయస్వ మనోరథాన్ ॥" అనునట్లు నియా వ్యస్వరూప స్థితి ప్రవృత్తిగల స్వశేషత్వై కరసమగు నీయాత్మకు భగవంతు డొసగిన దేహేంద్రియాంతః కరణముల గొని భగవంతుడు తానేతనప్రీత్యర్థముగా యోగశేషమగు నభిగమనోపాదానేజ్యాస్వాధ్యాయ క్రియల నేతచ్ఛరీర విశిష్టుడగు నీయాత్మచే ననుష్ఠింప జేయుచున్నాడనియు నిట్లు

మహత్తరభయమునువృద్ధిబొందించి యిట్టి యవస్థగడచి పోయినదైన నది యే నిప్పుడు నాయెదుట నున్నట్లు తోచుచున్నదనియు యిట్లు గడచినదిగాక నీజన్మమందును దీర్ఘకాల మాలాగే క్షణము వలె గడచేననియు అయ్యో శ్రీహరిపాదార్చన జేయనందున లేశమైన సుఖ సంస్పర్శము లేక పాపరాశిక్షయించ కుండుట కనుబడుచున్నదని ఖేదించి అయ్యో! నేనేమి జేయుదునెవ్వని పాదముల బడుదును దుస్తరమగు నీదుర్దశ నెవరితో జుప్పకొనువాడనిక మీదు నేను శ్రియఃపతి పాదముల సమాహితుడనై నర్చించెద ప్రాతఃకాలమున శ్రీహరిని గూర్చి యభిగమించి పిదప ద్రవ్యముల సంగ్రహించియనంతర మచ్యుతునర్చించి తదుపరి మంత్రము జపించి తదనంతరముభగవద్ధ్యానముచేసి యిట్లు ప్రతిదినమున పాంచకాలిక వర్తనుడ నమ్యోదన్న స్వార్జితమగు శుభగంధ పుష్పాదులచే శక్త్యనురూపముగా శ్రీహరినారాధించుచు గాలము గడపెద.

అనుష్ఠింపజేసెడు క్రియలు భగవద్బలముచే భగవద్వీర్యముచే భగవత్తేజముచే నే జేయుచున్నవాడననియు ననుసంధింపవలయు.

* నీపాంచ కాలి కానుష్ఠాన ధర్మము లావశ్యక మని మంత్రసిద్ధాంత ఆగమ సిద్ధాంత తంత్ర సిద్ధాంత తంత్రాంత సిద్ధాంతరరూప

శ్రీయాళవందార్లు శ్రీభాష్యకార్లు సాయించినది.

* శ్లో॥ ఇదం మహోపనిషదం చతుర్వేదస మన్వితం। సాంఖ్యయోగ కృతాం తేన పంచరాత్రాను శబ్దితః॥ వేదాం తేషు యథా సారం సంగృహ్య భగవాన్ హరిః। భక్తానుకంపయా విద్వాన్ సంచి క్షేప యథా సుఖం॥ ఇత్యాది ప్రమాణ ప్రతి పాదితప్ర క్రియచే। అతి విదితత గహనగంభీర నిగమ శత శిఖర గత స్వరూపోపాయ పరమ పురుషార్థ జ్ఞాన వ్యవసాయ ప్రేమ సమ్యగాచారములను సాక్షాత్తు భగవంతుడే తన నాభీపద్మమునందు ప్రథమములో గలిగిన బ్రహ్మకు సాయించిన భగవచ్ఛాస్త్రము ఋగ్యజుస్సామాథర్వణ శాఖావిభాగములవలే "ఆగమాఖ్యం హిసిద్ధాంతం। సన్మోక్షైక ఫల ప్రదం। మంత్ర సంజ్ఞం హిసిద్ధాంతం చతుర్వర్గ ఫల ప్రదం॥" "తంత్రాంతరం హిసిద్ధాంతం వాంఛితార్థఫల ప్రదం" అను ప్రమాణ ప్రకారము, ఆగమ సిద్ధాంత, మంత్ర సిద్ధాంత, తంత్ర సిద్ధాంతతంత్రాంతర సిద్ధాంతములనే అవాంతర తంత్రములచే విభజింప బడియున్నది

ఋగాది వేదభేదతశ్శాఖాభేదములు, పుత్రశిష్యుల పూర్వపూర్వపరిగ్రహాను సారముగా వ్యపదేశింప బడియుండెడు ప్రకారము సిద్ధాంత భేదత దవాంతర భేదములు ప్రథమ పరిగ్రహాను సారముగా వ్యపదేశింప బడియున్నది.

భారతమునందు "బ్రాహ్మణైః క్షత్రియై, ర్వైశ్యై శ్శూద్రైశ్చకృతలక్షణైః। అర్చనీయశ్చ సేవ్యశ్చ నిత్యయుక్తైః స్వకర్మసు।" "సాత్వతంవిధి మాస్థాయగీత స్సంకర్షణేనయః" అని బ్రహ్మక్షత్రియ, వైశ్య, శూద్రులకును, అను శాసనీకమునందు పుండరీక నారద సంవాదమున. "బ్రహ్మచారి గృహస్థోవా వానప్రస్థోథ భిక్షుకః। కేశవారాధనం హిత్వా నైవయాతి

పంచ రాత్ర సిద్ధాంత మందును శ్రీరంగ మాహాత్మ్యాదుల యందును మిగుల స్పష్టముగా చెప్పబడియున్నది.

పరాంగతిం ॥ " అని బ్రహ్మచారి గృహస్థ వాన ప్రస్థ సన్న్యాసులు భగవచ్ఛాస్త్రోద్గతమగు, భగవచ్ఛాస్త్ర మందు గల । సాత్వత సంహితలగు సాత్వతం త్రాదుల యందు చెప్పిన ధ్యాన స్తుతి ప్రణామార్చ నాదులు నిత్యము స్వయం ప్రయోజనముగా నవశ్య కర్తవ్యమని చెప్పబడియున్నది.

భగవచ్ఛాస్త్రము నందు అహోరాత్రకాలమును అయిదువిధములుగా విభజింప బడియున్నది. అవి యేవి యనగా అభిగమన ఉపాదాన ఇజ్యా స్వాధ్యాయ యోగములు. ఈయైదింటిలో యోగమునకు శేషము అభిగమ నాదులు నాలుగు ఆ యభిగమనా దులలో జేయదగిన భగవత్కైంకర్య రూపమగు తత్తద్వర్ణాశ్రమ జాతి నిమిత్తాదిని యతధర్మములు భగవ ద్ధర్మ నిష్ఠులందరికి సమము. కొందరు స్వస్వశాఖోక్త స్వస్వసూత్రోక్తప్రకారము పంచ కాలానుష్ఠానములు జేయుచున్నారు. మరి కొందరు స్వస్వ సంహితోక్త ప్రకారము పంచ కాలానుష్ఠానములు జేయుచున్నారు. ఈ రెండు వర్గముల యందు అధికారి విశేషమాత్రమే భేదము తత్త చ్ఛిద్ధాంతోక్త అభి గమనాదు లైదు నాలుగు విధములగు పంచ రాత్రులకు సాధారణము.

పాద్మ సంహిత యందు బ్రహ్మోవాచ. "పంచకాలవిధి జ్ఞానాం ప్రాశస్త్యం భగవన్నిహ । కధితం పంచకేకాలా విధి యశ్చాపిశం చకే । మహ్యాంజి జ్ఞాస మానాయ కధయస్వ యథాతధం । నచేద్రహస్యమత్యంతం యద హంపృష్ట వానిదం ॥ " శ్రీభగవాను వాచ ॥ " ఆద్యం కర్మాభి గమనము పాదానం తతః పరం । ఇజ్యాచ పశ్చాత్స్వాధ్యాయ స్తతో యోగ స్తతః పరం । పంచతే విధయస్తేషాం కాలాః పంచైవతే క్రమాత్ । కల్యాణా చరణాం స్తం యత్ కర్మజాతం చతుర్ముఖ॥ ఉత్థానాది క్రమాదేత దభి యానముదీరితం బ్రాహ్మే ముహూర్తే బుద్ధ్యేత ధ్యాయ న్నారాయణం పరం । ఉత్థాయా సీతశయనే కీర్తయన్నామ

— అభిగమనకాలవిధిః —

ప్రాతఃకాలమునందు నిదురలేచి ధరణీధరుడగు శ్రీవరాహమూర్తిని ధ్యానించి "నమోస్తు ప్రియదత్తాయై తుభ్యం దేవి వసుంధరే । త్వంమాతా

"వైష్ణవం" కించ - మరిన్ని "నమస్తే పంచకాలజ్ఞ పంచకాల పరాయణ । పంచకాలైక మనసాంత్వమేవగతి రవ్యయ॥" అని ఇత్యాదులయందు పాంచకాలిక ధర్మములు భగవంతునికి దాసియుండడమును నతనికి నత్యంత ప్రియముగా నుండడమును, తన్నిష్ఠులకువ్యవధానములేకనే భగవత్ప్రాప్తిగలు గడమును ప్రతిపాదించుచున్నది.

జయాఖ్యసంహితయందు.

నారదః ॥ ఏకోహిజ్ఞాయతేదేవ కాలోలోకేన చాపరః । పంచ కాలస్త్వయోద్దిష్టః కిమేతన్మేత్ర సంశయః" భగవానువాచ ॥ "ఏకస్యైవహికాలస్య వాసరీయస్యనారద । ఆప్రభాతం నిశాంతంవై పంచధాపరికల్పనా । పృథక్కర్మ వశాత్కార్యాన కాలాబహవః స్మృతాః ॥" నారదః ॥ "ఏకకాలాశ్రితానాంచ కర్మణాం లక్షణంవద । పరిజ్ఞాతైస్తుయైస్సద్యః కృతకృత్యోభవామ్యహమ్ ॥" భగవానువాచ" ॥ బ్రాహ్మేముహూర్తాదారభ్య ప్రాగంశం విప్రవాసరే । జపధ్యానార్చనస్తోత్రైః కర్మవాక్చిత్తసంయుతైః ॥ అభిగచ్ఛేజ్జగద్యోనిం తతోభి గమనంస్మృతమ్ । తతః పుష్పఫలాదీనా ముత్థాయార్జనమాచరేత్ ॥ భగవద్ధ్యాన నిష్పత్తి కారణం ప్రహరఃపరం । తదుపాదాన సంజ్ఞంవై కర్మకాల పదాశ్రితమ్ । తతోష్టాంగేన యోగేన పూజయేత్పరమేశ్వరమ్ । సాధికం ప్రహరంవిప్ర ఇజ్యాకాలస్తు సంస్కృతః । శ్రవణం చింతనం వాఖ్యా తపః పాఠసమన్వితా । స్వాధ్యాయసంజ్ఞాంతద్విద్ధి కాలాంశంమునిసత్తమ । దినావసానే సంప్రాప్తే పూజాంకృత్వా సమభ్యసేత్ । యోగంనిశావసానేచ విశ్రమేదంత రీకృతమ్ । పంచమేయోగసంజ్ఞోసౌ కాలాంశోబ్రహ్మసిద్ధిదః ॥ వ్యాసాదయః, నవిష్ణ్వారాధనాత్పుణ్యం విద్యతే కర్మవైదికం । సర్వేషామేవ ధర్మాణా ముత్తమోవైష్ణవోవిధిః ॥ ఈప్రకారమే సంహితాంతరములయందు సంగ్రహవిస్తరముగా పంచకాలవిధులు చెప్పబడియున్నవి.

సర్వలోకానాం పాదస్పర్శం క్షమస్వమే" అనునట్లు సర్వలోకములకుతల్లివగు నోభూదేవీ పాదస్పర్శమునకై నన్నుక్షమించవలయునని ప్రార్థించి భూమి పైనడుగిడి "ఉత్తిష్ఠన్ చింతయ హరిం వ్రజన్ చింతయ కేశవం । భుంజన్ చింతయన్గోవిందం స్పృశన్ చింతయ మాధవం" అనునట్లు భగవద్ధ్యానము జేయుచు, శుచియగునొకదండమునకౌపీనాంతరీయోత్తరీయములనుకట్టియాదండమును చేతధరించుకొనిశౌచార్థముగాశౌచమృత్తికకరపాత్రదర్భాదులను,తిరుమణిపెట్టె నెత్తుకొని నదీతటాకములజేరి శ్రీరంగమందిరమును గీర్తించుచు నదీతీరమున శుచియగు ప్రదేశమునందు తాకొనిపోయినవానినన్నిటినినుంచి.

—※ విణ్మూత్రోత్సర్జనము. ※—

అనంతరము శౌచార్థముదూరముగాపోయి శ్మశానహలాకృష్టమార్గభస్మలోష్టర సస్యగుల్మ సైకత గోష్ఠదేవాలయ పార్శ్వనదీపర్వత వల్మీక కరిష్టవృక్షచ్ఛాయాస్త్రీ బ్రాహ్మణసన్నిధిమొదలగు స్థలములవిడచి దూరముగాపోయి పాదుకలను దూరవిడచి శుష్కతృణ పర్ణాదులచే భూమిని మూసి "భూతబేతాళ సర్పాద్యాయక్షరాక్షస గుహ్యకాః । పరిత్యజం త్విమం దేశం బహిశ్శంకాంకరోమ్యహం" అనిచెప్పి ముమ్మారు కరధ్వనిచేసి ఉపవీతమును దక్షిణచెవిని తగిలించి ఉత్తరీయముతో శిరస్సును నాసికను నోరును మూసికొని మౌనముగానుండి వనాదికర్మమునుదీర్చుకొనవలయును దివాసంధ్యలయందు ఉత్తరముఖముగాను రాత్రికాలములందు దక్షిణముఖముగాను సూర్యాదులను చూడక కూర్చుండి మలమూత్రములను విసర్జించి తనమలమును తానుచూడక నందుపై ఉమియక వామహస్తముతో మేఢ్రమును పట్టుకొని.

—※ శౌచవిధిః. ※—

పందికొక్కు త్రవ్విన మట్టిని పుట్టమట్టిని మార్గోత్థమగు మట్టిని విడిచి పూర్వమెత్తుకొనివచ్చిన శౌచయోగ్యమగు మట్టిని కుడిహస్తముతో నెత్తి శౌచముచేసికొనవలయు వాపీకూపతటాకాదులయందు బైటనుండు మృత్తిక నెత్తుకొనక మణి కట్టుకులోపలనుండు మంటిని నెత్తుకొనవలయు. మలమూత్రములు విసర్జించక ముందుమృత్తికను సంపాదించుకొనక మలమూత్రములను

విసర్జించిన పిదప మంటిని గ్రహించెదు మూఢుడు కట్టువస్త్రముతో స్నానము జేయవలెను. మృత్తికదొరకనియెడల యిసుకతో జేసుకొనవలయు. మూత్రశౌచమునకు లింగమునకునొకతూరి మృత్తికనుంచికడుగవలయు. వామహస్తమునకు మూడుమారులు మంటినుంచికడుగవలయు. రెండుహస్తములకు రెండుమారులు మంటినుంచి కడుగుకొనవలయు. మలవిసర్జనముచేసినపుడు మలవిసర్జనమునకు ముందుగా శౌచము జేసికొని పిదప మూత్రశౌచము చేయవలయు ననంతరము పాదశౌచము చేసికొని తదనంతరము హస్తము శౌచము చేయవలయు. ఐదు మారులు అపానమునకు పదిమారులు వామహస్తమునకు ఏడు ఆవర్తులు రెండు హస్తములకును జెప్పబడియున్నది. ఇట్లు గృహస్థుడాచరించవలయు, నింతకు రెండింతలు బ్రహ్మచారియు మూడింతలు వానప్రస్థుడును, నాల్గింతలు యతియు ననుష్ఠింపవలయు మధ్యాహ్న కాలమున నీప్రకారమే జరిగించవలయు రాత్రికాలమందు నిందున అర్ధమే చాలును.*

అశక్తునికి యథాశక్తి శౌచము చెప్పబడియున్నది స్త్రీశూద్రులకు అర్ధమే చెప్పబడియున్నది. మనస్సుకు శుద్ధితోచెడువరకు శౌచముచేసికొనవచ్చును పుణ్యతీర్థములయందు శౌచము జేయగూడదు. బ్రహ్మచారి యతి అంతర్లింగ విశోధనము జేయగూడదు ఒకవేళచేసెనేని చాంద్రాయణము చేయవలయు నాభికి క్రింద సకలమును వామహస్తముచే కడుగుకొనవలయును. ఆచమ

* పితామహస్తు సనత్కుమారాయైవ మాహ— "తతః పూర్వం సముత్థాయ ప్రాచీమేవోపనిష్క్రమేత్ । ఉదీచీం ప్రాగుదీచీం వా శౌచం వా దక్షిణాం దిశం ॥ యత్రోదకం ప్రభూతం తు తద్గత్వా శౌచమాచరేత్" అనియు "దేశం కాలం తథాజ్ఞానందివ్యద్రవ్యం ప్రయోజనం । ఉపపత్తిమవస్థాంచజ్ఞాత్వా శౌచంసమాచరేత్" అనిదేశకాలాదులచే శౌచాదులువేరువేరుగాభిన్నపడియున్నవనిచెప్పబడియున్నది. "అహ్నాయచ్ఛౌచముద్దిష్టంనిశార్ధంతుతతోభవేత్ । పథి పాదస్తతః ప్రోక్తోయథాశక్త్యాతురస్యతు" అనిమధ్యాహ్నశౌచమునకంటే రాత్రికాలమునందర్ధము మార్గమునందు పాదమును ఆతురునికి యథాశక్తియును శౌచముచేయునటులచెప్పియున్నది.

నాది సర్వము దక్షిణహస్తముతోచేసికొనవలయును జ్ఞాపకములేక ఉపవీతము కడిచెవిని ధరించుకొనక మలమూత్రముల విసర్జనంచేసెనేని ఆసూత్రమును పరిత్యజించి నూతన పవిత్రమును ధరించుకొనవలయు. ఉదకపాత్రచేత నుంచుకొని మలమూత్ర విసర్జనము చేయకూడదు తెలియక చేసినయెడల సచేల స్నానముచేయవలయు. ఉదకపాత్రమునుచేత నుంచుకొనిమూత్రపురీషవిసర్జనముచేసెనేని ఆయుదకము మూత్ర తుల్యమనియు మఱియు నాయుదకమును పానము చేసెనేని చాంద్రాయణముచేయవలయుననియుచెప్పబడియున్నది. ఏ స్థానమునందు శౌచము చేసుకొనుచున్నారో అచ్చటనే జలముచే చక్కగా గడుగుకొని యాస్థానమును జలమునుంచి శుద్ధిపరచవలయు కచ్ఛమును శిఖను గట్టుకొని విధిప్రకారము ఆచమనముచేయవలయు.

—ఆచమనక్రమము.—

మలమూత్ర రేతస్సులను విడచినప్పుడును భోజనానంతరమును క్రమముగా నాలుగు యెనిమిది పండ్రెండు పదియారు మారులు గండూషము చేసినయెడల శుద్ధిగలుగుచున్నది విప్రుని దక్షిణ భాగమునందు నిత్యము దేవతలుండుటవలన తూర్పు ముఖముగా గూర్చుండి గండూషమును తన వామపార్శ్వమునందుమియవలయును ఈప్రకారముచేసి ఉపవీతమునుచక్కగాధరించుకొని కర్మాద్యంతములయందు శుద్ధ్యర్థముగా తూర్పు ఉత్తర ముఖముగా ఆచమనము చేయవలయు తెలియక మోహముచే పశ్చిమముఖముగా ఆచమనముచేసెనేని పునః ఆచమనముచేయ శుద్ధిగలుగును. మఱియుదెలియక దక్షిణాభిముఖముగా ఆచమనముచేసెనేని పునః స్నానముచేయుటచే శుద్ధిగలుగును స్నాన ఖాదన పానమునందు ఆదియందొక మారును పిమ్మట రెండు మారులును ఆచమనముచేయవలెను. దానప్రతిగ్రహములుచేయునపుడును హోమసంధ్యావందన బలికర్మములందును ఆదిలో రెండు పర్యాయములును అంత్యమునందొక మారును ఆచమనము చేయవలయు. పాదశౌచాదులు చేయక శిఖ ముడివేయక యజ్ఞోపవీతము సవరణ చేయక ఆచమనము చేసెనేని అశుచి యగును. అంగుష్ఠ కనిష్ఠలనగా బొటన వ్రేలు చిటికెన వ్రేళ్లనువదలి దక్షిణ హస్తమును గోకర్ణాకృతిగానొనర్చుకొని యుద్ధుగింజమునుగునంతతీర్థమును పానముచేయు

వలయు. హోమాదిక్రియలు దక్షిణ హస్తముచే జేయవలయుగాన వామహాస్తతలం బేయేక్రియల యందెట్లు ప్రయోగించ వలయునో దానినిందు వివరింపబడునది బ్రాహ్మమనియు ప్రాజాపత్యమనియు పైతృక మనియు దైవతమనియు నలు తెరంగుల అంగుష్ఠమూలము బ్రాహ్మ్యమనియు కనిష్ఠమూలము ప్రాజాపత్యమనియు ప్రాదేశిని పైతృకమనియు శరాగ్రము దైవత మనియు జెప్పబడును.

— అంగన్యాస కరన్యాస క్రమము. —

జానువులకు క్రిందుగా జలమునందుప విష్టుడై కేశవాది నామములచే క్రమముగా మూడుమారులు తీర్థమును* స్వీకరించి యంగుళములచే బుద్బుదాది దోషములు లేనిజలమును స్పృశించి శిరస్సున ప్రోక్షించుకొనవలయు. పిదపజలముచే ప్రతిఇంద్రియము స్పృశించవలయు; నెట్లనిన, బొటన దర్శ వ్రేళ్ల జలముచే చక్షువుల స్పృశించవలయు. బొటన జుట్టన వ్రేళ్ల జలముచే ఘ్రాణముల స్పృశించవలయు బొటన చిటికిన వ్రేళ్ల జలముచే శ్రవణములస్పృశించవలయు బొటన నడిమివ్రేళ్ల జలముచే బాహుమూలములస్పృశించవలయును. అంగుళ్యగ్రములచే నాభిని శిరస్సును స్పృశించవలయు.*

*శుచిస్థలమైన ప్రదేశమునందుకుక్కుటాసనముగా గూర్చుండిదక్షిణ బాహువును జానువులోగానుంచుకొని తూర్పుముఖముగానైనను ఉత్తరముఖముగానయినను గూర్చుండి దక్షిణహస్తతలమును గోకర్ణాకారముగా చేసుకొని వామహస్తముచే జలమును స్పృశించుచు దేవతీర్థముచే జలము నెత్తి ఉద్దుగింజ మునుగునంత తీర్థమును నిశ్శబ్దముగా అచ్యుతాయ నమః అనంతాయనమః, గోవిందాయనమః, అని ముమ్మారు ఆచమనముచేసీ ముఖమును తుడుచుకొని జలమును స్పృశించి కేశవాయనమః, అని అంగుష్ఠముచే దక్షిణకపోలమును, నారాయణాయనమః, అని అంగుష్ఠముచే వామకపోలమును మాధవాయనమః, అని అంగుష్ఠ అనామికలతో దక్షిణ నేత్రమును గోవిందాయనమః, అనివామనేత్రమును, విష్ణవేనమః, అనిఅంగుష్ఠతర్జనీలచేదక్షిణనాసికను మధుసూదనాయనమః, అనివామనాసికను త్రివిక్రమాయనమః, అని అంగుష్ఠకనిష్ఠలతో దక్షిణ శ్రోత్రమును వామనాయనమః, అని వామశ్రోత్ర

— దంతధావనక్రమము. —

*ఇట్లు క్రమముగా నాచమనము చేసికూర్చుండితూరువుడుత్తరముగానైననీశాన్యాభిముఖముగానయిననుకుడిచేతినిపైకెత్తిజానువుకులోపలయుంచుకొనిదీనినిచక్కగాశోధించవలయును "శిరీషార్జునకారాచిరుబిల్వవేతసఖాదిరవౌదుంబరఅపామార్గక్షీరవృక్షాగ్ర" అనుముండ్లుపాలుగలవృక్షములయొక్కపండ్రెండు అంగుళములనిడుపుగలకాష్ఠముచేతనైననుతృణపర్ణములచేతనయిననుపకాదశివినా జంబూనింబామ్రపత్రములచేతనయినా "ఆయుర్బలం యశో వర్చః ప్రజాఃపశువసూనిచ । బ్రహ్మప్రజ్ఞాంచ మేధాంచ త్వన్నోదేహి వనస్పతే" ఈమంత్రమును అనుసంధించి ప్రదక్షిణముగా దంతధావనము చేయవలయు వ్యతీపాత సంకృతి పర్వకాల వైధృతి విషువత్ పుణ్యకాలముల యందు దంతకాష్ఠమునువదలవలెను దంతకాష్ఠముదొరకనియెడలను నిషిద్ధదినములయందును పండ్రెండుమారులు జలముచే గండూషము చేసినట్లయితే ముఖశుద్ధికలుగుచున్నది.

మును శ్రీధరాయ నమః అని అంగుష్ఠ మధ్యముతో దక్షిణ భుజ మూలమును హృషీకేశాయనమః, అని వామభుజ మూలమును పద్మనాభాయ నమః, అని కేవలాంగుష్ఠముచే నాభీతలమును హృదయమును దామోదరాయనమః, అని సర్వాంగుళములచే మూర్ధ్ని యందును ఇట్లు ప్రతి అంగములను ఉదక స్పర్శ పూర్వకముగా స్పర్శించ వలయునని చెప్పియుండినందున యథాసంప్రదాయ మనుష్ఠించవలయును.

* నారాయణమునిభిః.— తీర్థాంసంశోధ్యసంక్షాళ్య పాదావాచమ్య వాగ్యతః ! తృణైర్వా శాస్త్ర సంసిద్ధై ర్వటారక ఖదిరాదిభిః ॥ దంతాన్ సంశోధ్యనిర్లిఖ్య జిహ్వాంగండూషయేన్ముహుః ॥ అనిసాయించియున్నది. దంతకాష్ఠముదొరకనియెడలను నిషేధ దినములయందును "అపాం ద్వాదశగండూషైర్ముఖశుద్ధి ర్భవిష్యతి॥" అనిపండ్రెండావర్తులుగండూషముచేసినట్లయితే ముఖశుద్ధికలుగుచున్నదని చెప్పియున్నది. "ప్రతిపత్పర్వ షష్ఠీషు చతుర్దశ్యష్టమీషుచ । దంతానాం కాష్ఠ సంయోగో దహత్యా సప్తమం కులమ్ ॥" అని నిషేధ తిథులను చెప్పియున్నది.

—పవిత్ర ధారణక్రమము.—

పిమ్మట వస్త్రసంశోధనము చేసికొని ముఖప్రక్షాళనము చేసి నేత్ర పర్యంతము చక్కగా కడుగుకొని కేశవాదినామములచే ఆచమనముచేసికొని వ్యాహృతులతో క్రమ ప్రకారము మూడు ప్రాణాయామములుచేసి భగవద్భాగవతాచార్య కైంకర్యశుద్ధ్యర్థము భగవదాజ్ఞా ప్రకారము చేయుచు స్నానని కరమున పవిత్రము ధరించుకొనవలయును. ఆపవిత్రము దర్భచేనైనను సువర్ణముచేతనయినను నుండవచ్చును. పవిత్రము అంగుళ్యగ్రమునందు ధరించినట్లయితే ఆయుస్సు తగ్గును. అంగుళీయాదిలో ధరించినట్లయి క్షేత్రపశిక్షయము కలుగును. అనామిక మధ్యమున పవిత్రముధరించుకొనవలయు. ఆపవిత్ర అగ్రము నాలుగు అంగుళములును ముడి యొకయంగుళమును రెండంగుళముల వలయమును కలిగియుండడము పవిత్రలక్షణము. దర్భ పవిత్రముతో కరాంగాచమనముచేయవలయును.

—*స్నానవిధిః.*—

*ప్రాతః స్నానములేకయే కార్యము చేయతగదు దైవపిత్ర్యములకు స్నానముచేయుటచే నదివారియగు. మలినకాయుడును నవచ్ఛిద్రసమన్వితుడును దివారాత్రులు నిద్రించువాడును ప్రాతఃస్నానము చేసినయెడల పరిశుద్ధి సిద్ధించును బ్రహ్మ క్షత్రియ వైశ్యులు మంత్రోక్తముగా స్నానముచేయవలయు; స్త్రీ శూద్రులు మంత్రముచెప్పక స్నానముచేయవలయు స్నానము శక్త్యనుగుణముగా సప్తవిధమునైయున్నది మనుః—"మంత్రం భౌమంతథాగ్నేయం వాయవ్యందివ్యమేవచ । వారుణం మానసంచైవ సప్తస్నానాన్యను క్రమాత్" అనిమంత్రస్నాన, భౌమస్నాన, ఆగ్నేయస్నాన, వాయవ్యస్నాన, దివ్యస్నాన, వారుణస్నాన. మానసస్నానములని స్నానము ఏడువిధములు "ఆపోహిష్ఠా మయోభువః" అను మంత్రాను సంధానముచేత నయినను ద్వయమం

---

*ప్రమాణాంతరమునందు. "భువిమూర్ధ్ని తథాకాశే మూర్ధ్న్యాకాశే తథాభువి । ఆకాశే భువిమూర్ధ్ని స్యాన్మంత్రస్నానమితీరితం ॥" అని ఆపోహిష్ఠాదిమంత్రములచేతనైన, ద్వయోత్తరవాక్యముచేతనైన, పాదమూర్ధ్నిహృదయమునందును, మూర్ధ్నిహృదయపాదమందును, హృదయపాదమూర్ధులయందును క్రమముగా తీర్థమును ప్రోక్షించుకొనుట మంత్రస్నానమని చెప్పియున్నది.

త్రోత్తర వాక్యాను సంధానముచేతనయిన మజ్జన మాడుట మంత్ర స్నానమనబడును. మృత్తులేపనము శరీరమందలదుకొనుట పార్థివస్నానము. గోవా మభస్మము దేహమునందు పూసుకొనుట ఆగ్నేయస్నానము.గోరజస్సునొడల లిప్తముసేయుట వాయవ్యస్నానము. ఆతపముచేత పుడగుట వర్షముచే దడియుట దివ్యస్నానమనబడును. జలములో నవగాహించుట వారుణస్నానము. శ్రీవిష్ణువామ పాదాంగుష్ఠ జనితగంగాతీర్థము స్వశరీరమునందును బ్రహ్మరంధ్రద్వారాశరీరాంతర్వర్తినై ప్రవహించునట్లు భావించుటమానస స్నానము. దేహదౌర్బల్యముచేతనైనను దేశవైషమ్యకాల వైషమ్యములచేతనైన నీసప్త స్నానములలో దేనిననుష్ఠించినను యవియన్నియు సమానములగు.గ్రహణసంక్రాంతి విషువాత్యయవృద్ధులయందు స్నానదానాదు లవశ్యకర్తవ్యములు, “సమస్తజగదాధార శంఖచక్రగదాధర । అనుజ్ఞాందేహి మే దేవయుష్మత్తీర్థనిషేవణే” యనిభగవదనుజ్ఞకొని అఘమర్షణ స్నానముజేయవలయు. అఘమర్షణ స్నానమెట్లనిన చతుశ్రమముగా తీర్థపీఠము నుల్లేఖించి యందు భగవంతుని యావాహనముచేసి “ఆవాహయామిత్వాందేవి స్నానార్థ మగసుందరి। ఏహిగంగే నమస్తుభ్యంసర్వతీర్థసమన్వితే” యనునట్లు భగవంతుని వామాంగుష్ఠనిర్యాతగంగనుధ్యానించి “ఇమేగంగాం” అనిసర్వతీర్థము లను స్మరించి “విష్ణువామపదాంగుష్ఠ నఖస్రోతోవినిస్సృతే । తద్భక్తిలిప్సురూపాత్వాంగంగేమాంమోచయైనసా” యనునట్లు శ్రీవిష్ణువామ పాదాంగుష్ఠ నఖమునజనించినయోగంగా నన్నుతరింపజేయుమని యంజలిజేసి అర్ఘ్యము నిచ్చు సమయమందు ప్రవాహమున కభిముఖముగను అన్యస్థలంబులు సూర్యుని కభిముఖము గనిలిచి నీటిలోమునిగి (అఘమర్షణ సూత్రము) మూలమంత్రము మంత్రరత్న

“అనంతాదిత్య సంకాశా వాసుదేవం చతుర్భుజం । శంఖచక్రగదాపద్మధారిణం వనమాలినం । శ్యామలం శాంత హృదయంప్రసన్నముఖపంకజం । దివ్యచందనలిప్తాంగంచారుహీనం శుభేక్షణం।హారకేయూర మకుటకుండలై రుపశోభితం । శ్రీవత్సవక్షసంశ్రీశమనంతం గరుడధ్వజం। ధ్వజ వజ్రాంకుశాబ్జాదిశంఖాంకిత పదద్వయం । తత్పాదపద్మజాంగంగాంనిపతంతీంస్వమూర్ధని।చింతయేద్బ్రహ్మరంధ్రేణప్రవిశంతంస్వకాంతినుం। తయాసంక్షాళితంధ్యాయేద్బాహ్యామాభ్యంతరంమలం । ఇత్యుక్తం మానసస్నానం సర్వస్నానాధికంపరమ్.

ములననుసంధించుచు స్నానముచేసి దక్షిణహస్తముతో జలమునెత్తిముమ్మారు మూలమంత్రముచే నభిమంత్రించి ప్రాగంజలిచే జలమునెత్తి విష్ణుపాదప్రక్షాళిత గంగగాను విరజాతీర్థముగను, సరిద్వరకావేరి చంద్రపుష్కరణీ స్వాచార్య భాగవత పాదోదకములుగా భావించి ముమ్మారాతీర్థమును శిరస్సున ప్రోక్షించుకొని దశ ద్వాదశ షోడశ అష్టావింశతిమార్లు మూలమంత్రమంత్రరత్నముల జపించుచు నవగాహనము చేయునప్పుడు ముమ్మారు జలములో మునిగిలేచి రెండాచమనములు చేయవలయు మరియు స్నానములు కంఠస్నాన కటిస్నానకాపిల స్నానములని మూడువిధములుగలవు. క్రమప్రకారముస్నానము సేయ శక్తిలేయీనివారుదిగువ వివరింపబడియున్న స్నానములలోదేనినయినను చేయ వచ్చును, కంఠముమొదలు పాదాంతమువరకు జలములో నవగాహించుట కంఠస్నానమనియు, కటిప్రదేశము మొదలు పాదాంతము వరకుచేయునది కటిస్నానమనియు, తడి వస్త్రముతో సకలావయవములను తుడిచిపరిశుద్ధి యగుట కాపిలస్నానమనియు చెప్పబడియున్నది.

—*తర్పణక్రమము.*—

స్నానానంతరముజలముతోనూర్ధ్వపుండ్రములధరించి దేవఋషిపితృతర్ప

పారమేశ్వరసంహితయందు "వినావివిధసంపక్తైః పంచాంగ స్నానమాచరేత్ । ముఖంకరద్వయో పేతంపాదౌకటితటావధి" అని పంచాంగస్నానము చెప్పియున్నది.

"స్త్రీసంగాద్యు పఘాతేషు స్నానం కుర్యాద్యథావిధి" అనిచెప్పియున్నది. శీతోదకస్నానము చేయుటకసమర్థులైనవారు ఉష్ణోదకస్నానముచేయ వచ్చును—సప్తవిధ స్నానములలోవారివారిశక్త్యనుసారము చేయవచ్చును. "తీర్థంభాగవతం శుద్ధముపగచ్ఛేన్మహోహరం" అనియు "తత్తీర్థం సమాశ్రిత్యశుద్ధం భాగవతాశ్రితం" అనియు "జలంశుద్ధమ శుద్ధంవా । విష్ణువాస్తుసమీపతః । విష్ణుగంగా సమంతీర్థం । మహాపాతకనాశనం । భవద్విధా భాగవతాస్తీర్థభూతాస్స్వయంప్రభో । తీర్థీకుర్వంతితీర్థాని । స్వాంతస్థేనగదాభృతా । యేభజంతి జగద్యోనిం । వాసుదేవ మనీశ్వరం । నతేభ్యోవిద్యతే తీర్థం అధికంరాజసత్తమ।యత్రభాగవతాస్స్నానం కుర్వంతి విమలాశయాః । తత్తీర్థమధికం విద్ధిసర్వపాపప్రణాశనం" అనిచెప్పియున్నది.

ణములు సేయవలయు "పూర్వాంచాభిముఖో దేవాన్ ఉత్తరాభి ముఖో ఋషీన్ । దక్షిణాభి ముఖోపితౄన్ జలమధ్యేతు తర్పయేత్" అనుప్రకారము జలముతో పూర్వముఖముగా దేవతలకును, ఉత్తరాభిముఖముగా ఋషులకును, దక్షిణాభిముఖముగా పితృవులకును తర్పణము చేయవలయు "యేకే చాస్మత్కులేజాతా । యేచాస్యే గోత్రిణో మృతాః । తేగృహ్ణం తుమయా దత్తం । వస్త్రనిష్పీడనోదకం" అని వస్త్రనిష్పీడనము పరిశుద్ధమైన భూమియందు చేయవలయు ఈప్రకారముగా నాతీర్థముచే దేవఋషి పితృవులను భగవదాత్మకముగా ధ్యానించి తర్పణముచేసి తీర్థమును చక్కగాశోధించి శిఖోదకము జారనివ్వక దక్షిణాభి ముఖముగా తడివస్త్రమును నిష్పీడనము చేయవలయునని యొకపక్షము.—శ్రీవిష్ణుపురాణే. "శుచివస్త్రధరః స్నాతః। దేవర్షిపితృతర్పణం । తేషామె వహితీర్థేన కుర్వీత సుసమాహితః" అన్యత్రాపి "ధృతోర్ధ్వపుండ్రో దేవర్షీన్ । పితౄన్ సంతర్ప్యమంత్రితః" ఇత్యాది వచనములచే ఊర్ధ్వపుండ్రమును ధరించుకొని ఆయామంత్రములచే దేవ ఋషి పితృతర్పణము జేయవలయు.

—శుక్లవస్త్ర ధారణ క్రమము.—

అనంతరము ఆచమనముచేసి తీరమునకువచ్చి శుక్లవస్త్రముచే దక్షిణముఖముగానుండి అంగమును తుడుచుకొని అనంతరము హస్తముచే జలమెత్తి వ్యాహృతులచేతను మూల మంత్రముచేతను కటిసూత్ర కౌపీనశుక్లవస్త్ర ద్వయములను ప్రోక్షించి "దేవస త్వేతి" అని వస్త్రముల నెత్తుకొని "ఉదత్య" మని సూర్యునికిచూపి "అవధూత" మని విదిలించి "ఆవహ" యనిధరించుకొని స్నానవస్త్రమును పొడవుగ నెత్తుకొని తీరము నందుంచవలయు.

—ఊర్ధ్వపుండ్ర ధారణ క్రమము—

కటిసూత్రకౌపీన శుక్లవస్త్ర ద్వయమును ధరించుకొని పాదప్రక్షాళనము చేసికొని ఆచమనముచేసి శుద్ధపాత్రమునందు జలము నెత్తుకొనివచ్చి శ్రీమతే నారాయణాయనమః యని ఉత్తర వాక్యమను సంధించి యొక శుచియగు ప్రదేశమునందు కొంచెము తీర్థము ప్రోక్షించి మెత్తుగల పీటమీదతిరుమణి పెట్టెను వెంచేపుచేసి తగ్గయిన శుద్ధాసనముపై పద్మాసనుడైతూర్పు ముఖముగా గాని ఉత్తర ముఖముగా గాని తాను కూర్చుని హస్తవ

క్షాళనము చేసికొని మూడుమారులు చప్పట్లుతట్టి తిరుమణి పెట్టెను విచ్చిస్వర్ణ రజతాదులతో చేయబడిన ఉద్ధరణి గోకర్ణము లందైనను ముఖ్యముగానారికేళ ఉద్ధరణి గోకర్ణము లందైనను జలమును పూరించి "శ్రీరంగే యాదవాద్రౌచ" అనుప్రకారము కోవిల తిరునారాయణపురము మొదలగు దివ్యదేశము లందుండు పరిశుద్ధమైన శ్వేత మృత్తికచే చేయబడిన తిరుమణి కోవును తనవామహస్తమునందునిచిదక్షిణహస్తముతో మూంసి "శ్రీభూదేవ్యై నమః" యని అభి మంత్రించి గోకర్ణమునందుండు తీర్థమును కుడిహస్తముచే నెత్తి ఎడమహస్తమునందు నిచి తిరుమణి చేర్చుచు కాంస్యములచే లలాటమును చూచుకొనుచు నఖములచే తప్ప అంగుళీయములతోగాని స్వర్ణ రజత తులసీ కాష్ఠాదులచే చేయబడిన పుల్లలచేగాని కేశవాది ద్వాదశ స్థానము లందు వృత్తముగాను బద్ధాగ్రముగాను విచ్ఛిన్న మూలముగాను పాదము లేకను విరూపముగాను అపసవ్యముగాను ఉంచుకొనక సుస్పష్టముగాను మిక్కిలి మనోహరముగాను ఊర్ధ్వపుండ్రము శ్రీహరి చరణద్వయాకృతిగా తిరుమణి శ్రీచూర్ణము ధరించుకొనవలయు. పాద్మపురాణము నందు చెప్పినప్రకారము.— కేశవాయనమః యని లలాటమందును; నారాయణాయనమః యని కుక్షియందును; మాధవాయనమః యని వక్షమందును; గోవిందాయనమః యని కంఠమందును;* విష్ణవేనమఃయనిదక్షిణకుక్షియందును; మధుసూదనాయనమఃయని

---

*పాద్మపురాణే.— యస్మిన్ కస్మిన్ మహాభాగా వైష్ణవా ధారయంతిహి । తస్మిన్ వైమృత్తికాగ్రాహ్యా శుభ్రం రమ్యంసునిర్మలం । అంతరాళం ద్వ్యంగుళం స్యాత్ పార్శ్వ మంగుళ మాత్రకం । మృదా శుభ్రేణవిలిఖేత్పుండ్రం మృదుతరం । శుభం లలాటే కేశవం ధ్యాయేన్నారాయణమథోదరే । వక్షస్థలే మాధవంతు గోవిందం కంఠకూబరే । విష్ణుంచదక్షిణేకుక్షౌ వామాంసే మధుసూదనం । త్రివిక్రమంస్కంధదేశేవామనంవామపార్శ్వకే । శ్రీధరంసవ్యబాహౌతు హృషీకేశంతు కంధరే । పృష్ఠేతు పద్మనాభం స్యాత్ గ్రీవాదామోదరం న్యసేత్ । తత్ప్రక్షాళన తోయేన వాసుదేవేతి మూర్ధని । లలాటేభుజ యుగ్మేతు పృష్ఠకే కంఠ కూబరే । ధారయే దూర్ధ్వపుండ్రాణివ

దక్షిణభుజమందును; త్రివిక్రమాయనమః యని దక్షిణకంఠమందును; వామనాయనమః యనివామకుక్షియందును; శ్రీధరాయనమః యనివామభుజమందును; హృషీకేశాయనమః యని వామమూపునను; పద్మనాభాయనమః యని పృష్ఠభాగమునను; దామోదరాయనమః యని మెడయందును; ఈప్రకారమనుసంధానముచేయుచు "కృత్వాకరండ బిల్వంచ" అనుప్రకారము బిల్వకాయయందు విష్ణ్వర్పితమగు రక్తవర్ణ హరిద్రాచూర్ణమగు శ్రీచూర్ణమును ఎడమహస్తమునందునిచి జలముంచి చేర్చి, శ్రీదేవ్యైనమః యని లలాటమందును; అమృతోద్భవాయైనమః యనిగర్భమందును; కమలాయైనమః యని వక్షమునను; చన్ద్రశోభిన్యైనమః యని కంఠమునందును; విష్ణుపత్న్యైనమః యని నాభికి కుడిభాగమునందును; వైష్ణవ్యైనమః యని కుడిభుజమందును; వరారోహాయైనమః యని కుడిమూపునను; హరివల్లభాయైనమః యని నాభికి ఎడమభాగమందును; శార్ఙిణ్యైనమః యని ఎడమ భుజమందును; శ్రీదేవదేవ్యైనమఃయని ఎడమమూపునను; శ్రీమహాలక్ష్మ్యైనమః యనిపృష్ఠభాగమునను; లోకసుందర్యైనమఃయని మెడయందును. ఇట్లు క్రమప్రకారము అనుసంధించుచు "ఓంనమఃకేశవాదీనామర్థం ధ్యాయన్ చతుర్ముఖ। ధృత్వా దామోదరాంతం వై శేషం తుశిరసిన్యసేత్" అని తిరుమణి శ్రీచూర్ణములు రెంటిని కేశవాదిదామోదరాంతముగ పండ్రెండు స్థానముల యందును ఆకేశవాది మంత్రములఅర్థములను స్మరించుచు నుంచుకొనవలయు; నందు నవకాశము లేనియెడల ఆద్యంతములగు లలాటమందును మెడయందును ఉంచుకొని పిమ్మట చెయికడగకనిలచిన శేషమును భూమియందు చిందకుండునటుల రెండుహస్తములనుచేర్చి శిరస్సున వ్రాసుకొనవలయు.

తురంగుళ మాయతం। కుక్షౌతత్పార్శ్వయోః ప్రోక్తమాయతంతుదశాంగుళం। బాహూర్వక్షస్థలే పుణ్డ్రమష్టాంగుళముదాహృతం। ఏవంద్వాదశపుండ్రాణి। బ్రాహ్మణ స్సతతం ధరేత్। తత్తత్పుండ్రేషు తన్మూర్తిం ధ్యాత్వా మంత్రేణ ధారయేత్। అంతరా శేషసర్వేషు హారిద్రాం ధారయేత్ శ్రియం తస్మాచ్ఛిద్రాన్వితం పుండ్రంస హారిద్రం శుభావహ్వయం। ధారయేద్బ్రాహ్మణో నిత్యం హరిసాలోక్య సిద్ధయే.

పిమ్మట కేశవాది మూర్తులను పిరాట్టిమార్లతో ఆయాస్థానములయం దుఅంజలి పూర్వకముగా ధ్యానించి "ధృత్వాకంఠే స్వశిరసి పవిత్రంవిష్ణుధారితమ్ । శ్రీకృష్ణతుళసీకాష్ఠ మణిమాలాంగళేతథా । సహపద్మాక్షమాలాంచ ముక్తాహారాదికంశుచి। శిఖాయాంవిష్ణునిర్మాల్యామ్ । చందనాద్యనులేపనం । అహర్నిశంధారయతో । నపునర్జననమ్ భవేత్ ॥ పునః ప్రత్యాశ్యహస్తౌతునాళికేరాఖ్యమాత్రుకే । గంగాగతంతు వృత్తోయం । పాదతీర్థస్యవృత్తికాం । విష్ణుపాదోదకం తద్వత్ । గురుపాదోదకంతథా । గురుసాధ్వ్యాది తీర్థంతు । భజేత్ జ్ఞానాత్మశుద్ధయే ॥ పునస్తత్పేటికాంబద్ధ్వా । జపేద్గురు పరంపరామ్ । మూలమంత్రం మంత్రరత్నం । చరమశ్లోక పంచకం। శ్రీమద్వారాహచరమం శ్రీకృష్ణచరమంతథా । శ్రీరామచరమంతద్వత్ । శ్రీరంగచరమంతథా। సుదర్శనాఖ్యంచరమం సకృద్ధ్యాయన్ తతోజపేత్ ॥అనిపెరుమాళ్లకు సమర్పించినపవిత్రములను కంఠమునందు శిరస్సున ధరించుకొని శ్రీకృష్ణతుళసీ కాష్ఠమణిమాలను పద్మాక్షమాలతోధరించుకొని, శుచియైన ముత్యాలహారాదులనుధరించుకొని,ముందుదినము పెరుమాళ్లకుసమర్పించినపుష్పాదులను శిఖనుధరించుకొనిచందనాదులనుబూసుకొని, అహర్నిశముండువారికి పునర్జన్మములేదు. "ఏవంమచ్చరణ ద్వంద్వం చందనే ప్రతిబింబితం । సేవ్యంప్రపన్నైర్మద్భక్తైస్తథాలక్ష్మీర్మమప్రియా । మద్భక్తా మత్పదానిత్యంమద్వక్షస్థలవాసినీ । జననీప్రాణభూతా స్వచందనేప్రతిబింబితా । సర్వైః ప్రపన్నైస్సంసేవ్యా మద్భక్తైర్నియతైస్సదా" అనిచెప్పబడినప్రకారము పెరుమాళ్లుపిరాట్టిమారుల అభయహస్తములనుతిరువడిచిహ్నములనుతనయాచార్యుని శ్రీపాదుకలనుశిరస్సునధరించుకొని కరములు మొగిడ్చిలలాటాది పండ్రెండుస్థానములందు కేశవాది ద్వాదశ నామములుగాని (౧) ఊర్ధ్వపుండ్ర ధ్యానశ్లోకములుగాని అనుసంధానముచేయుచు ఆయాస్థానముల యందంజలిచేసి, శ్రుతియందు "ఆచార్యా

(౧)—లలాటే సతతం దేవ్యా శ్రియాసహ విరాజితం । చతుశ్చక్రం నమస్యామి కేశవం కనకప్రభం ॥

అమృతోద్భవ యాదేవ్యాస మాశ్లిష్ట మథోదరే । నారాయణం ఘనశ్యామం చతుశ్శంఖన్నమామ్యహం॥

ణామసావసావిత్యాంభగవత్తః" । అనువచనప్రకారము తన యాచార్యునిచే ప్రసాదింపబడిన (౨) వాక్య గురుపరంపరయగు పదుమూడు వాక్యములను,

---

నిత్యంకమల యాశ్లిష్టంహృదయేహం దయాంబుధీం । మాధవంమణి భృంగాభంచింతయామిచతుర్గదం॥

దేవ్యాచచంద్రశోభిన్యాదేవం కంఠేవిరాజితం । చంద్రహాసంచతుశ్శా ర్ఙ్గిణంగోవిందమభిసంశ్రయే॥

విష్ణుపత్న్యాఖ్యయాదేవ్యా కుక్షౌ దక్షిణపార్శ్వకే । విష్ణుంచతుర్హా లంవందేపద్మకింజల్కసన్నిభం॥

వైష్ణవీసంజ్ఞయా దేవ్యాకలితం దక్షిణేభుజే । చతుర్ముసలమబ్జాభం సంశ్రయేమధుసూదనం॥

దక్షిణాంశేదయావార్థింవరారోహాధిపంప్రభుం।అగ్నివర్ణంచతుఃఖడ్గం భావయామిత్రివిక్రమం॥

హరిప్రియాపతింకుక్షి వామపార్శ్వస్థ పుండ్రకం । వామనం బాలసూ ర్యాభం చతుర్వజ్రింవిభావయే॥

వామబాహౌమహాబాహుంశార్ఙ్గిణంపతిమవ్యయం । శ్రీధరం పుండరీ కాభంచతుఃపట్టసమాశ్రయే॥

దేవదేవికయాదేవ్యా శ్రితంవామాంససంశ్రితం । చతుర్ముద్గరమభ్యేమి హృషీకేశం తటిత్ప్రభం॥

పృష్ఠేసుహృదయాదేవ్యామహాలక్ష్మ్యావిరాజితం । పంచాయుధంపద్మ నాభం నమస్యామ్యర్కరోచిషం॥

సదాకకుద్గతంలోక సుందరీపతిమవ్యయం । దామోదరం చతుష్పాశం ఇంద్రగోపనిభంభజే॥

(౨) వాక్యగురుపరంపర — అస్మద్గురుభ్యోనమః॥ అస్మత్ పరమగురుభ్యో నమః ॥ అస్మత్ సర్వగురుభ్యోనమః ॥ శ్రీమతేరామానుజాయనమః॥ శ్రీపరాం కుశదాసాయనమః ॥ శ్రీమద్యామునమునయేనమః ॥ శ్రీరామమిశ్రాయనమః॥ శ్రీపుండరీకాక్షాయనమః॥ శ్రీమన్నాథమునయేనమః॥ శ్రీమతేశఠకోపాయనమః॥ శ్రీమతేవిష్వక్సేనాయనమః ॥ శ్రియైనమః ॥ శ్రీధరాయనమః ॥

(౩)కూరత్తాళ్వాన్ సాయించిన శ్లోకగురుపరంపరయు.(౪) తిరుమంత్రం (౫) ద్వయం(౬)చరమశ్లోకమునను సంధించి "ఆచార్యవాన్ పురుషోవేద" అనెడిశ్రుతి వాక్యప్రకారము తనయాచార్యుడు చేసినయుపకారములనుచింతించి "సదాచార్యవంశో జ్ఞేయః" అనువచనప్రకారము తమయాచార్యవంశపరంపరతనయులు ప్రారంభించి స్వాచార్యపర్యంతమైన తనయలను (౭) మణవాళ మహామునులు మొదలు పెరియపెరుమాళ్లు పర్యంతమగు తనయల ననుసంధించవలయు.

(౩)కూరత్తాళ్వాన్ సాయించినశ్లోకగురు పరంపర—శ్లో॥అస్మద్దేశిక మస్మదియ్యపరమాచార్యాన శేషాన్గురుం, శ్రీమల్లక్ష్మణయోగిపుంగవమహాపూర్ణం మునిం యామునం। రామం పద్మవిలోచనం మునివరం నాథ శఠద్వేషిణం। సేనేశంశ్రియమిందిరా సహచరంనారాయణంసంశ్రయే॥

(౪)తిరుమంత్రం—ఓంనమోనారాయణాయ॥

(౫)ద్వయం—శ్రీమన్నారాయణచరణౌశరణంప్రపద్యే,శ్రీమతేనారాయణాయనమః॥

(౬)చరమశ్లోకం — సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకంశరణంవ్రజ। అహంత్వాసర్వపాపేభ్యో మోక్షయిష్యామిమాశుచః॥

(౭)మణవాళమహామునుల తనయ— శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవం। యతీంద్రప్రవణంవందే రమ్యజా మాతరంమునిం॥

తిరువాయిమొళిప్పిళ్లతనయ—నమశ్శ్రీశైలనాథాయకుంతీనగరజన్మనే। ప్రసాదలబ్ధపరమప్రాప్యకైంకర్య శాలినే॥

పిళ్లలోకాచార్యుల తనయ—లోకాచార్యాయ గురవే కృష్ణపాదస్య సూనవే। సంసారభోగిసందష్టజీవజీవాత వేనమః॥

వడక్కు-తిరువీధి పిళ్లతనయ—శ్రీకృష్ణపాద పాదాబ్జేన మామిశిరసా సదా। యత్ప్రసాదప్రభావేనసర్వసిద్ధి రభూన్మమ॥

నంబిళ్లతనయ—వేదాంతవేద్యామృతవారిరాశే ర్వేదార్థసారామృతపూరమగ్ర్యం। ఆదాయవర్షంతమహంప్రపద్యేకారుణ్యపూర్ణంకలివైరిదాసం॥

నంజీయర్ తనయ— నమోవేదాంత వేద్యాయ జగన్మంగళహేతవే। యస్యవాగమృతాసారపూరితంభువనత్రయం॥

పిమ్మట హస్తములను శోధించుకొని గంగలోనుండు మృత్తికచే చేయబడినతీర్థ వడి లేక శ్రీపాద తీర్థముచే చేయబడిన తీర్థవడి పెరుమాళ్లతీర్థము ఆచార్య శ్రీపాదతీర్థము, భాగవత శ్రీపాదతీర్థములను, గురుపరంపర మూలమంత్ర

భట్టర్ తనయ—శ్రీపరాశరభట్టార్యశ్శ్రీరంగేశపురోహితః। శ్రీవత్సాంకసుతశ్శ్రీమాన్ శ్రేయసే మేస్తుభూయసే ॥

ఎంబార్ తనయ—రామానుజపదచ్ఛాయా గోవిందాహ్వానపాయినీ। తదాయత్తస్వరూపానాజీయాన్మద్విశ్రమస్థలీ॥

ఎంబెరుమానార్లతనయ—యోనిత్యమచ్యుత పదాంబుజ యుగ్మరుక్మ వ్యామోహిత స్తదితరాణి తృణాయమేనే। అస్మద్గురోర్భగవ తోస్యదయైక సింధోరామానుజస్యచరణౌశరణం ప్రపద్యే॥

పెరియనంబితనయ— కమలాపతి కల్యాణ గుణామృత నిషేవణం। పూర్ణకామాయ సతతంపూర్ణాయ మహతేనమః ॥

శ్రీయాళవందార్ తనయ—యత్పదాంభోరుహ ధ్యాన విధ్వస్తా శేష కల్మషః। వస్తుతాముపయాతోహంయాముసేయనంనమామితం ॥

మణక్కాల్నంబితనయ— అయత్నతోయామునమాత్మదాసమళర్కపత్రార్పణనిష్క్రయేణ। యఃక్రీతవానాస్థితయావరాజ్యంనమామితంరామమమేయసత్వం॥

ఉయ్యక్కొండార్ తనయ—నమఃపంకజనేత్రాయ నాథశ్రీపాదపంకజే। న్యస్తసర్వభరాయాస్మత్కులనాథాయధీమహే॥

శ్రీమన్నాథమునులతనయ—నమోచింత్యాద్భుతక్లిష్ట జ్ఞాన వైరాగ్య రాశయే। నాథాయమునయేగాధ భగవద్భక్తిసింధవే ॥

నమ్మాళ్వార్ తనయ—మాతాపితాయువతయ స్తనయావిభూతిస్సర్వం యదేవనియమేనమదన్వయానామ్। ఆద్యస్యనఃకులపతేర్వకుళాభిరామం శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామిమూర్ధ్నా ॥

సేనమొదలియార్ తనయ— శ్రీరంగ చంద్రమస మందిరయావిహర్తుం విన్యస్యవిశ్వచిదచింతయనాధికారం। యోనిర్వహత్య నిశమంగుళి ముద్రయైవసేనాన్యమన్యముఖా స్తమశిశ్రయామః॥

మంత్రరత్నములను చరమశ్లోకములను అనుసంధించుచు జ్ఞానాత్మ శుద్ధ్యర్థము గా స్వీకరించి తిరుమణిపెట్టెను కట్టి వేంచేపు చేయవలయు.

—స్త్రీధర్మము—

శ్రీపాంచరాత్రే పరాశర సంహితాయాం విశిష్టపరమ ధర్మశాస్త్రే తృతీయ్యే చతుర్థే ధ్యాయే. "స్నానాన్న శుద్ధిదాస్యం స్యాత్ సర్వతాంత్రిక భేదతః । సదా ప్రపన్న శూద్రాణాం । సర్వేషాం మోక్షకాంక్షిణాం। మత్స్యా యుజ్యాది సిద్ధ్యర్థం । ద్విజ ధర్మోక్తవద్భవేత్" యని శ్రీపాంచరాత్ర పరాశర సంహితయందు విశిష్ట పరమధర్మశాస్త్రమున తృతీయ్యా చతుర్థా ధ్యాయములలో చెప్పబడిన ప్రకారము మోక్షమునందపేక్షగల సర్వ శూద్ర ప్రపన్నులు మత్స్యా యుజ్యాదిసిద్ధి కొరకు సర్వతాంత్రిక భేదములచే ద్విజులకు చెప్పబడియున్న ప్రకారము స్నానాన్నశుద్ధి దాస్యాదుల ననుష్ఠించవలయు.

"సదా ప్రపన్న నారీణాం । సంధ్యా వర్జ్యంసుతాంత్రికం । ద్వయేన మూలమంత్రేణ । విధితే రచ్చతుర్ముఖ । శౌచస్నానాదికం సర్వం । ప్రాతః కాలే విశేషతః । గృహం సంశోధ్య విధివత్ । గృహోపకరణానిచ। ఊర్ధ్వపుండ్రం సదాస్త్రీణాం । అర్ధచంద్రాకృతిర్భవేత్ । యావజ్జీవంవిశేషే ణసమ్యక్సార్వోదయేతదా" ప్రపన్నులగు స్త్రీలు శౌచస్నానాది క్రియలువి శేషతః తీర్చుకొని సంధ్యావందనముచేయక ద్వయమంత్ర మూలమంత్రముల నను సంధించుచు విధివత్తుగ గృహమును గృహోప కరణములను చక్కగా శోధించి అర్ధచంద్రాకృతిగా నూర్ధ్వపుండ్రమునుధరించుకొనవలయు. యావజ్జీ వితకాలమీ ప్రకార మనుష్ఠింపవలయు.

—ప్రాణాయామవిధిః—

"ధృతోర్ధ్వ పుండ్రదేహస్తు పవిత్రకరపవచ । ఉపాసీత తతఃసంధ్యాం ప్రాఙ్ముఖోదఙ్ముఖోపివా। అంతర్ధానుకరోభూత్వాప్రాణాయామాన్ సమాచ

పెరియపిరాట్టియార్ తనయ—నమ శ్రీరంగనాయ కైశ్య యద్భ్రూవిభ్రమభేదతః । ఈశేశితవ్యవైషమ్య నిమ్నోన్నతమిదంజగత్॥

పెరియపెరుమాళ్లతనయ—శ్రీస్తనాభరణం తేజః శ్రీరంగేశ యమాశ్రయే । చింతామణిమివోద్భాంత ముత్సంగే నంతభోగినః॥

కేత్ । సవ్యాహృతీకాంసప్రణవంగాయత్రింశిరసాసహ । త్రిపఠేదాయతఃప్రాణాన్ ప్రాణాయామస్సఉచ్యతే । పూరకకుంభకరేచైశ్చ ప్రాణాయామస్త్రిలక్షణః।వామనాసాపుటేవాయుం పూరయేచ్ఛ జపన్ సకృత్ । ధారయన్ హృదయే ప్రాణమ్ జపన్ మంత్రం సమాహితః । దక్షిణేరేచయేద్వాయుం మంత్రము చ్చారయన్ సకృత్ । ఏవంత్రిలక్షణోపేతః ప్రాణాయామ ఇతి స్మృతః ॥ అనునట్లు తూర్పుముఖముగానైన నుత్తర ముఖముగానైననాసీనుండై జానువులలోగా మోచేతిని మిడ్చి యనామిక కనిష్ఠాంగుళములచే వామనాసికమూసి లోపలి వాయువును దక్షిణ నాసికచే వెలపల విడచి అంగుష్ఠముచేదక్షిణ నాసికను చక్కగామూసి వామనాసికచే వెలివాయువును లోపల పూరించి పై నుదహరించిన వ్రేళ్లచే రెండునాసముల చక్కగామూసి పెదవులచె నోరుమూసుకొని శ్రీయఃపతిని హృదయ కమలంబున నిలిపి ధ్యానించుచువ్యాహృతులతోను ప్రణవముతోను గాయత్రిని సశిరస్కముగా ముమ్మారు పఠించుట ప్రాణాయామమనిచెప్పబడును. గాయత్ర్యుపదేశములేనివారుమూలమంత్రములేక ద్వయోత్తరవాక్యములచే ప్రాణాయామముచేయవచ్చును.పూరక కుంభక రేచకములని ప్రాణాయామ లక్షణము. ఒక యావృత్తి మంత్రమునను సంధించి వామనాసికచే వాయువును పూరించి ప్రాణవాయువునుహృదయమున కుంభించి సమాహితుడై మంత్రమును జపించి మంత్రము నొక యావృత్తి ఉచ్చరించి దక్షిణ నాసికచే వాయువును రేచించవలయు ఇట్లు మూడు లక్షణములతో కూడినది ప్రాణాయామము.

మనుః—"దహ్యంతేధ్మాయమానానాం । ధాతూనాంహియథామలాః । తథేంద్రియాణాం దహ్యంతే దోషాః ప్రాణస్యనిగ్రహాత్" స్వర్ణము మొదలగువాని మయిల అగ్నియందు కాచితే యెట్లు పోవునో అలాగె దేహసంబంధమైన ఇంద్రియదోషములన్నియు ప్రాణాయామముచేపోవును.

కర్మదీపే.—"దేవార్చనేజపేహోమే స్వాధ్యాయే శ్రాద్ధకర్మణి। స్నానే దానేతథాధ్యానే ప్రాణాయామస్త్రయస్త్రయః ॥ అని దేవార్చన జప హోమ స్వాధ్యాయ శ్రాద్ధ స్నానదాన ధ్యానాదికాలముల యందు ప్రాణాయామము చేయవలయు."ఆ దావంతేచ గాయత్ర్యాః ప్రాణాయామ

త్ర్యగుస్త్రియః। అంగుష్ఠానామికాభ్యాంతు తథైవచకనిష్ఠయా । ప్రాణాయా మంతుకర్తవ్యో మధ్యమాంతర్జనీం వినా । తర్జనీం మధ్యమాః స్పృష్ట్వావి పక్ ఇంద్రసమోభవేత్" ॥ ప్రాతఃకాలమునందు నిలుచుండియు సాయంకా లమునందు కూర్చుండి ప్రాణాయామము చేయుట శుద్ధియగును.

నారదీయే.—"శనైర్నాసాపుటే వాయు ముత్సృజ్యా నతువేగతః। నకంపయేత్ శరీరంతు సయోగీ పరమోమతః" అనివాయువును వేగముగావిడు వకకంపించక మెల్లగా నాసాపుటమువలనవాయువునుసంచరింప చేయువాడు పరమయోగి యనబడును.

"ఇద్ధయావాయు మాపూర్యబాహ్యం ద్వాదశ మాత్రకం । పూరయి త్వోదరత్నేన నాసాగ్ర నయనద్వయం । ధ్యాయన్వి రేచయేత్ పశ్చాత్ మం దంపింగళ యాపునః । దశప్రణవ సంయుక్తాం సప్తవ్యాహృతి పూర్వకం"

—*సంధ్యావందన ప్రకరణము.—

నదీహ్రద వాపీతీర్థముల చేతనైన కాంస్య ఔదుంబర దారుపాత్రము లను వామహస్తమందుంచుకొని తద్గత తీర్థములచేత నైనను సంధ్యావంద నము సేయవలయు. అగస్త్య సంహితాయాం—"గాయత్ర్యాం పూర్వము చ్చార్య మూలమంత్రం తతో వదేత్" అని యుపక్రమించి "సందేహానాం

*సనత్కుమారాయపితామహఃప్రాహ."ఉభాభ్యాంతోయమాదాయ హస్తాభ్యాంసుసమాహితః। గాయత్ర్యాచాభిమంత్ర్యాపస్తారవ్యాహృతిపూర్వ యా। రవేరభిముఖస్తిష్ఠన్ ఊర్ధ్వంత్రిసంధ్యయోఃక్షిపేత్"

సంధ్యోపాసన ప్రకారభేదాదులు పారంపర్య సిద్ధమగు ఉపదేశాను ష్ఠానప్రకారముచేయడమును స్వశాఖాసంహిత స్వసూత్ర విహిత ప్రకారము చేయుడముచితము. శౌచాచమన దంతధావన స్నానాదులు క్రమముగా చేసి అనంతరముసంధ్యోపాసనముచేయుమనిచెప్పియున్నది.

పాద్మేచ.—ఆచమ్య ప్రోక్షయేద్దర్భవారిభిర్మంత్రవత్తనుం । ఓం పూ ర్వయాచగాయత్ర్యా వారిభిశ్చాభిమంత్రితైః ॥ ఆత్మానం పరిషిచ్యోర్ధ్వ మ త్క్షి పేత్సలిలాంజలిం । యోద్ధుకామానిరక్షాంసిసంధ్యయోరుభయోరపి ॥ శామ్యం తితైర్వజ్రభూతైర్హతాన్నిస్సేరితైర్జలైః । ప్రాయశ్చిత్తంతుహింసాయాఃపరి

వినాశార్థం మేతదర్ఘ్యం త్రయం చరేత్ । అర్ఘ్యం దత్వా త్రయంసవ్యాక్ సూర్యనారాయణంస్మరన్" "ఏకం శస్త్ర వినాశాయ ఏకం వాహననాశనే । అసురాణాం వినాశార్థం ఏవమర్ఘ్యంత్రయం క్షిపేత్ ॥" అని సూర్యునకభిముఖముగా నిలుచుకొని గోశృంగ ప్రమాణోన్నతముగా నంజలినెత్తి తద్గత జలము జలమధ్యముననైనా భూమధ్యముననైనా పడేలాగున గాయత్రిమూల మంత్రానుసంధానముచే నభిమంత్రించి అసురులును వారి శస్త్రవాహనములును నశించుటకు ముమ్మారూర్ధ్వముగా నర్ఘ్యము విడువ వలయును. అర్ఘ్యార్థముగా నెత్తిన యంజలి అంగుష్ఠముతో తర్జనీ సంయోగము చేయ తగదు. తర్జనీ అంగుష్ఠసంయోగమయ్యెనేని యాయర్ఘ్య తీర్థము రక్తముతో సమానమగును. శ్రీ ఉడయవరులు తిరునాడలంకరించు సమయమున మిగులనశక్తులై

క్రమ్యప్రదక్షిణం ॥ తర్పయేదుపవిశ్యాథ తత్తన్మంత్ర ముదీరయన్ । దేవాదీన్ సలిలేతిష్ఠన్ సావిత్రీంప్రాఙ్ముఖోజపేత్ ॥ యావత్సూర్యోదయం దృష్ట్వాప్రాంజలిస్తిమిరాపహం । ఉపస్థాయ స్వశాఖోక్తై ర్మంత్రైర్ధ్యేయం హృది స్థితం । అభివాద్యగురూన్వృద్ధాం స్తథాభాగవతాన్క్రమాత్ ॥ అనియు,

భట్టరుసాయించినది.—ప్రాతరుత్థాయ సంస్మృత్య హరింతచ్చరణోత్థితాం । గంగాం విగాహ్యాతీర్థాంచ స్తద స్తదవ గాహ్యాచ ॥ శ్రుతిస్మృత్యుదితం కర్మ యావచ్ఛక్తి పరాత్మనః । ఆరాధనత్వేనాపాద్య సోర్ధ్వపుండ్రశ్చ తర్పమేత్ ॥ అనియు శ్రీవత్సాంకమిశ్రాదులును, వడుగనంబియు, అభిగమన సారాదులను సాయించియున్నారు.

ప్రాతరుత్థాయ స్వగురో శ్చరణారవిందే ఆత్మానం సమర్ప్యకృతార్థం నిర్భరం స్వాత్మానమనుసంధాయస్నానాదికం స్వకర్మకృత్వాశుచౌదేశే ఆసీన ఇత్యాదులు సాయించియున్నారు.

వంగిపురం నంబిగారును.—కృతోర్ధ్వపుండ్రోదేవర్షి పితౄన్ సంతర్ప్యమంత్రితః । ప్రపన్నఃపరయాభక్త్యా స్వకర్మారాధనమచ్యుతం ॥ ఆదిత్యమండలాంతస్థం ప్రణమ్యచనసాస్మరన్ । సంధాతృత్వేన సర్వేషాం సంధ్యేతి పరికీర్తితం ॥ శ్రుతిస్మృత్యుదితంకర్మ స్వవర్ణ స్వాశ్రమోచితం । ఫలాభిసంధిరహితం పరబ్రహ్మార్చనాత్మకం ॥ నృస్యకర్తృత్వ భోక్తృత్వే స్వామిత్వంచ

స్వయముగానిలిచి యర్ఘ్యప్రదానముచేయననుకూలించనందుననప్పుడు సమీప మందున్న స్వాములను తమ్ము నిలువబెట్టుమని నియమించి వారి సహాయముచే తాముసిలచి అర్ఘ్యప్రదానముచేసిరని గురుపరంపరాప్రభావమునవకాశీంచిం పబడియున్నది. సూర్యోదయకాలమందును సూర్యుండాకాశ మధ్యస్థితుడైన కాలమందును సూర్యాస్తమయకాలమందునుఅర్ఘ్యప్రదానము చేయువలయు.

"కామాత్క్రోధాత్తథామోహాత్ సంధ్యాతిక్రమణేనచ । ప్రాతర్మ ధ్యేచ సాయాహ్నే ప్రాయశ్చిత్తార్థమాదరాత్" ప్రాతర్మధ్యాహ్నసాయా హ్నముల యందు కామ క్రోధ మోహములచే కాలము నతిక్రమించి సంధ్య యొనర్చిరేని తత్కాలాతిక్రమణ దోషనివర్తకముగా ప్రాయశ్చిత్తార్థముచేయ వలయు.

గురుపరంపరా ప్రభావమందు.—భట్టగోకనాథు నంబెరుమాళ్ పార ప్పాడై కోడై ఉత్సవ తిరుమంటపమునందు వేంచేసియుండ పెరుమాళ్లకుతిరు వాలవట్టము సమర్పించుచుండ మీతిరువడిసంబంధమగువారు సంధ్యావందనము నకు కాలము తప్పిపోవుచున్నదేయని విన్నపముచేయ భట్టరు భగవత్కైంకర్య నిరతులకు సంధ్యావందనన్నైకల్యదోషమురాదని సాయించిరి; ఇందుకు ప్రమా ణము "—మత్కైంకర్యపరాణాంతుపుంసాంకర్మలోపోభవేద్యది।తత్కర్మచేత్ప్రి కుర్వంతి త్రిస్రఃకోట్యో మహర్షయః" అనుతిరుముగపాశురము ముండుటచేభగవ త్కైంకర్యమువదలి నిత్యకర్మానుష్ఠానార్థముగాపోవుట స్వరూపవిరుద్ధమగును.

భగవత్కైంకర్యములలో నన్వయించి యున్నప్పుడుసంధ్యా కాలము ప్రాప్తమై సంధ్య యొనర్చకుండునట్లు తటస్థించెనేని అట్టివారికి బదులుగా మూడుకోట్లమహర్షులు వీరికొరకు సంధ్యావందనముచేయుదురనియు, తదితర మయినవ్యర్థకార్యములయందు ప్రవర్తించిగాని వృథాప్రసంగముల యంద

పరాత్మని । నిత్య నైమిత్తికైః కామ్యైః కర్మభిశ్చ సమన్వితః ॥ గాయత్రీ జప పర్యంతం మంత్రాచమనపూర్వకం । సాధ్యం కర్మాఖిలంసాధు సమాప్యచయ థావిధి ॥ తతస్స్వకర్మభోక్తారమాదిత్యాంతరవస్థితం ।ఉపస్థాయ స్వకైర్మం త్రైర్నారాయణమతంద్రితః ॥ ఇత్యాదులనుసాయించియున్నారు.

న్వయించిగాని కాలమునందు సంధ్యావందన మాచరించక తప్పి వతించిరేని వారుపాపభూయిష్ఠులై భగవన్నిగ్రహపాత్రులగు దురనియు; పెక్కుప్రమాణములుద్ఘోషించుచున్నవి. గాయత్రీమంత్రోపదేశములేనివారు మూలమంత్రముచే త్రిసంధ్యలయందును అర్ఘ్యప్రదానముచేయవలయు.

—గాయత్రీజపప్రకరణము.—

*శుచియగుప్రదేశమునందు "నాత్యుచ్ఛ్రితంనాతినీచం చేలాజినకుశోత్తర" మనుప్రకారము, మిగులపొడవుగాక మిగులతగ్గుగాకనుండునాసనమునవస్త్రము జింకతోలు దర్భలు పరచి యందు గూర్చుండి భూతశుద్ధిచేసిమంత్రన్యాసముచేసి, చక్రగారుడాది ముద్రల ప్రదర్శించి తూర్పుముఖముగానుండి జపించవలయు. "స్థితో జపేత్సదాకాలం ఆదిత్యాభి ముఖోద్విజః" ద్విజులెల్లప్పుడు ఆదిత్యాభి ముఖులై జపించవలయు. ప్రాతర్మధ్యాహ్న సాయంకాలములయందుసూర్యుని కభిముఖుడై ఆజానులంబిత ధృతవస్త్రుడైసమపాద ఋజుకాయశిరోగ్రీవములతో స్తంభకుడ్యాదుల నాను కొనక వేరొక దాన్నిచూడక ప్రాతఃకాలమున వక్త్రపర్యంతము హస్తద్వయము నెత్తియు, మధ్యాహ్నమున వక్షఃపర్యంతముహస్తద్వయము నెత్తియు, సాయంకాలము నడూరుద్వయముపర్యంతముహస్తద్వయము నుంచుకొని, ఉత్తరీయముతో మూసుకొని మౌనియై భగవద్ధ్యానము చేయుచు జపించవలయు.

---

*నారాయణమునిభిః—ఆపోహిష్ఠేత్యాదిభి మన్త్రైర్వారుణైః పరమాత్మనః। సంప్రోక్ష్య మంత్రాచమనం। మంత్రైస్తత్ ప్రతిపాదకైః। ఆదిత్యాన్త స్థితస్యాస్యార్ఘ్యం। విధీయతే పరమాత్మనః। ప్రతిపాదకయావిష్ణోః। సావిత్ర్యాం తంజపేద్ధరిం। ధ్యాయన్ జప్త్వోపతిష్ఠేత। తమేవపురుషోత్తమం। నారాయణాత్మకాన్ దేవాన్ ఋషీన్ సంతర్పయేత్ పితౄన్। తతఆధారశక్త్యాదీన్। సర్వాన్ పారిషదాంతకాన్। సంపీడ్యతీరే తద్వస్త్రం పునరాచమ్య వాగ్యతః। పాషండాది భిరాలాప దర్శనాదీని వర్జయేత్॥ అనిసాయించియున్నారు.

అగస్త్య సంహితాయాం, "గాయత్రీం పూర్వముచ్చార్య మూలమంత్రం తతో వదేత్" అను ప్రకారము గాయత్రిమంత్రమును మొదట ననుసంధించియనంతరము మూలమంత్రాను సంధానము చేయవలయు, (మూలమంత్రమను మంత్రరత్నము వివరించుచున్నది. మంత్రరత్నమును వేదమాతయగు గాయత్రి వివరించుచున్నది) వేదసారోపనిషత్ సారతరానువాక సారతమవిష్ణుగాయత్రిలో ప్రథమోపాత్తమైమంత్రరాజమైసకలవేదాంతసారార్థప్రతిపాదకమైయుండెడు తిరుమన్త్రార్థ ప్రకాశకమగు మంత్ర రత్నమనే ద్వయార్థమును వివరించుచున్నది తద్వివరణ ప్రకారమెట్లనిన.

— గాయత్రీద్వయార్థము. —

గాయత్రీ వ్యాఖ్యానము — వేదమాతయగు గాయత్రికి వ్యాఖ్యానములు శతసహస్రములు గలవు అయిన నుపాయాంతరపరిత్యాగ పూర్వక భగవదేకసాధనులగుప్రపన్నులుజపించుటకువిహితమగు ద్వయార్థపరముగా గాయత్రికివ్యాఖ్యానముచేయబడుచున్నది. అందుతచ్ఛబ్దముచే శ్రుతీతిహాస పురాణాది ప్రసిద్ధమై యితరవ్యావర్తకమగు శ్రియఃపతిత్వము చెప్పబడియె "తచ్ఛబ్దవాచక శ్శ్రీమాన్ గాయత్ర్యర్థ ఇతీరితః" అనుపరాశరసంహితావచనప్రకారము శ్రీమచ్ఛబ్దార్థము చెప్పబడియె, సవితుః "జగత్కారణత్వంచ సవితుస్స కలోత్పత్తిస్థితి సంహారకారణ" యనునిర్వచనప్రకారముసవితృశబ్దము షూఙ్ ప్రాణిప్రసవేయను ధాతువ్యుత్పత్తిచే జగత్కారణవాచియగుటచే నవాప్తసమస్తకామత్వము చెప్పబడియె, వరేణీయం, "వరేణ్యమాశ్రయణీయ్య" మనునిర్వచనప్రకారము వరేణ్యశబ్దమాశ్రయణసౌకర్యాపాదకగుణ వాచియగుటచే నారాయణశబ్దార్థము చెప్పబడియె—భర్గః,నిరతిశయౌజ్జ్వల్యసౌందర్యాదిగుణ విశిష్టవిగ్రహవాచియగు భర్గశబ్దముచేచరణశబ్దార్థము చెప్పబడియె—శ్రీరామాయణ మునకు గాయత్రీపరముగా గోవిందరాజులవారువ్యాఖ్యానము సేయునపుడు "తేతంసోమమివోద్యంతం దృష్ట్వావైధర్మచారిణః । మంగళాని ప్రయుంజానాః ప్రత్యగృహ్ణన్ దృఢవ్రతాః" అనిదివ్యమంగళ విగ్రహమును భర్గశబ్దార్థముతో వర్ణించబడియున్నది— దేవస్య. దేవశబ్దము, దివ్ క్రీడాయా మనుధాతువుచే నిరతి

